VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 376 * * * Regd No. H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 49] విజయవాడ * 3-5-1964 ఆదివారం [6 పేజీలు



కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమనికమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే స్పష్టీకరణ

ఢిల్లీ మేదినోత్సవసభలో ప్రసంగం

దేశవిభజనను ఇంకెంతమాత్రమూ భారతప్రజ సహించబోదని హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 1

"కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం. షేక్ అబ్దుల్లా, జయప్రకాశ్ నారాయణ వంటి వారు ఏమి చెప్పినా, దేశ విభజనకు ఇక ఏమాత్రం భారత ప్రజలు అంగీకరించబోరు" అని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఏ. డాంగే ఇక్కడ మే దినోత్సవ సందర్భంలో జరిగిన పెద్దబహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడితేనే. బ్యాంకుల జాతీయకరణ, ధరల స్థిరీకరణ వంటి కోర్కెలను సాధించుకో గలమని శ్రీ డాంగే తెలియజేశారు.

"కాశ్మీర్ భారత దేశంలో అవిభాజ్యమైన భాగం. కాశ్మీర్ ముస్లిలదిగానీ, హిందువులదిగానీ కాదు. అది భారత దేశ మంతటిదేనని" అని ఆయన అన్నారు.

"షేక్ అబ్దుల్లాగాని, శ్రీ జె ప్రకాశ్ నారాయణగానీ యేమైనా చెప్పవచ్చు. అయినా మనదేశం, మరో సారి విభజనకు సమ్మతించదు.

"మన దేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవడానికి ఆంగ్లో - అమెరికన్ కూటమిని అనుమతించబోమని" ఆయన అన్నారు.

శ్రామిక ప్రజల కోర్కెలను ప్రస్తావించి, ఆ కోర్కెలు సాధించదగినవంటే వారంతా తమకి పోరాడాల్సి వుంటుందనీ, అన్నదే బ్యాంకుల జాతీయకరణ, ధరల అదుపుమొదలయిన మన కోర్కెలను ప్రభుత్వంనుండీ, పెట్టుబడి దారులనుండి రాబట్టుకోవడం సాధ్యమౌతుందని శ్రీ డాంగే హెచ్చరించారు. అధికోత్పత్తి పరిశ్రమల్లో లేకలేదనుండి పెట్టుబడి దారులోటు కొత్తం చేసుకోవడాన్ని అనుమతింప వీల్లేదని ఆయన అన్నారు.

సోషలిజం గురించి ఊరకే ఉపన్యాసాలిచ్చి వంకమాత్రగా ఒరిగేదేమీలేదు, అందుకు నిజాయితీగా కృషి చేయాల్సి వుంటుందని శ్రీ డాంగే చెప్పారు.

తీర్మానాలు

కాశ్మీర్ సమస్యపై సంబంధించిన బుటీవలి పరిణామాలపట్ల ఆందోళన ప్రకటిస్తూ ఈ సభలో ఒక తీర్మానం ఆమోదించారు. ఈతరా పరిణామాలు భారతదేశ సమైక్యతకూ, సౌర్వభౌమాధికారానికీ ప్రమాదకరంగా వున్నాయని ఈ తీర్మానంలో చెప్పారు.

ఈ సమస్యలో పశ్చిమదేశాల కూటమి జోక్యాన్ని యీ తీర్మానం నిశితంగా విమర్శించింది.

"కాశ్మీర్ భారతదేశం అంతర్భాగం. దేశ సమైక్యతను కాపాడుకోనేటందుకు, మనలౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థను, భౌగోళిక సమగ్రతను పరిరక్షించుకోనేటందుకు భారత ప్రజ సంసిద్ధం కావాలి"ని యీ తీర్మానం విజ్ఞప్తి చేసింది. షేక్ అబ్దుల్లా తమ విడుదల అనంతరం చేసిన కొన్ని ప్రకటనల పట్ల ఆందోళనను వెల్లడిస్తూ, అయన వాస్తవ పరిస్థితిని అవగాహన చేసుకోగలరనే ఆశాభావాన్ని ప్రకటించింది. కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితి, సోవియట్ యూనియన్‌లు మన దేశానికిచ్చిన హామీలను ప్రస్తావించి, యీ సభ ఆ రెండు దేశాలూ భారత ప్రజల తరఫున తమ కృతజ్ఞతను వెల్లడించింది.

అమెరికా నౌకాదళం కార్యకలాపాలను హిందూ మహాసముద్రంలోనికి విస్తరించడాన్ని నిరసిస్తూ మరో తీర్మానం కూడా యీ బహిరంగ సభలో ఆమోదించారు. ఈ సమస్యపై ప్రధాని ఛాగ్లా యిటీవల చేసిన ప్రకటనను అహ్వానిస్తూ, హిందూమహాసముద్ర జలాలలో నుండి యీ నౌకాబలాన్ని తొలగించే విషయం అనియా, ఆఫ్రికా ఖండాలలోని యితర ప్రభుత్వాలలో తిరిగి గట్టిగా ప్రయత్నించాలని కోరారు.

"ఈ సముద్ర జలాలలోనికి, నష్టపరచే నౌకాదళ ప్రవేశం భారతదేశ స్వాతంత్ర్యానికీ, తద్వారా పీడితుల విధానానికి ప్రమాదం కల్పిస్తోంది" అని యీ తీర్మానం పేర్కొంటోంది.

మే దినోత్సవ ప్రణాళిక

ఈ బహిరంగసభలో మే దినోత్సవ ప్రణాళికను ఆమోదిస్తూ మరో తీర్మానంకూడా ఆమోదించారు. శ్రామిక ప్రజల కోర్కెల ప్రణాళికను సాధించేటందుకు ఢిల్లీనగర ప్రజలంతా ఒకరోజు అసమ్మతి ప్రదర్శనకు సిద్ధం కావాలనీ, యీ అసమ్మతి ప్రకటన సాధారణ సమ్మెరూపంలో వుండవచ్చని విజ్ఞప్తి చేయబడింది.

జీవితావసర వస్తువుల ధరలన్నింటినీ, 25 శాతం తగ్గించాలనీ, వేతనాలు 25 శాతం హెచ్చించాలనీ, అధికధరల అలవెన్సులు వినిమయ వస్తువుల ధరల మార్పులకతో జతపరిచే పద్ధతిని అమలు జరపాలనీ యీ ప్రణాళిక డిమాండు చేసింది.

మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలలో డిటెన్యూలుగా వున్న కార్మిక నాయకులందర్నీ విడుదల చేయాలని కోరుతూ యీ సభలో మరో తీర్మానం చేశారు.

ప్రదర్శనలు

మే దినోత్సవం సందర్భంగా ఢిల్లీ నగరంలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాలలో పెద్ద ఎర్రని ప్రభాత ఫేరీలూ, ఊరేగింపులూ జరిగాయి.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌కు చేరిన సోషలిస్టు, ప్రజా సోషలిస్టుపార్టీల పలుకుబడిలోవున్న కార్మిక సంఘాలూ, ఆ పార్టీల కార్యకర్తలూ ఊరేగింపులు జరిపారు.

అభివృద్ధి కాముక శక్తుల ఐక్యత

మే దినోత్సవ సభలో సింహళ ప్రధాని ప్రసంగం

కొలంబో, మే 2

సింహళ దేశానికి పెట్టుబడిదారీ, అభివృద్ధి నిరోధక శక్తులనుండి ఉమ్మడిగా ఎదురవుతున్న ప్రమాదం దృష్ట్యా దేశంలోని అభ్యుదయ కాముక శక్తులన్నీ తమ ప్రత్యేకతలతో భుజం భుజం కలిపి నిలువ వలసిందిగా సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే నిన్న యిక్కడ మే దినోత్సవ సందర్భంలో ఏర్పాటయిన ఒక పెద్ద బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ లంక ఫ్రీడమ్ పార్టీ (అధికార పార్టీ) ఆధ్వర్యాన యేర్పాటయిన యీ సభలో మాట్లాడుతూ ఆమె, "కార్మిక, రైతు ప్రజల శ్రేయస్సును వాంఛించే వారంతా, రాజకీయ పార్టీ పరిధులవల్ల కలిగే భేదాభిప్రాయాలను అధిగమించి మన అందరి ఉమ్మడి లక్ష్యాల సాధనకోసం "మేకుకావాలని విజ్ఞప్తి చేశారు.

సింహళంలో మిశ్రమ ప్రభుత్వం యేర్పాటు చేసేటందుకు అధికారపార్టీకి అతివాద ఐక్య సంఘటనలోని యితర పార్టీలకు మధ్య సంప్రతింపులు సాగుతున్నట్లు వార్తలు వ్యాపించాయి.

దేశంలోని కార్మికవర్గ రాజకీయపార్టీల నాయకులకు ఉద్దేశించి శ్రీమతి సిరిమావో, యీ ప్రసంగంలో "సహకారం కోసం మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను." "గతంలోని అభిప్రాయభేదాలను విస్మరించాలని కోరుతున్నాను. గతానికి, ప్రస్తుతదశకు చెందిన ఊహాజనితమైన విభేదాలనే పట్టుకొని ప్రేలాడటం దౌర్భాగ్యం కాదు. నికరమైన సోషలిస్టు లక్ష్యాల సాధనకోసం మనమంతా పరస్పరం సహకరించుకోవాలి" అని ఆమె అన్నారు.

అధికార పక్షంలోని తమవారిని ఉద్దేశించి ఆమె ప్రభుత్వంలోనికి తీసుకోవలసిన వ్యక్తుల గురించి పత్రికలలో వాగ్వివాదాలకు పూనుకోవద్దని, విజ్ఞప్తి చేశారు.

తన మంత్రివర్గంలోనికి చేర్చుకొనే వ్యక్తుల విషయం తనకే విడిచిపెట్టాలని ఆమె అన్నారు.

1960 సాధారణ ఎన్నికలలో తన పార్టీకి ప్రజలిచ్చే ఆదేశాల్ని సిరసావహించగలననీ, తమ పార్టీ ప్రజాస్వామిక సోషలిస్టు సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీయనీ, దేశ రాజ్యాంగ వ్యవస్థకులోబడి గ్రామీణ పట్టణ శ్రామిక ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తుందనీఆమె చెప్పారు.

హైద్రాబాదులో 5 వేల మంది ప్రదర్శన

హైద్రాబాద్, మే 2

మే దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన 26 యూనియన్‌లకు చెందిన 5 వేల మంది కార్మికులు నేడు పెద్ద ప్రదర్శన జరిపారు.

మిల్ కార్మికసంఘాల ఆధ్వర్యాన మే దినోత్సవం వైభవోపేతంగా జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన ఒక టి. హెచ్. యం. యస్. ఆధ్వర్యాన మరొకటి ప్రధాన ఊరేగింపులు జరిగాయి.

ఈ రెండు పూరేగింపులూ నగరంలో ఒక చోటనే పక్కనుపడినాయి. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఊరేగింపుకు నాయకత్వం వహిస్తున్న కానసమందరి ప్రతిపక్ష నాయకులు, ప్రజేశ్ అస్. టి. సి. ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్, పబ్లిక్‌సభ ఊరేగింపుకు నాయకత్వం వహిస్తున్న శ్రీ మహదేవ్‌సింగ్ సర్వస్వరం మే దినోత్సవ శుభాకాంక్ష లందజేసుకున్నారు. ఉభయపక్షాల పూరేగింపులో పాల్గొంటున్న కార్మికులు పెద్ద పెట్టున "కార్మికవర్గ ఐక్యత వర్ధిల్లాలి" అంటూ నినాదాలిచ్చారు.

పబ్లిక్ సభ అధ్యక్షాన్నాన జరిగిన సభలో అధికధరల అలవెన్సుల్‌కోసం, ఇతర కోర్కెల కోసం పోరాడాలని తీర్మానం చేశారు.

జీవనవ్యయసూచికలో అలవెన్సును జత పరచాలనీ లేదా తింటిగింజలను, యితర జీవితావసర వస్తువులను సరసమైన ధరలకు అందేలాగా చర్యలు చేయాలనీ, శ్రీ మహదేవ్‌సింగ్ యీ సభలో డిమాండు చేశారు.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభలో శ్రీ మక్దుమ్ మొహియుద్దీన్, డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ ప్రభృతులు ప్రసంగించారు.

ప్రపంచ మంతటా వైనా నాయకులు కార్మిక వర్గంలో అనైక్యతను తెచ్చి పెడ్తున్నా

(మిగతా 6 వ పేజీలో)

బొకారోఫ్యాక్టరీకి సోవియట్ సహాయం

లోక్‌సభలో మంత్రి సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మే 1

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణంలో భారత దేశానికి సహాయపడడానికి సోవియట్ యూనియన్ తన సమ్మతిని తెలియజేసింది.

ఈ విషయం ఉక్కుగనుల శాఖా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం యీ దినంలోక్‌సభలో హర్షధ్వానాల మధ్య తెలియజేశారు.

సోవియట్‌యూనియన్ యిస్తానన్న సహాయం బొకారో మొదటి దశకు. మొదటిదశలో 15 లక్షలటన్నుల ఉక్కు దిమ్మెల ఉత్పత్తి అవుతుంది. చివరకు 40 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కాగలదు.

భిలాయ్ కర్మాగారానికి యిచ్చిన పరికరాలపైననే యీ కర్మాగారానికికూడా సోవియట్ యూనియన్ ఋణాలు యిస్తుంది.

తక్కిన సాంకేతిక వివరాలు రూపొందించుకోవలసి వుందని, ఒప్పందం చేసుకోవలసి వుందనీ, మంత్రి అన్నారు.

"మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ప్రాణతుల్యమైన ప్రాముఖ్యంగల యీ జాతీయ పథక నిర్మాణంలో మనకు సాయడానికి యింత శీఘ్రంగా ముందుకు వచ్చినందుకు" సోవియట్ యూనియన్‌కు భారతదేశ కృతజ్ఞతలు కేంద్ర మంత్రి తెలియజేసినారు.

"ప్రభుత్వరంగ పరిశ్రమల పథక రచనలోనూ, నిర్మాణలోనూ, మన దేశానికి సోవియట్ యూనియన్ చాలా సహాయకారిగా వుంటున్నదని మంత్రి అన్నారు.

యితరదేశాలు

అమెరికా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, ఇటలీ దేశాలలోని ప్రైవేటు ఉక్కు పారిశ్రామికుల నుండి కూడా బొకారో నిర్మాణానికి కొన్ని అనిశ్చిత ప్రతిపాదనలు వచ్చినాయని శ్రీసుబ్రహ్మణ్యం తెలియజేసినారు.

అమె ప్రభుత్వంలోనికి తీసుకోవలసిన వ్యక్తుల గురించి పత్రికలలో వాగ్వివాదాలకు పూనుకోవద్దని, విజ్ఞప్తి చేశారు.

తన మంత్రివర్గంలోనికి చేర్చుకొనే వ్యక్తుల విషయం తనకే విడిచిపెట్టాలని ఆమె అన్నారు.

1960 సాధారణ ఎన్నికలలో తన పార్టీకి ప్రజలిచ్చే ఆదేశాల్ని సిరసావహించగలననీ, తమ పార్టీ ప్రజాస్వామిక సోషలిస్టు సిద్ధాంతాలకు కట్టుబడిన పార్టీయనీ, దేశ రాజ్యాంగ వ్యవస్థకులోబడి గ్రామీణ పట్టణ శ్రామిక ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తుందనీఆమె చెప్పారు.

రాజాజీతో భేటీకి అబ్దుల్లా పయనం

మే 3 వ తేదీన విమానంలో

న్యూఢిల్లీ, మే 1

కాశ్మీర్ మాజీప్రధాని షేక్ అబ్దుల్లా మే 6 తేదీన విమానంలో మద్రాసుకు వెళ్లి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారితో కలుసుకొని సంభాషణలు జరుపుతారు.

మే 3 వ తేదీ రాత్రి అబ్దుల్లా విమానంలో నాగపూర్‌కు వెడతారు. అక్కడ నుండి కారులో వార్ధాకు వెళ్లి ఆచార్య వినోబాభావేతో సంభాషణలు జరుపుతారు.

సేవాగ్రామం సందర్శించిన తరువాత నాగపూర్ వచ్చి అక్కడ నుండి మే 4 వ తేదీ రాత్రి విమానంలో మద్రాసుకు బయలుదేరుతారు. మే 5 వ తేదీ ఉదయం మద్రాసులో రాజాజీతో సంభాషణలు జరుపుతారు. మే 5 వ తేదీ సాయంత్రం ఆయన తిరిగి ఢిల్లీకి బయలుదేరి వస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ అనంత రామన్ నియామకం

హైదరాబాద్, మే 1

ఆంధ్రప్రభుత్వ శాశ్వతిక ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. యస్. అనంతరామన్ మే అయిదు నుండి శ్రీ ఎం.పి.పాయ్ స్థానంలో నియమితులైనారు.

ఈ సంవత్సరం నవంబరులో శ్రీ పాయ్ రిటైరు అవబోతున్నారు. అందువలన మే 6 వ తేదీనుండి ఉద్యోగ విరమణకు ముందు సెలవు తీసుకుంటున్నారు.

జూన్ నెల నుండి శ్రీ పాయ్ కొత్తగా నియమించిన టారిఫ్ కమిషన్ అధ్యక్ష పదవిని తీసుకుంటారు.

బెన్ బెల్లా 'సోవియట్ వీర' బిరుదు, లెనిన్ శాంతి బహుమతులు

మాస్కో, మే 1

1963 వ సంవత్సరానికి లెనిన్ శాంతి బహుమతిని అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లాకు ఇవ్వాలని సోవియట్ వార్తాసంస్థ "టాస్" నేడు ప్రకటించింది. ఈ బహుమతి పొందిన తక్కిన ఇద్దరు స్వీడిష్ కమ్యూనిస్టుపార్టీ నాయకురాలు డాలరెస్ ఇబార్రి (లా పాషనారా) డెన్మార్క్ వ్యంగ చిత్రకారుడు హెల్డర్ విట్రాప్‌లు అని ఆ వార్తాసంస్థ తెలిపింది.

సుప్రీం సోవియట్ అధ్యక్ష వర్గం బెన్ బెల్లాకు "సోవియట్ వీర" బిరుదనిచ్చిందని టాస్ ప్రకటించింది. అల్జీరియా విముక్తి పోరాటంలోనూ, సోవియట్-అల్జీరియా మైత్రి పెంపొందడంలోనూ ఆయన నిర్వహించిన పాత్రకు గుర్తింపుగా ఈ బిరుదు నిచ్చారు. విదేశీయులకు ఈ బిరుదు ఇవ్వడం చాలా అరుదు.

బెన్ బెల్లా ప్రస్తుతం సోవియట్‌లో ఉన్నారు. మాస్కో రెడ్‌స్క్వేర్‌లో జరిగిన మేదినోత్సవాలను సందర్శించిన ప్రముఖ విదేశీ అతిథులలో వారొకరు.

నెహ్రూ - అబ్దుల్లా సంభాషణలు

మూడో రోజు కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 1

ప్రధాని నెహ్రూ, షేక్ అబ్దుల్లాలు నేడు మొత్తంమీద రెండు గంటలపాటు సంభాషణలు జరిపారు.

ఉదయం ఫలహారం తీసుకొనే సమయంలోనే వారుద్వయులూ మొదట సమావేశమయ్యారు. ఫలహారం అనంతరం 45 నిముషాలపాటు మాట్లాడుకొన్నారు.

మధ్యాహ్నం భోజనం అనంతరం వారు తిరిగి చర్చలు సాగించుకొన్నారు.

ఈవేళ జరిగిన సంభాషణలుకూడా ఒకరికొకరు వివరించుకొనే దశను మించిపోలేదనీ, చర్చలు ప్రారంభమై మూడు రోజులు గడిచినప్పటికీ వారి సంభాషణల పరితంగా నిర్దిష్ట ప్రతిపాదనలేవీ బయట పడలేదని సన్నిహిత అధికారవర్గాల ద్వారా తెలియవస్తోంది.

గత రెండురోజులుగా సంభాషణలు నెహ్రూ-షేక్ అబ్దుల్లాలకు మాత్రమే పరిమితమైనాయి.

కాని, ఈ వేళ కాశ్మీరు సమస్యలో వివిధ స్థాయిలలో సంబంధాలుగల యిరువురు కాబినెట్ మంత్రులు శ్రీ బాగ్లా, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గార్లు కూడా రంగంలోకి వచ్చారు.

భద్రతా సంఘ సమావేశంలో పాల్గొనడానికి న్యూయార్క్ వయనమై వెడుతున్న శ్రీ బాగ్లా నేడు ఫలహారం సమయంలో షేక్ అబ్దుల్లా అభిప్రాయాలను విన్నారు.

శాస్త్రి- అబ్దుల్లాలు సాయంత్రం 45 నిముషాలపాటు సంభాషణలు జరుపుకున్నారు.

హోమమంత్రి శ్రీ నందా రేపు కలుసుకొంటారు.

ప్రధాని నెహ్రూ నేడు తన మంత్రివర్గ సహచరులకు, తాను అబ్దుల్లాతో జరిపిన సంభాషణలను వివరించినట్లు తెలుస్తోంది.

"కాశ్మీర్ విషయమై జరిపతలపెట్టిన విధానంలో ఏదైనా మార్పు జరిగితే దాని వలన కలిగే దుష్పరిణామాలు గురించి శ్రీ నెహ్రూ అబ్దుల్లాకు తెలిపినట్లు తెలుస్తోంది.

షేక్ అబ్దుల్లాతో నేడు మాట్లాడిన వారిలో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ అర్షద్ హుస్సేన్ కూడా వున్నారు.

పాకిస్తాన్‌ను సందర్శించ బోతున్నారా అని, అతడు వాతపత్రికలవారు ప్రశ్నించగా, షేక్ అబ్దుల్లా సమాధానమిస్తూ తానసలు వెడతానో లేదో యింకా ఖచ్చితంగా తేలలేదన్నారు. భారతపాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుకావాలని తాను అభిలషించుతున్నానని. అయితే తాను పాకిస్తాను వెళ్ళేదీలేనిదీ అనేక విషయాలపై ఆధారపడి వుంటుందనీ చెప్పారు.

అభివృద్ధినిరోధక శక్తులకు తోడ్పడకండి

శ్రీ డాంగే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పార్టీ అంతర్గత పోరాటాన్ని కొనసాగించేటప్పుడు పార్టీ ఐక్యతను కాపాడటం, కార్మికవర్గప్రయోజనాలను పరిరక్షించటం, అనే అంశాలను విస్మరించరాదని కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే పార్టీ సభ్యులకు హెచ్చరించారు.

పార్టీని చీల్చి మితవాద అభివృద్ధి నిరోధకులకు తోడ్పడవలదని ఆయన విజ్ఞప్తి చేశారు.

"పార్టీ ఐక్యతను కాపాడగలమా" అన్న శీర్షికతో పార్టీ అధికార వారపత్రిక న్యూఏజ్‌లో శ్రీ డాంగే వ్రాసిన వ్యాసంలో ఇలా ఉంది:

"జాతీయ సమితి సమావేశం నుండి వాకౌట్ చేసిన 32 మందికి కవాటాలు ఇంకా తెరచే ఉన్నాయి. అయితే వీరిపట్ల జాతీయ సమితి తీసుకున్న నిర్ణయం నిస్సందేహంగా సరియైనదే.

రాష్ట్రసమితుల సభ్యులలో అత్యధిక మెజారిటీ జాతీయసమితిని బలపర్చినట్లు ప్రాథమిక రిపోర్టులు తెలుపుతున్నాయి. ఒక్క పశ్చిమ బెంగాల్ మినహా జాతీయసమితి పరే ఇతర రాష్ట్రసమితా ఖండించనూ లేదు; అదేవిధంగా 32 మందితో కూడిన పోటీ సంస్థ విధానాన్ని ఆమోదించనూ లేదు. చివరకు పశ్చిమ బెంగాలులో సైతం పరిస్థితి కలగావులగంగా ఉంది. విచ్ఛిన్నకులను ఆ సమితిలో పూర్తి మెజారిటీ లేదు.

"ఒక్క విషయం మాత్రం సుస్పష్టం. కొద్దిమందిమినహా, పార్టీలో ఏఒక్కరూ పార్టీని చీల్చాలనిగాని, లేదా పోటీ కమ్యూనిస్టుపార్టీని ఏర్పాటు చేయాలనిగాని కోరటలేదు.

శ్రీ సుందరయ్య, శ్రీ జ్యోతిబాసులాంటి నాయకులపై తీసుకున్న చర్యను శ్రీ డాంగే ప్రస్తావిస్తూ ఆ వ్యాసంలో ఇలా పేర్కొన్నారు.

"జాతీయ సమితి తిరిగి సమావేశమయినపుడు పరిస్థితినంతటినీ సమీక్షించుతుంది. పార్టీసూత్రాల కనుగుణంగా, పార్టీ కార్యక్రమం కనుగుణంగా పార్టీ ఐక్యత,ప్రయోజనాలదృష్ట్యా, విచ్ఛిన్న కార్యకలాపాలనుండి పార్టీని కాపాడేందుకు, 32 మందిలోనూ సాధ్యమయినంత ఎక్కువ మందిని పార్టీవైపు తిప్పునేందుకు జాతీయ

(మిగతా 6 వ పేజీలో)

అమెరికాకు మరొక సారి రష్యా హెచ్చరిక

క్యూబాపై కవ్వింపు చర్యలు ఉపద్రవాన్ని తెచ్చిపెట్టగలవని క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, మే 1

క్యూబాపై అమెరికా బెదరింపులు కొనసాగించడమూ, ఆదేశం ఆకాశసరిహద్దులను అదేపనిగా అతిక్రమించడమూ కొనసాగినట్లయితే ఉపద్రవకరమయిన ఫలితాలు సంభవించగలవని, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు గట్టిగా హెచ్చరించారు.

మాస్కోలో జరిగిన మే దినోత్సవాలను సందర్శించేందుకు వచ్చిన విదేశీ అతిథుల గౌరవార్థం నేడు క్రెమిన్ భవనంలో జరిగిన విందు లో ప్రసంగిస్తూ, క్రుశ్చేవ్ ఈ హెచ్చరిక చేశారు. అల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా ఈ అతిథులలో ఒకరు.

అంతకుముందు చరిత్రాత్మకమైన రెడ్ స్క్వేర్‌లో జరిగిన ఉత్తేజకరమైన మే దినోత్సవాలను ఈ అతిథులందరూ తిలకించారు.

క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

విభిన్న సామాజిక వ్యవస్థలుగల దేశాల మధ్య శాంతియుత సహజీవనం కోసమే సోవియట్ కృషిచేస్తూంది. దీనిని కొన్ని దేశాల్లో రాజ్య తంత్రజ్ఞులు అపార్థం చేసుకుంటున్నట్లున్నది. అగ్రరాజ్యాల మధ్య శాంతి సంరక్షణకు మాత్రమే ఇది పరిమితమని వీరు అర్థంచేసుకొన్నట్లుంది.

అందువేత, చిన్న దేశాలపై బెదరింపులనూ, వాటి సార్వభౌమాధికారాలను భగ్నంచేయడాన్నీ, లేదా వాటి అంతరంగిక వ్యవహారాల్లో జోక్యాన్నీ, యథేచ్ఛగా సాగించుకోవచ్చునని వారు భావిస్తున్నారు. దీనిని సోవియట్ ఆమోదించజాలదు. ఇటువంటి విధానాన్ని అనుసరించేవారిని ప్రతిఘటించి సోవియట్ క్రియాత్మకంగా పోరాటం సాగిస్తుంది.

క్యూబా స్వాతంత్ర్యాన్నీ, భద్రతనూ పరిరక్షించే విషయమై క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో సూచించిన పరతులను సోవియట్ పూర్తిగా బలపరుస్తుంది.

క్యూబాపై తమ విమానాల గూఢచారి దర్యాలను ఇక ముందు కూడా కొనసాగిస్తామని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. పైగా, ఈ వైమానిక చర్యలకు అనుమతిస్తూ సోవియట్, అమెరికా ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరిందనే వదంతులు కూడా వ్యాపించాయి. ఇవి దుష్ట బుద్ధితో కల్పించిన వదంతులు మాత్రమే.

ఇటువంటి ఒప్పందం ఎన్నడూ జరగలేదు; ఎన్నటికీ జరగజాలదు కూడా! మరొక దేశానికి—అది పెద్దదయినా కావచ్చు, చిన్నదయినా కావచ్చు—నష్టదాయకంగా సోవియట్ వేరొక దేశంతో ఎన్నటికీ ఒప్పందం కుదుర్చుకోదు.

క్యూబాకు ప్రమాదం కలిగించడమూ ఆదేశం సార్వభౌమాధికారాలను అదేపనిగా భంగపరచడమూ క్యూబా ఆకాశ సరిహద్దుల్లోకి జొరబడడమూ - యివి ఉపద్రవకరమైన ఫలితాలను కలిగించగలవని మేము ఎప్పుడూ చెపుతూ వచ్చాము. ఇపుడు మరొకసారి గట్టిగా చెబుతున్నాము.

క్యూబాపై, కవ్వింపుచర్యల దురాక్రమణ, విధానాన్ని కొనసాగించేవారికే ప్రధానంగా యిది ఉపద్రవకరం కాగలదు.

నిప్పుతో చెలగాటమాడుతున్న వారిని మరొకసారి హెచ్చరిస్తున్నాము. శాంతియుత సహజీవన సూత్రాలను భగ్నంచేయడం వల్లనూ ఇతర దేశాలపట్ల అగౌరవంగా వ్యవహరించడం వల్లనూ, వారు ప్రపంచాన్ని మరొక యుద్ధ కూపంలోకి దిగలాగగలరనీ, తమదేశ ప్రజలకు కూడా తీవ్రమైన హాని చేకూర్చగలరనీ, వారిని మరొకసారి హెచ్చరిస్తున్నాము అని క్రుశ్చేవ్ అన్నారు.

అల్జీరియా, క్యూబాదేశాలమధ్య నెలకొన్న సత్సంబంధాలకు క్రుశ్చేవ్ సంతృప్తి తెలిపారు. సోవియట్, అల్జీరియా సత్సంబంధాలమగురించి ప్రస్తావించారు. "సోవియట్‌వీర" బిరుదాన్ని బెన్‌బెల్లాకు ఇవ్వడం వలన విధానానికి వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటానికి సోవియట్ గుర్తింపును నొక్కి చెప్పడమే అని అన్నారు. రెడ్‌స్క్వేర్‌లో జరిగిన మే దినోత్సవము గురించి ప్రస్తావించి, "సోవియట్ ప్రజలు సాధించిన మహనీయాలకూ, లెనిన్ మహాననుసరించి కమ్యూనిజమ్ విజయాన్ని సాధించేందుకై సోవియట్ ప్రజల దృఢనిర్ణయానికీ, ఈ ఉత్సవం విజయమైన ప్రదర్శనీకరణ" అని అన్నారు.

ప్రపంచమంతటా మే దినోత్సవాలు

మాస్కో, మే 1

చరిత్రాత్మకమైన మాస్కో రెడ్‌స్క్వేర్‌లో నేడు మే దినోత్సవం. సాంప్రదాయసిద్ధంగా, ఎంతో ఉత్తేజకరంగా జరిగింది. క్రెమ్లిన్ బురుజుపై గడియారం సరిగ్గా పది గంటలు కొట్టేసరికి సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులూ, సోవియట్ ప్రభుత్వ నాయకులూ, లెనిన్ సమాధిపైకి వచ్చారు. వారి సరసను నిల్చున్న విదేశీ అతిథులలో ఈసారి ముఖ్యుడు అల్జీరియా అధ్యక్షుడు బెన్ బెల్లా

రక్షణ మంత్రి మార్షల్ రోడియాన్ మాలినోవిస్కీ ముందుగా సాయుధ దళాలను తనిఖీచేసి వాటి వందనం స్వీకరించి, లెనిన్ సమాధి పైకి వెళ్ళారు. "సామ్రాజ్య వాదులు గనుక తెలివి తక్కువతనం కొద్దీ సోవియట్‌పైనిగాని, సోదర సోషలిస్టు దేశాలపైనిగాని యుద్ధానికి ఒడిగట్టే నట్లయితే వాడు చావుదెబ్బ తినగలర"ని ఆయన లెనిన్ సమాధిపై నుండి ప్రసంగిస్తూ హెచ్చరించారు.

మాలినోవిస్కీ ప్రసంగం పూర్తి అయిన తరువాత, వివిధ సాయుధబలాలకు చెందిన దళాలు రెడ్‌స్క్వేర్‌లో కవాటచేస్తూ ముందుకు సాగిపోయాయి. అదే సమయంలో ఆకాశంలో సరికొత్త రకం జెట్ యుద్ధ విమానాలు ఎగిరాయి.

కొత్త రకం జంటరాకెట్

ఈ సారి రెడ్‌స్క్వేర్ ఉత్సవంలో ఒక టాంకుపై అమర్చిన జంటరాకెట్ ఆయుధాన్ని కూడా ప్రదర్శించారు. ఇది సరికొత్త ఆయుధమనీ, దీనిని బహిరంగంగా ప్రదర్శించడం ఇదే మొదటి సారిఅనీ, ప్రేక్షకులుఅనుకుంటున్నారు.

సైనికదళాల కవాతు పూర్తిఅయిన తరువాత, సోవియట్ ప్రజా జీవితంలోని వివిధ రంగాలకు చెందినవారు పండగ ముస్తాబుల్లో, ఒక మహాప్రవాహంగా రెడ్‌స్క్వేర్‌లో ఊరేగింపు జరిపారు.

ఊరేగింపు చివరకు మార్క్స్, ఎంగెల్స్, లెనిన్‌ల చిత్రపటాలు పెద్దవి అమర్చిన శకటాలు మెల్లగా ముందుకు సాగిపోయాయి.

లెనిన్‌గ్రాడ్, కీవ్, మ్యూన్‌స్క్ మొదలయిన నగరాల్లో మే దినోత్సవాలు మహోత్సాహంగా జరిగాయి.

చైనాలో

చైనా రా

విశాలాంధ్ర

బొకారో కర్మాగారం

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణానికి సోవియట్ యూనియన్ సాయపడుతుందన్న శుభవార్త అధికారపూర్వకంగా వెలువడ్డది.

ఈ విషయాన్ని ఉక్కు, గనులు, భారీ ఇంజనీరింగ్ శాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోక్ సభలో వెల్లడిస్తూ ఇలా అన్నారు:

"ప్రభుత్వరంగంలో పరిశ్రమలను నిర్మించటంలో సోవియట్ యూనియన్ మనకెంతో సాయపడుతున్నది. బొకారోకు మాత్రమేగాక ఇలాంటివే అనేక ప్రాజెక్టులకుకూడా సోవియట్ యూనియన్ మిత్రభావంతోసహకారంచేస్తుందనే విశ్వాసాన్ని మనం కలిగి ఉండవచ్చు."

భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణానికి ఏ ప్రాతిపదికపై సోవియట్ సాయం చేసిందో అదే ప్రాతిపదికపై బొకారో నిర్మాణానికికూడా సాయంచేస్తుందని వెల్లడైంది.

ప్రభుత్వరంగంలో ఉక్కుపంటి భారీ పరిశ్రమలను నిర్మించాలన్న భారతప్రభుత్వ సంకల్పం. భిలాయ్ కర్మాగార నిర్మాణంతో రూపురేఖలు దిద్దుకోసాగింది. అంతవరకు భారత దేశంలో ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న బ్రిటన్, పశ్చిమ జర్మనీవంటి సామ్రాజ్యవాద దేశాలు, తాము మాత్రం ఎందుకు వెనుకపడాలని, దుర్గాపూరు, రూర్కెలా కర్మాగారాల నిర్మాణానికి సిద్ధపడ్డాయి. అవిధంగా భారత ఉక్కు పరిశ్రమల అభివృద్ధికి భిలాయ్ ప్రాతిపదిక వేసింది.

అంతేకాదు.లక్ష్యాలను నిరంతరం అధిగమిస్తూ, 1962-63 సంవత్సరాలలో, 4 కోట్ల 16 లక్షల విలువైన విదేశీ మారకం సంపాదించగల ఉక్కుసామగ్రిని భిలాయ్ ఉత్పత్తి చేయగలిగింది.

సోవియట్ సాయంతో నిర్మింపబడనున్న బొకారో కర్మాగారం ప్రథమదశలో 15 లక్షల టన్నుల ఉక్కుముడిపుల్లలను ఉత్పత్తి చేయాలని లక్ష్యం. అన్నిదశలు పూర్తిఐన మీదట 40 లక్షల టన్నుల ఉక్కు సామగ్రిని బొకారో ఉత్పత్తి చేయగలదని అంచనా.

ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్న నాలుగో ఉక్కు పరిశ్రమ బొకారో.

బొకారోకర్మాగారానికి సహాయం చేయవలసిందిగా నాలుగేండ్లపాటు అమెరికా చుట్టూ భారత ప్రభుత్వ ప్రతినిధివర్గాలు ప్రదక్షిణ చేశాయి. చివరకు ప్రభుత్వ రంగంలో బొకారో నిర్మాణానికి సహాయపడేది లేదని, ప్రయివేటు రంగంలో ఐతేనే సాయం చేస్తామని అమెరికా షరతులు విధించింది. మన అర్థికాభివృద్ధి మూలవిధానానికే విరుద్ధమైన ఆ షరతులను అంగీకరించక, భారత ప్రభుత్వం, బొకారో నిర్మాణానికి సోవియట్ వంటి ఇతర దేశాల సహాయాన్ని కోరసాగింది.

నిజానికి ఇంతకాలయాపన లేకుండానే అమెరికా సాయం కొరకై నిరర్థకప్రయత్నాలు చేయకనే మొదట్లోనే సోవియట్ సాయాన్ని కోరివుంటే, ఈపాటికి ఈ కర్మాగార నిర్మాణంకూడా ప్రారంభమైఉండేది. భారత ప్రభుత్వ వర్గాలలో బలంగా పాదుకుని వున్న అమెరికన్ అనుకూలవర్గాలు, బొకారోకు సోవియట్ సాయం రాకుండా చాలా కాలంగా అడ్డుపడ్డారు. కర్మాగారం నమూనాలు తయారుచేసే పనికి సైతం భారత కంపెనీ అయిన దస్తూర్ కంపెనీకాక, ఒక అమెరికన్ కంపెనీకి కంట్రాక్టు ఇప్పించాలని ఆర్థిక మంత్రి కృష్ణమాచారి అఖరు క్షణంలో సైతం ప్రయత్నాలు చేశాడు.

ఈ అడ్డంకులన్నీ అధిగమించబడ్డాయి. నమూనా తయారీ బాధ్యత భారత కంపెనీకి అప్పగించబడింది. సాంకేతిక సహాయం ఇవ్వటానికి సోవియట్ సంసిద్ధత వ్యక్తమైంది. కనుక ఇక ఎట్టి జాప్యం లేకుండా బొకారో కర్మాగారం పని ప్రారంభమౌతుందనే ఆశించవచ్చు.

ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగం బలపడటం, భారతదేశ పరిస్థితులలో అభివృద్ధికరమైన అంశం. స్వతంత్ర ఆర్థిక విధాన దిశగా పురోగమించేందుకు తోడ్పడే విధానం. గుత్తపెట్టుబడిదారీ వర్గాల పట్టును అదుపులో పెట్టేందుకు ఒక సాధనం.

కనుక ప్రభుత్వరంగంలో సోవియట్ సాయంతో బొకారో కర్మాగార నిర్మాణం ప్రారంభ మౌతుందన్న వార్త, ప్రజాతంత్ర వాదులందరికీ, స్వతంత్ర ఆర్థిక విధాన దిశగా దేశం పురోగమించాలని ఆశించేవారందరికీ, సంతృప్తి కలిగించి తీరుతుంది.

పోకువ్యాపారస్తులకు ప్రభుత్వంలోంగుబాటు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి ఖండన

హైద్రాబాదు, మే 2

రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానం అసమగ్రంగా వుంటున్నదనీ, పోకు వ్యాపారస్థుల, మిల్లర్ల ఒత్తిళ్ళకు లొంగుతూ వుందనీ విమర్శిస్తూ, మిగులు ప్రాంతంగా చెప్పుకొంటున్నప్పటికీ పస రాష్ట్ర ఆహార పరిస్థితి బాగుపడాలంటే, తిండిగింజల పోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టాలనికోరుతూ గత వారం యిక్కడ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

లోగడ క్షుద్రంగా ప్రకటింపబడిన తీర్మాన పూర్తి పాఠమిది.

"ఆహార పంటలు పండించే రాష్ట్రమయి నప్పటికీ, మన రాష్ట్రంలో తిండిగింజలధరలు విపరీతంగా పెరుగుతూ వుండటంపట్ల ఆం. ప్ర. కమ్యూనిస్టు సమితి తన తన్ర ఆందోళనను ప్రకటిస్తూవుంది.

"మన రాష్ట్రంలోని పట్టణాల్లోనూ, గ్రామసీమల్లోను నిరుద్యోగం తాండవిస్తూ వుంది. ఉద్యోగులకూ పనివారికీ చెల్లింపబడుతున్న అధిక ధరల అలవెన్సు హెచ్చు భాగం జీవన వ్యవసూచికలతో జతపర్చబడలేదు. ప్రస్తుతం వున్న జీవన వ్యయసూచికలు సైతం చాలా మోసపూరితంగా వున్నాయి.అవి ధరల వాస్తవ పెరుగుదలను లోతుగా ప్రతిబింబించడంలేదు. ఈ పరిస్థితుల్లో పేదప్రజలకూ, స్థిరాదాయ వర్గాలకూ నిత్యజీవితం గడుపుకోవడమే పెద్ద యిబ్బందిగా వుంది.

"రాష్ట్రప్రభుత్వం చౌకధాన్యం దుకాణాలు తెరిపించే విషయంలో సైతం హృదయపూర్వకంగా పూనిక వహించడంలేదు. కొద్దిపాటిగా చౌక దుకాణాల ఏర్పాటు జరిగినా వాటిలో ముతకరకపు ధాన్యం గూడా తగినంతగా సరఫరాకావడంలేదు. తిండిగింజల పోకు వ్యాపారాన్నిచేపట్టడానికి ప్రభుత్వంయిష్టపడటం లేదు. మిల్లర్లకూ, పోకువ్యాపారులకు లొంగుబాటుచూపుతూవుంది. ఆహార ధాన్యాలవ్యాపారపై నెమ్ము ఉత్తర్వులుగూడా నేటి కార్యింది.

"ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి, రాష్ట్రప్రభుత్వ మనుసలబిస్తున్న యీ విధానంపట్ల తన తీవ్ర విరసను తెలియచేస్తూవుంది. తక్షణమే ఈ క్రింది కోర్కెలను మన్నించవలసిందిగా దిమాండు చేస్తూవుంది.

"ఆహార ధాన్యాల పోకు వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం తీసుకోవాలి. ఆ విధంగా చేస్తేనే ఉత్పత్తిదారులకు న్యాయమైన ధరగిట్టుబాటు కల్గిందనికీలిపుతుంది. వినియోగదారులకు తక్కువ ధరకు సరుకు అందించడానికి ప్రభుత్వం వద్ద, తగినంత సరుకు అట్టే పెట్టుకోవడానికి వీలవుతుంది.

2. చౌకధాన్యం దుకాణాల సంఖ్య పెంచాలి. కనీసం ప్రతి 500 కుటుంబాలకు ఒకటి చొప్పున అలాంటి దుకాణం యేర్పాటు చేయాలి.

3. హోటళ్ళకు, రెస్టారెంట్లకు ఆహార ధాన్యాలు అవసరమైనంతగా సరఫరాచేయాలి. భోజనం, తినుబండారాలరేట్లను తగ్గింపజేయాలి.

4. పారిశ్రామిక కార్మికులు, నెలసరి వేతనాలు పుచ్చుకొనే ఉద్యోగుల ధరల అలవెన్సుపెంచి, దానిని జీవనవ్యయ సూచికలతో జతపర్చాలి; ఆ సూచికలను సమంతంగా సంస్కరించాలి.

5. కరువు మాసాలలో వ్యవసాయ కార్మికులకు ఉపాధి, సరసత సౌకర్యాలు కల్పించాలి.

"పాత్రికాఖలనూ, ప్రజాసంఘాలనూ ఈ కోర్కెల సాధనకోసం సమైక్య ప్రజా ఆందోళనకోసం సమీకరించవలసిందిగానూ, అవాంతరమైన ప్రస్తుత ఆహార పరిస్థితిని అధిగమించటానికి ప్రజలందరినీ సమీకరించవలసిందిగానూ ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తిచేస్తూవుంది.

కరువుభత్యం పెంచాలి

కరువుభత్యంపై ప్రదేశ్ సమితి తీర్మానంలో యిలా తెలియ జేసింది:

వినియోగ వస్తువుల ధరలు అతి వేగంగా పెరుగుతున్న విషయంపట్ల సమితి తన ఆందోళన వెలిబుచ్చుతోంది.

1964 వ సంవత్సరం జనవరి నెలలో వినియోగ వస్తువుల ధరలసూచిక 140 పాయింట్లు ఉంది. (1949 లో అఖిల భారత సగటు సూచిక 100) అయితే 1964 ఫిబ్రవరినెలలో 142 కు పెరిగింది. లోగడ ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పునర్నిర్ణయం చేసినప్పుడు 125పాయింట్లు ఆధారంగా తీసుకున్నారు. కాని 1963 ఫిబ్రవరి నుండి 1964 జనవరి వరకు సగటున ధరల సూచిక పది పాయింట్లు పెరిగింది.

గత సంవత్సరం కాలంలో పెరిగినధరలను కొంతవరకు సర్దుబాటు చేయటానికి రెండవ వేతనాల కమిషన్ స్కేళ్ళు అమలు పరచివలసిన కేంద్ర ప్రభుత్వోద్యోగులు యీ పెరిగిన పది పాయింట్లకు అనుగుణంగా కరువు భత్యం పొందటానికి అర్హత వుంది.

కరువు భత్యం పెంపుదలను, ఇతర కోర్కెలకు మొత్తం కార్మికవర్గం, ప్రభుత్వోద్యోగులు మద్దతు తరగతి ఉద్యోగులు ఎంతోకాలంగా విరోచిత పోరాటాలు జరుపుతున్నారు. కాని ప్రభుత్వం, ఇతర యజమానులు మొండిగా యీ న్యాయమైన కోర్కెలను తిరస్కరిస్తూ ఉంటంవలన ఉద్యోగులలో అసంతృప్తి పెరుగుతోంది.

అందువలన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ కరువుభత్యం పెంచమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని సమితికోరుతున్నది.

జీవన వ్యయసూచిక కనుగుణంగా కరువుభత్యాన్ని పెంచాలని రాష్ట్రప్రభుత్వోద్యోగులు, కార్మికులు కోరుతున్న హేతుబద్ధమైన కోర్కెలను సమితి కోరుతోంది. కరువుభత్యం కనీసం పదిరూపాయలు పెంచాలనీ, జీవన వ్యయసూచికకు కరువుభత్యాన్ని జోడించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సమితి కోరుతోంది.

పోటీపార్టీస్థాపన పీడితప్రజల ప్రయోజనాలకు వెన్నుపోటు

విజయవాడ మే దినోత్సవ సభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావు ప్రసంగం

విజయవాడ, మే 2

"పార్టీనిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక ప్రజాస్వామిక సూత్రాలను ఉల్లంఘించి, పోటీపార్టీని పెట్టి, కార్మికవర్గ ప్రయోజనాలకు, యావత్తు పీడితవర్గ ప్రయోజనాలకు వెన్నుపోటు పొడుస్తూ ఒక నిర్దిష్టమైన ప్రత్యామ్నాయ రాజకీయ విధానాన్ని, కార్యక్రమాన్ని ప్రజల ముందుగానీ, పార్టీ ముందుగానీ ఉంచకుండా శ్రీ డాంగే సామ్రాజ్యవాదుల ఏజెంటనీ, నెహ్రూ ఏంటనీ లేనిపోని అభాండాలు వేస్తున్నవారిచర్యల్ని అరికట్టవలసిందిగా నేడిక్కడ "మే"డే దినోత్సవ సందర్భంలో ఏర్పాటుయిన బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చంద్రరాజేశ్వరరావు ఉద్బోధించారు.

కాంగ్రెస్ పాలనలో ప్రజల కడగండ్లు పెరుగుతున్నా నూటికి 50 మంది ఆ పార్టీకి గత ఎన్నికలలో ఓటు చేశారనీ, అందువల్ల పరిశీలకం ఓట్లు సంపాయించిన కమ్యూనిస్టు పార్టీ విజయవాడ మహాసభ తీర్మానాన్ని తుచ తప్పకుండా అనుసరిస్తూ, ఇంకా ఎక్కువ మందిని సమీకరించి, ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టేందుకు పెట్టుమెట్లుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి, ఓర్పుతో ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తున్నదనీఅన్నారు.

పోటీపార్టీ పెట్టడాన్ని సమర్థించుకుంటున్న వారి వాదనలను శ్రీరాజేశ్వరరావు సభికులదృష్టికి తెస్తూ సిద్ధాంతాలను వర్జించటంకాదు. కార్యాచరణముఖ్యంఅనిస్వప్నం చేశారు. ఒకవేళ పోటీ పార్టీవారి సిద్ధాంతాలు, వక్రతలు, ఆచరణలో సరియైనవని ఋజువయితే, తప్పుఒప్పుకొని వారి విధానాన్ని అమలు జరపడానికి కమ్యూనిస్టుపార్టీసిద్ధంగావున్నదన్నారు.

సభకు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో గుంటూరుజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, విశాలాంధ్రపత్రికప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాఘవోపాలరావుగార్లు కూడా ప్రసంగించారు. స్థానిక కమ్యూనిస్టు నాయకులు శ్రీ చలసాని వెంకటరత్నం సభికులకు స్వాగతం చెప్పారు.

మొదట శ్రీ కృష్ణగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు:

కులాలతో, మతాలతో, దేశాలతో నిమిత్తం లేకుండా ప్రపంచమంతటా శ్రమజీవులు జరుపుకునే ఉత్సవం ఇది.

8 గంటలపనిదినంకోసం 1886 లో చికాగో కార్మిక వర్గం జరిపిన బ్రహ్మాండమయిన ప్రదర్శనపై పోలీసులు కాల్పులు కాల్చి ఆ కార్మికుల నిండు ప్రాణాలను బలిగొన్నారు. అమృతవీరుల రక్తంతో తడిసి ఎఱ్ఱబారిన వస్త్రమే ప్రపంచ కార్మికవర్గ పతాకంగా రూపొందింది.

కార్మికులపై కాల్పులు జరపటమేగాదు, సమ్మెకు నాయకత్వం వహించారనే ఆతోషంపై ఓగుపు కార్మిక నాయకుల్ని ప్రభుత్వం ఉరితీసింది.

ఉరి కంబానికెక్కుతూ నన్ను ఉరితీసా ఈ అగ్నిజ్వాల ఆరిపోదు, ప్రతిచోటా ఈ జ్వాలరగిలి, భూమండలం అంతా అవరిస్తుందని, ఆ జ్వాలలను వల్లార్చటం ఎవరి తరంకాదని స్పష్టంగా చెప్పారు.

ఆయన నోటినుంచి వెలువడిన మహావాక్కు నిజమయ్యింది. ఈనాడు 100 కోట్ల ప్రజలకుపైగా పెట్టుబడిదారీ దోపిడినుండి విముక్తులై సోషలిస్టు వ్యవస్థలో జీవిస్తున్నారు. ప్రతిఒక్కరికీతిండి, బట్టా, గృహవసతి, విద్య, విశ్రాంతినియిచ్చే సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకుంటున్నారు.

ఈ నిర్మాణ కార్యక్రమంలో అగ్రగామిగా సోవియట్ రష్యా కమ్యూనిజం వైపు పురోగమిస్తున్నది.

ప్రపంచ కార్మికవర్గం రోజు రోజూ అనేకనివారించడానికి కృషిచేయవలసిందిగానూ ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తిచేస్తూవుంది.

మహా విజ్ఞాపన

అందుకు నాందిగా పార్లమెంటుకు కోటి సంతకాలతో విజ్ఞాపన సమర్పించాలనీ, ప్రజల కోర్కెలను పార్లమెంటు ముందు లక్షమందితో పెద్ద ప్రదర్శన జరపాలని కార్యక్రమంచేసుకున్నాం.

నిర్బంధ పొదుపు పథకం రద్దుకావాలనీ, బంగారు కంట్రోలు ఎత్తివేయాలనీ, ధ్యాంపుల్ని జాతీయంచేయాలనీ ఇంకా మరికొన్నికోర్కెలను మహావిజ్ఞాపనలో పేర్కొన్నాం.

సంతకాలు సేకరించాలంటే కొందరు అవహేళ్యం చేశారు. మంత్రాలకు చింతకాయలు రాలవాయా అన్నారు.

ఢిల్లీకి యాత్రకెళ్ళటం ఛార్జీలు దండగని కొందరు నిరుత్సాహపరిచారు.

ఈ ప్రదర్శనపూర్వం కాంగ్రెస్ సభ్యులతో చాలా కొద్దిమంది మహర్షి ప్రవేశపెట్టిన నిర్బంధ పొదుపు పథకాన్ని వ్యతిరేకించారు. మరి, లక్షమందితో ప్రదర్శన అయినతర్వాత, 80 మందికి పైగా కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నిర్బంధపొదుపు పథకాన్ని రద్దుచేయకపోతే కాంగ్రెస్ పదవు, ప్రతిష్ఠ, పలుకుబడి దెబ్బతిని పోతున్నదని చెప్పారు.

పథకం నిర్బంధ పొదుపు పథకాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోక తప్పలేదు. అలాగే బంగారం కంట్రోలు నిబంధనలను పూర్తిగా గాకపోయినా చాలమట్టుకు సవరించారు.

ఈ విధంగా సాధించిన విజయాన్ని ఆనందాగా తీసుకొని మరికొన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టుపార్టీ, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సమం కట్టాలి.

ధరలను 25 శాతం తగ్గించాలనీ, వేతనాలను 25 శాతం పెంచాలనీ, ధ్యాయల్ని జాతీయం చేయాలనీ, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం తీసుకొని ధరలను అదుపులో పెట్టమనే డిమాండ్లతో ఈ ఉద్యమప్రారంభం అయింది.

నిత్యావసర వస్తువులపై పన్నులు రద్దు

(మిగతా 6వ పేజీలో)



ఏలూరులో ఏప్రిల్ 26 వ తేదీన జిల్లా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సమావేశంలో పాల్గొన్న పాత్రికేయులు. వరుసలో ఇండియన్ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్. మీనాక్షిసుందరం, రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ఎం. చంద్రశేఖరం, ఉపాధ్యక్షులు శ్రీ జి. నాగేశ్వరరావు, వి. గో. జిల్లా సంఘాధ్యక్షులు, శ్రీ కె. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. కృష్ణగార్లు వున్నారు.

'వజ్రాయుధం' రచయిత శ్రీ సోమసుందర్ కుసన్మానం

ఏలూరు కళాక్షేత్రంలో పలువురు అభ్యుదయ కవుల ప్రశంస

ఏలూరు, మే 1

'వజ్రాయుధం' పుస్తక రచయిత, ప్రముఖ అభ్యుదయకవి శ్రీ ఆవంత్స సోమసుందర్‌గారికి ఏలూరు కళాక్షేత్రంలో మిన్నగొప్ప సన్మానం జరిగింది.

సన్మానసభకు శ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు అధ్యక్షత వహించారు. శ్రీ లింగముల్లు శ్రీరామప్రసాద్‌గారు సభికులకుస్వాగతం చెప్పారు. సభకు శ్రీ బొడ్డు బాపిరాజుగారు ప్రారంభోత్సవం చేశారు.

సభకు అనేకమంది ప్రముఖ రచయితలు సాహితీప్రియులు హాజరయారు.

ప్రముఖరచయితలు శ్రీ శశాంక, శ్రీ రాంషా, డాక్టరు స్వామి, శ్రీ మహీధర, శ్రీ కొనకళ్ళ వెంకటరత్నం, శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి, డాక్టరు శంకర శ్రీరామారావు, శ్రీ కె. వి. రమణారెడ్డి తదితరు లనేకమంది సభలో పాల్గొన్నారు.

శ్రీ బొడ్డు బాపిరాజుగారు తమ ప్రారంభోపన్యాసం జేస్తూ ఇలా అన్నారు:

"గత కొలంలో రాజుల ఆదరణలో రాజభోగాలతో సన్మానాలు జరగుతూ వుండేవి. ఆ రోజుల్లో అగ్రహారాలుఇచ్చి సన్మానం జేస్తుండేవారు.

ఈ రోజుల్లో ప్రజాధీకమంతా తమ అభిమానాన్ని ప్రోగుజేసి, ప్రజలే సన్మానాలు జేస్తున్నారు.

ఈరోజులు కథానిక యుగం, నవలా యుగం అని పిలవాలి. ఇదొక మార్పుకు చిహ్నంగా భావించాలి. ఈ మార్పును, ఈ మార్గాన్ని కొంతమంది పెద్దలు కొంచెం కష్టంగా చూస్తున్నారు."

సోమసుందర్ ప్రజాభిమానాన్ని తుత్తుంగం జేసుకొన్న విద్వాంసుడు. వజ్రాయుధంలో వారి సర్వశక్తులు ప్రదర్శించారు. ప్రజాభిమానాన్ని చూరగొన్న ఈ కవికి సన్మానం జరపడం ఆనందించదగ్గ విషయం."

ఆ తదనంతర అధ్యక్షులు శ్రీజానకీరామశర్మగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"దృష్టవానిదే కవికాలేదు. దానికి కోరు ప్రతిభ, వ్యుత్పత్తికూడా కావాలి. ముఖ్యంగా విద్వత్తు వుండాలి."

కవి సామాన్యునికి కన్నా అతీతుగావుండి, సామాన్యునికి సందేశమిచ్చే స్తోమతవుండి తీరాలి. వేదాదుల్లో విశ్వశేయస్సు ప్రతిపాదితమైనది. అదే ఇతిహాస పురాణాలలోనూవుంది. విశ్వశ్రేయస్సును కలిగించేదే కావ్యవస్తువు కావాలి. కాలానుకూలంగామార్పులుతాకతప్పదు రావాలి కూడా. దేనికి ఆత్మవంటి సంస్కారం పోకుండానే ఇతర సంస్కృతుల్ని మనలో, జీర్ణం జేసుకోవాలి. పాశ్చాత్యభావాలు, మార్గాలు మనం ఉపయోగించు కొంటున్నాం. ఉపయోగించుకోవాలి. కాని భారతీయ సంస్కృతికి భంగం రాకూడదు.

శ్రీ సోమసుందర్ నవ్యకవితను చేబట్టి ఎన్నోప్రక్రియలు అవలంబించి ఉత్తమ కవిత్వాన్ని సృష్టించారు."

శ్రీ శశాంక ఉపన్యసిస్తూ "తెలంగాణా ఉద్యమాన్ని ప్రతిబింబించి వైతాళికుడి ముద్రకు వరిపాలనను తూర్పారపట్టి, ఉద్యమాన్ని నడిపించేదుకు వినియోగపడింది 'వజ్రాయుధం' అన్నారు.

దేశాన్ని సాక్షీభూతంగా చూచి కవిగా తన బాధ్యతను శ్రీ సోమసుందర్ నిర్వహించారనీ, దేశ పరిస్థితులను కవితలో ప్రభావితం చేస్తూ, కవితా యాత్ర సాగించారనీ, కవిత్వాన్ని చారిత్రక దృష్టితో పరిశీలించితే సోమసుందర్ గొప్ప కవి అని అన్నారు.

ఆ తదనంతర శ్రీ కె. వి. రమణారెడ్డి యిలా అన్నారు:

"సోమసుందర్ భావకవుల్లోనివదలాలిత్యం, భావవిపులత్వం, అభ్యుదయ కవుల్లోని సామాజిక ఇతి వృత్తంవుంటికి పుచ్చుకొని, రెంటినీ కూటాలు అందించే కవి మందికి నాయకత్వం వహించి వాలాంగ్ ప్రాంతంలో మరణించిన చర్యకాదుడు హవల్దార్ కృపారామ్‌కూ, చుహాల్ ప్రాంతంలోని గురుంగ్ కొండలో క్షతగాత్రుడైన దళనాయకుడు స్పృహతప్పి పడిపోగా నాయకత్వం వహించి మరణించిన సూబేదార్ సాంకేతికాధికారి గురుదీప్ సింగూనూ "వీరచక్ర" బిరుదులు యివ్వబడినాయి. వీరత్వం సైనికులకు మాత్రమే పరిమితం కాలేదని యీరెండు బిరుదులూ తెలియజేసినాయి.

మేజర్ కమాండర్ ఎస్. ఎస్. గ్రెవాల్‌కు "విశిష్టసేవ" (ద్వితీయశ్రేణి) పతకమూ, స్క్వాడ్రన్ లీడర్ మదన్‌సింగుకు "వీరచక్ర" పతకమూ లభించాయి. ఈ రెండు పతకాలవల్లా వైమానికదళం రణరంగంలో నిర్వహించిన ప్రముఖపాత్ర స్పష్టీకరింపబడింది.

శ్రీరామచంద్రమూర్తి సన్మాన పత్రాన్ని చదివి, దుశ్శాలువాను బహూకరించారు.

శ్రీ రమామూర్తి కృతజ్ఞతాభివందనాలతో సభ ముగిసింది. సమానంతరం డాక్టర్ స్వామిగారు అతిథులకు విందు జేశారు. (పి. వి)

నీఫాలడ్ రంగాల్లో పోరాడిన వీరులకు బిరుద ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

ఈ సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన బిరుద ప్రదానోత్సవంలో లడక్, నీఫా యుద్ధరంగాల వీరులకూ మృతవీరుల తరపున వారి బంధువులకూ బిరుదప్రదానం జరిగింది. 1962 లో దండెత్తిన చైనా పైన్యాలను యెదిరించే సైనికవర్గాలలో యీ రెండు సరిహద్దు ప్రాంతాలూ కేవలం తాత్కాలిక సైనిక తిరోగమన రంగాలు కావనీ, భారత సైనిక, సైనికేతర ఉద్యోగులు భారత ప్రజలగర్వించదగిన వైయక్తిక సాహస చర్యలద్వారా గణుతికెక్కిన యుద్ధరంగాలని, యీ బిరుదప్రదానం భారతజాతికి జ్ఞాపకం చేస్తున్నది.

మాతృదేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వాళ్ళకూ మృత్యువును లెక్కించకుండాసాహస కృత్యాలు చేసినవాళ్ళకూ, అభయముద్ర ధరించిన 5 వ శతాబ్దపు బుద్ధవిగ్రహ సన్నిధానంలో రాష్ట్రపతి డాక్టర్ యస్. రాధాకృష్ణ బిరుదులు యిచ్చినారు.

ఏపాలోని చెంగ్‌జాంగ్, కర్పోలా, చాంగ్‌థార్, థోల, సేలా, వాలాంగ్, లాయ్‌డోలా, జాంగ్, యుద్ధరంగాలలోనూ హిమావృతమైన లడక్‌లోని చిస్‌దాప్, టెక్కార్, గురుంగ్ పర్వతం, థోజీలా, గాల్వాన్, యుద్ధరంగాలలోనూ మనవీరులు ప్రదర్శించిన సాహసమూ, బారవా, ప్రజ్ఞ, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి. వి. ఆర్. రావు చదివిన పత్రాలలో వెల్లడి చేయబడినాయి.

ప్రశంసా పత్రంలో పంజాబ్ రెజిమెంటు, గూర్ఖా రైఫిల్సు, రాజ్‌పుట్ రెజిమెంటు, లడక్ స్కౌట్సు, జాట్ రెజిమెంటు, చేతి బాంబుల దళం, అస్సాం రైఫిల్సు సిక్కు రెజిమెంటు, సిక్కు లఘుపదాతిదళం, గర్వాల్ రైఫిల్సు ఫిరంగి దళం, కుమావో రెజిమెంటు ఇంజనీర్ల దళం, వైమానికదళం, పేర్కొనబడినాయి.

15 మంది మృతవీరుల బిరుదులను వాళ్ళ వితంతువులూ, పితరులూ, పిల్లలూ, అందుకున్న సమయంలో ప్రేక్షక ప్రముఖుల ఆవరించిన ప్రశాంత గంభీర వాతావరణంలో ఉత్సవంలోని అధికభాగం గడిచింది.

సజీవవీరులు తమ కష్టార్జితమైన బిరుదులను స్వయంగా అందుకోడానికి సరఫరస గమనంతో రాష్ట్రపతిని సమీపించినప్పుడు ప్రేక్షకులు హర్షధ్వానాలు చేసినారు.

లడక్‌లో చైనావాళ్ళను యెదిరించడంలో అబ్బయశస్కుడై, తర్వాత నిరుకు హెలికాప్టర్ ప్రమాదంలో కీర్తిశేషుడైన లెఫ్టినెంట్ జనరల్ దౌలత్‌సింగ్, ఏర్‌వైస్ మార్షల్ పిఎచ్‌గార్ల సతీమణులను జనరల్ జె. యస్. చౌధురీ, ఏర్‌వైస్ మార్షల్ పి. పి. లాల్‌గార్లు వేదికవద్దకు తీసుకపోయినపుడు వాతావరణం ఉద్వేగపూరితమైంది.

అదే హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన లెఫ్టినెంట్ జనరల్ విక్రమసింగుకు వచ్చిన బిరుదును, సైన్యంలో 2వ లెఫ్టినెంట్‌గా వున్న ఆయన కుమారుడు పరిగ్రహించినాడు.

ఈ ముగ్గురు అధికారులకూ "విశిష్టసేవ" పతకాలు (ప్రథమ శ్రేణి); బహూకరింపబడినాయి.

సరఫరామార్గం తెగిపోయిన ఒక దళానికి ఆహారం అందించే 8 మందికి నాయకత్వం వహించి వాలాంగ్ ప్రాంతంలో మరణించిన చర్యకాదుడు హవల్దార్ కృపారామ్‌కూ, చుహాల్ ప్రాంతంలోని గురుంగ్ కొండలో క్షతగాత్రుడైన దళనాయకుడు స్పృహతప్పి పడిపోగా నాయకత్వం వహించి మరణించిన సూబేదార్ సాంకేతికాధికారి గురుదీప్ సింగూనూ "వీరచక్ర" బిరుదులు యివ్వబడినాయి. వీరత్వం సైనికులకు మాత్రమే పరిమితం కాలేదని యీరెండు బిరుదులూ తెలియజేసినాయి.

సాలూరులో పాక్ నిర్వాసితులు

సాలూరు, ఏప్రిల్ 29

'మనాబెడా' శిబిరం నుండి కలకత్తా వెళ్ళిపోడానికి కాలినడకన బయలుదేరిన తూర్పు పాకిస్తాన్ శరణార్థులు దాదాపు వేయిమంది ఈ నెల 25 వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఇక్కడికి చేరినట్లు అనధికారవార్తలు తెలుపుతున్నాయి. వీరిని తిరిగి మనాబెడా శిబిరానికి తిరిగి వెళ్ళవలసిందిగా ఒరిస్సా అధికారులు కోరినప్పటికీ వారు నిరాకరించి ఆంధ్ర సరిహద్దులకు చేరారు.

సాలూరు తహసీలుదారు ఈ విషయం తెలియగానే వెంటనే వెళ్ళి వారిని కలుసుకొని సాలూరు మునిసిపాలిటీ పరిహద్దులలోనే వారు ఉండేలా చేశారు. మరునాడు మాజీ శాసన సభ్యులు శ్రీ కె. వి. నారాయణదొర సహాయంతో తహసీల్‌దారు, నిట్టంది కలిని నిర్వాసితుల ఏర్పాట్ల నిమిత్తమై విశాఖాలు పోగు చేశారు.

నిర్వాసితులు భోజనాల వంటకొని విజయనగరం బయలుదేరి వెళ్ళారు. సాలూరు ప్రజలు వీరి ప్రయాణానికి లారీలను ఏర్పాటు చేశారు

న్యూస్‌ప్రింట్ కోత ఉత్తర్వు రద్దు

కేంద్ర సమాచారశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ఏప్రిల్ 2వ తేదీన ప్రకటించిన దిగుమతుల కంట్రోల్ ఉత్తర్వును కేంద్ర ప్రభుత్వం పునః పరిశీలించింది. ఈ పరిశీలన ఫలితంగా న్యూస్ ప్రింట్ కేటాయింపులో దళవారీ తలపెట్టిన కోత పథకం రద్దు చేశారు.

ఈ విషయాన్ని కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వ శాఖ నిన్న విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించిం

గుడివాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ సభలు

గుడివాడ, ఏప్రిల్ 28

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘాల సంయుక్త మహాసభ గుడివాడలో, హోమియోపతి వైద్యశాలలో ఏప్రిల్ 18,19 తేదీలలో జరిగింది.

18 న ఉదయం, గుడివాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యం జాతీయపతాకమును, శ్రీ జి. వీరరాఘవులు 'ఉపాధ్యాయ' పతాకమును ఆవిష్కరించారు.

200 మందిపైన ప్రతినిధులు తాలూకా నలుమూలల నుండి హాజరయ్యారు.

ప్రతినిధుల సభకు కృష్ణా జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ ఎన్. సీతారామారావు అధ్యక్షత వహించారు. గుడివాడ తాలూకా ఎస్. జి. వో. అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరావుగారు ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీ తుమ్మల వెంకటేశ్వరరావు, శ్రీ గంటా యేసుపాదం, శ్రీ గుత్తా వెంకటేశ్వరరావు, శ్రీ దొండపాటి డేవిడ్, శ్రీమతి జి. యమ్ హైమవతి అధ్యక్షవర్గముగా వ్యవహరించారు.

తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ కార్యదర్శి శ్రీ దాసరి శామ్యూల్ ప్రవేశపెట్టిన కార్యదర్శి వివేదికను జమా-ఖర్చులను ఆమోదించారు.

వస్తుప్రదర్శన విభాగానికి శ్రీ సి. అనంతరావుగారు అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ శ్రీ రంగారావు ఆవిష్కరించారు.

తరువాత విద్యాగోష్ఠికి డా. త్రిపురనేని వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. 'ప్రజాస్వామిక భారతదేశంలో ప్రాథమిక పాఠశాలయొక్క పాత్ర' అను అంశంపై చర్చ జరిగింది. చర్చలో శ్రీ పి. అనంతశాస్త్రి, శ్రీ వి. వి. నరసింహారావు, శ్రీ జి. జాన్హనేశ్వరరావు గార్లు పాల్గొన్నారు.

ప్రతినిధుల సభలో కార్యదర్శి ప్రవేశపెట్టిన తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించారు.

మహాసభకు ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య ఎం. ఎల్. సి. గారు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ కోగంటి రాజబాబయ్య (మున్సిపల్ చైర్మన్) గారు స్వాగతోపన్యాసం మిచ్చారు. తరువాత పార్లమెంటు శాసనసభ, శాసనమండలి సభ్యులకు, సమితుల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, గుడివాడ మునిసిపాలిటీ చైర్మన్‌లకు వినతి పత్రములు సమర్పించబడినవి.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ యం. అంకిరీడు ఎం. పి. గారు సహాసభను ప్రారంభించారు.

మహాసభలో శ్రీ అడ్సుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీ పుంటా కృష్ణమూర్తి, శ్రీ కె. రాజబాపయ్య, బి. పి. రావు, శ్రీ గంజి రామారావు ఎం. ఎల్. ఏ., శ్రీ ఎస్. సత్యనారాయణ ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. మహాసభలో ప్రవేశపెట్టిన తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

గుడివాడ తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి శ్రీ యు తు లు కూనాటి మద్రక్ (అధ్యక్షులు), తుమ్మల వెంకటేశ్వరరావు, కె. పరబ్రహ్మశాస్త్రిగార్లు (ఉపాధ్యక్షులు), దాసరి శామ్యూల్ (ప్రధాన కార్యదర్శి), గుత్తా వెంకటేశ్వరరావు, కె. కృష్ణమూర్తి (ఉపకార్యదర్శులు), మరొక 31 మందిగల నూతన కార్యవర్గము యేకగ్రీవంగా యెన్నుకొనబడింది.

వస్తు ప్రదర్శనములోను, వైజ్ఞానిక ప్రదర్శనలోను అర్హులైన వారికి బహుమతులు యివ్వబడినవి.

కొత్తపేట తాలూకాలో రోడ్ల దుస్థితి

పుల్లేటికుర్రు, ఏప్రిల్ 27

తూర్పు గోదావరి జిల్లా కోనసీమ మూడు తాలూకాలలో ఒకటయిన కొత్తపేట తాలూకా రోడ్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. ఈ తాలూకాకు ప్రధానమైన రహదార్లు మూడున్నాయి. బొబ్బర్లంకనుండి ముక్తేశ్వరం, నల్లజర్ల నుండి పసలపూడి వరకు రహదారి పూర్తిగా కాలువగట్టు అయినా కాలువ ప్రక్కగ్రామాలకు బస్సు వగైరా పోవడానికి ఇబ్బందిగా వేసే రహదారిలేదు దాదాపు మార్గమంతా రెండు బండ్లుతప్పుకొనుటకు దుర్భరంగావుండే యిరుకు దారి యిది. పై పెచ్చు రాజమండ్రినుండి తీసుకువచ్చే కంకర గుట్టలుగా రోడ్డు నహం పేరకు ఆక్రమించుకొని పేర్కబడిపుంటాయి.

ఇకపోతే మూడవమార్గం మామిడిపరంనుండి అవిడి పశవలేపులవద్ద పెద్దరోడ్డును కలిపే పంటకాలువ గట్టు. ఈ కాలువగట్టుపై కూడా రహదారి చాలా రద్దీగా వుంటుంది. త్రోవ పొడుగునా పంటకాలువకు పెట్టబడ్డ గట్టు, కాలువ వరపిడికి చాలాచోట్ల రోడ్డు కోయబడి వుంటుంది. గట్టు ఎత్తుగా లేకపోవడంవల్ల కొన్నిచోట్ల నీటిమట్టం ప్రవహిస్తూ వుంటుంది. ఇసుకపూడి సమీపంలో రోడ్డుపై దాదాపు అరమడుగునీరు ప్రవహిస్తూ వుంటుంది. గంటకొట్టి సరిగా పూడ్చనికారణంగా రాత్రులందు ప్రయాణించేవారు తీవ్రమైన ప్రమాదాలకు గురవుతున్న సందర్భాలుకూడా ఉన్నాయి. సమితి ఏర్పడినప్పటి నుండి ఈ రోడ్డునకూడా తరుచు జీపులు, చిన్న కార్లు ప్రయాణం చేస్తున్నాయి. ఈమధ్యకాలపు ప్రమాదాలు ప్రతి నిత్యమూ ఎదురయ్యే ఈ రహదారుల పరిస్థితిని చక్కజేయటం ప్రాముఖ్యమైన అధికారుల ముఖ్య కర్తవ్యం.

కొన్నిచోట్ల పని ప్రారంభించి మధ్యలో వదలివేసిన సందర్భాలు కూడా వున్నాయి. ముంగండ - ముంజవరపు కొట్టు రోడ్డు ఇందుకొక ఉదాహరణ. గాజుల గుంటకు ఎదురుగా గోరింకల కాల్వ వద్ద ఈ రోడ్డు విపరీతంగా కోతకు గురవుతూంది. కొన్ని యెకరాలభూమి కోతకు గురిగావా ఇసనాలుగయింది గతాలలో రోడ్డును చేరేలా కాలువ వహించుచూంది. కొంతకాలం క్రిందట హైవేస్ వారి ఆధ్వర్యంలో కాలువ ప్రవాహగతిని మార్చేందుకు వేరే ఒక చిన్న కాలువను త్రవ్వారు. కాని పూర్తికాకుండానే పనికట్టి పెట్టబడంవలన త్రవ్విన కాలువ పూడిపోయింది. ఇందుగురించి కొన్నివేల రూపాయలు మంజూరు కావడినట్లుకూడా తెలుస్తోంది. రోడ్లపరిస్థితి ఇలా పుండగా వంతెనలు సరేసరి.

(ఎ. పి.)

మేడేపల్లిలో గూండాల బీభత్సం

ఖమ్మం, ఏప్రిల్ 30

ఖమ్మం తాలూకా మేడేపల్లి గ్రామములో గత 5-6 మాసాలుగా 40-50మంది కాంగ్రెసు గూండాలు పోగై గ్రామంలోనూ, చుట్టుపట్ల గ్రామాల్లోనూ నానాబీభత్సం జరుపుతున్నారు. వారు జరిపే దౌర్జన్యాలను ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసు ఉద్యోగులకు తెలుపుతున్నప్పటికీ ఎలాంటిచర్య తీసుకొనలేదు.

పరితంగా వారిగూండాయిజం మకే పెచ్చరిల్లిపోయింది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా వీరి దౌర్జన్యకాండకు అంతులేకుండా వున్నది. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను, పానుభూతిపరులను దారికాచి కొట్టాలని ప్రయత్నిస్తున్నారు.

ఈ నెల 27 వ తేదీన ఆగ్రామ కాపు రస్తులు శ్రీ మందపల్లి జోగయ్య, పామినేని అచ్యుతయ్యగారలు కోర్టు పని పుండి ఖమ్మం వచ్చారు. వారు తిరిగి యింటికి వెళ్లే సమయంలో దారికాచి కొట్టాలని సిద్ధంగా వుంచారు. అయితే వారు ఆ రోజున ఖమ్మంలోనే వుండిపోయారు.

అందుకని వారు ఆ రాత్రి 9 గంటల సమయంలో కమ్యూనిస్టుపార్టీకి పానుభూతిపరులుగా వుంటున్న వారి యిండ్లపైన ఐది 60-70 సంవత్సరాల ముసలివారిని సహితం నిద్రలో వుండగా విపరీతంగా కొట్టారు. ఈ గూండాలు బరిసెలు, కర్రలు, గొడ్డళ్ళు ధరించి గ్రామమంతా తిరిగారు.

పోతునూక రామయ్య అనే 70 సంవత్సర వృద్ధుడు తన ఇంటిలో పడుకొని వుండగా ఈ గూండాలు అకస్మాత్తుగా దాడిచేసి, విపరీతంగా కొట్టారు. బరిసెపోటువల్ల రామయ్యగారి కనుగ్రుడ్డు రాలిపోయింది. తల పగిలింది. పళ్ళంతా రక్తమయం అయిపోయింది.

గునగంటి కనకయ్య అనే 60 సం॥ వృద్ధుని యింటికి వెళ్ళి అతన్ని కర్రలతోనూ, బరిసెలతోనూ చావమోదారు. ఇతను దాల ప్రమాదకర పరిస్థితిలో వున్నాడు. అలాగే పోతునూక వీరయ్య, బొడ్డు లక్ష్మీనర్సయ్య, బొల్లగాని వీరయ్య, జాలె నారాయణ, గునగంటి వీరయ్యగారల ఇండ్లపైన దాడిచేసి వారిని విపరీతంగా కొట్టారు. వారు ప్రమాదంలో వున్నారు.

జీడిమళ్ళ గోవయ్యగారి యింటి తలుపులు పగులగొట్టి ఇల్లంతా దోపిడీ చేశారు. గోవయ్యగారి భార్య మెడలో వున్న బంగారపు గొలుసును లాగుకొని పోయారు.

గ్రామంలో ఇలాంటి బీభత్సకాండ జరిగిన విషయం ఆ రోజు రాత్రి ఖమ్మంలో వున్న శ్రీ మందపల్లి జోగయ్యగారికి ప్రజలు తెలుపుపన్నారు. వెంటనే పోలీస్ సబిన్‌స్పెక్టరు, సర్కిల్ ఇన్‌స్పెక్టరుగార్లతో యీ విషయాన్ని వివరించిన వెంటనే సబిన్‌స్పెక్టరు, రిజర్వు పోలీసులు ఆ గ్రామము వెళ్ళారు. ప్రమాదకరంగా దెబ్బలు తగిలివున్న వారందరినీ పోలీసు వ్యాములో ఖమ్మం ఆస్పత్రిలో చేర్చారు. నిన్న సాయంత్రం తిరిగి పోలీసులు ఆ గ్రామం వెళ్ళి జరిగిన ఘటన గురించి పంచనామా జరుపుకొని వచ్చారు. ఇంతవరకు ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

విజయవాడలో హిందీ తరగతులు

విజయవాడ, ఏప్రిల్ 28

హిందీ ప్రచారసభ (హైద్రాబాద్) వారి ఆధ్వర్యమున విజయవాడలో మే నెల 4వ తేదీ నుండి ఉదయము, సాయంకాలము 5 గంటలు మొదలు 8 గంటల వరకు హిందీ క్లాసులు ప్రారంభింపబడునని హిందీని కేతన్ (పుష్పమ్ రోడు, విజయవాడ-2) జిల్లా ఆధ్యక్షులు శ్రీ శ్యామసుందరదేవ్ తెలియజేస్తున్నారు.

పనులు చూసుకొనుచు తీరుబాటుగాయున్న సమయాలలో హిందీనేర్చుకొనుటకు అనుకూలముగా నుండునటుల క్లాసులు ఏర్పాటు చేయబడినవి. శ్రీలను ప్రత్యేక తరగతులున్నవి. కాన హిందీ నేర్చుకొనువారు తప దరఖాస్తులను మే 4వ తేదీకి హిందీ నికేతన్ (పుష్పమ్ రోడ్) విజయవాడ-2 కు పంపవలెను.

కొండపల్లి

కృష్ణాజిల్లా కొండపల్లి మున్సిపల్ సర్వీసు (రిజిష్టర్) 1964 - 65 వార్షిక ఎన్నికలు జనాబ్ ఖ్వాజా అజీముద్దీన్ సాహెబ్ అధ్యక్షతను ఇటీవల జరిగాయి.

జనాబ్ సయ్యద్ పరీద్ సాహెబ్ అధ్యక్షులుగాను, జనాబ్ మొహమ్మద్ ఇబ్రహీం సాహెబ్ ఉపాధ్యక్షులుగాను, జనాబ్ షేక్ ఫరీద్ సాహెబ్ కార్యదర్శిగాను, అబ్దుల్ సలాం సాహెబ్ సంయుక్త కార్యదర్శిగాను జనాబ్ యాకూబ్‌ఖాన్ సాహెబ్ కోశాధికారిగాను, రహిమాన్ క్రిడన్, మొహమ్మద్ గఫూరుద్దీన్, మరియమ్ బాబీస్, అజీంఖాన్ సాహెబ్ కార్యవర్గసభ్యులుగా ఎన్నుకయ్యారు.

సైనికుల విషయంలో ప్రభుత్వ వాగ్దానాలు అమలుజరగని స్థితి

పుల్లేటికుర్రు, ఏప్రిల్ 27

నేపా, బంగాలాంద్ మున్నగు రంగాలలో పాల్గొని 1964 లో మరణించిన సైనికులు మాజీ సైనికులకు ప్రభుత్వం తాను వాగ్దానం చేసిన బంజర్లను పట్టాలిచ్చుట, చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుట, ఉద్యోగాలు ఇప్పించుట మున్నగు కార్యక్రమములు వాగ్దానాల మేరకే వున్నట్లు, ఆచరణలో కనపడనట్లు తెలుస్తూవున్నవి. రేడియోలోనూ, పత్రికలలోనూ ఎన్నో ప్రకటనలు వస్తున్నప్పటికీ, ప్రభుత్వ కార్యాలయాల్లో విపరీతమైన జాప్యం కనపడుతున్నారని, చివరకు ప్రభుత్వ ప్రకటనలుకూడా తెలియట్లు సహకారాన మిస్తున్నారని చెప్పుకుంటున్నారు. "ఆ విషయం ఏమిటి? దానికి తాలూకా ఆఫీసుకు రావలసిన పనేమిటి? సీపు మిలటరీ నుండి పారిపోయొచ్చావా?" అని తాలూకాఆఫీసుల్లో అవహేళన చేస్తూన్న సందర్భాలు కూడా వున్నవట. ప్రకటనపై ప్రకటన ప్రభుత్వం చేస్తున్నా తూర్పు గోదావరి జిల్లా మాజీసైనికులకు తాము సాయం చేసుకొనే బంజర్లకు పట్టా లివ్వడంగాని, చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థికంగా సహాయం చేసినట్లు గాని కనపడదు. ఈ సమస్యపై మాజీ సైనికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

(ఎ. పి.)

జాతీయ సమితి తీర్మానానికి ఆమోదం

బాపట్ల, ఏప్రిల్ 28

బాపట్ల బ్లాక్‌లో వెదుళ్ళపల్లి కొత్తపాలెం గ్రామ కమ్యూనిస్టుపార్టీ ఈనెల 27 న సమావేశమయింది. శ్రీ కోట అయ్యహెడ్డిగారి అధ్యక్షతన అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో విభేదాలను, భారత కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన విభేదాలను గురించి చర్చించారు. పార్టీ విచ్ఛిన్నకులపై జాతీయ సమితి తీసుకొన్న చర్యలను ఆమోదిస్తూ ఏకగ్రీవముగా తీర్మానించింది. ఈ సమావేశమునకు పార్టీ సభ్యులు పానుభూతి పరులు 30 మంది హాజరైనారు. పంచాయతీ ఎన్నికలను గురించి, అదనపు శిస్తునుగురించి, బంజర్ల పంపకమును గురించి చర్చించి ఏకగ్రీవముగా తీర్మానించింది.

ఆర్. ఎమ్. ఎస్. పనివారి సభ

విజయవాడ, ఏప్రిల్ 28

విజయవాడ ఆర్. ఎం. ఎస్. ఉద్యోగుల 9వ మహాసభ ఈ నెల 26 తేదీన ఇక్కడ జరిగింది. శ్రీ వై. ఎస్. నారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ కె. కె. బక్షి ఎం. ఎస్. సి., బి.పి.ఎస్. సభను ప్రారంభించారు. శ్రీ బి. టి. సింగ్ సభకు హాజరయ్యారు. శ్రీ జి. నాగలింగయ్యదేవర అధ్యక్షులుగా, శ్రీ ఎ. వెంకటరావు కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఒంగోలు ఎన్. టి. సి. మేనేజర్ల అక్రమాలు

ఒంగోలు, ఏప్రిల్ 29

ఒంగోలు నేషనల్ టూరాకో కంపెనీ లేబరు యూనియన్ కార్యదర్శి శ్రీ మిక్కిలి వెంకటసుబ్బయ్యగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:

ఒంగోలు నేషనల్‌టూరాకోకంపెనీమేనేజరు, అసిస్టెంటు మేనేజరుకలసి కార్మికులను వీలిడీసి, ఒకరిపై మరొకరికి ద్వేషాన్ని రెచ్చగొట్టి మేస్త్రీలపై గ్రేడర్సని గ్రేడర్సుపై మేస్త్రీలను రెచ్చగొట్టి కొట్లాటకు పురికొల్పుచున్నారు. మేనేజిమెంటు అవలంబించేదట్టం నృతిలేకపరుగులను కప్పిపుచ్చుకొనుటకు యిలాంటిదర్యాలు అవలంబిస్తున్నట్టు విదితమౌతున్నది.

ఈ సంవత్సరం ఫిబ్రవరి 7 వ తేదీన పని పారంభించి 15 వందల మందిని పనిలోకి తీసుకొని సుమారు 50 రోజులు మాత్రమే పని చూపించారు. తర్వాత అసలేదనేకారణం చేత అందరినీ పనిమండి అపినారు. కొన్నాళ్ళ తర్వాత ఏప్రిల్ 21 వ తేదీన మరలా పని ప్రారంభించి 830 మందిని పనిలోకి తీసుకొనుటకు నోటీసు వేసి ఆ విధముగా పని చేయిస్తూ మిగతావారికి పనిలేకుండా చేశారు. ఈ 830 మందిని సీనియారిటీ ప్రకారం తీసుకొని, అదనముగా మరికొంతమందిని సీనియారిటీకి భిన్నముగా, తమ అభిమానులను స్వయముగా పిలుపించుకొని పని చేయించుచున్నారు. కార్మికశాఖ అధికారులు వెంటనే వచ్చి సీనియారిటీకి న్యాయం చేకూర్చవలసినదిగా కోరుచున్నాము.

అనకాపల్లి శారదా గ్రంథాలయ వార్షికోత్సవం

అనకాపల్లి, ఏప్రిల్ 30

అనకాపల్లి శారదా గ్రంథాలయ 27 వ వార్షికోత్సవం స్థానిక లింగమూర్తి హాలులో ఏప్రిల్ 26 న సాయంకాలం ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి ఉపాధ్యక్షులు శ్రీ తల్లావఝల శివశంకరస్వామి అధ్యక్షతనజరిగింది.

కార్యదర్శి శ్రీ కోడుకొండ సుబ్బరాజువార్షిక నివేదికను చదివారు.

కవిత్వము, కవిత్వరీతులు, సహజకవిత్వము ప్రయోజనము, సంస్కృతాంధ్ర కావ్యములు గూర్చి అధ్యక్షులు వివరముగా ఉపన్యసించారు.

ప్రభుత్వ అనువాదకులు శ్రీ బోయి భీమన్న గారు వారి రచనలలోని "శ్రీరామ నవమి" "బొమ్మ", "పసోరదం", "వసంత రవళి" "రైలుప్రయాణము" గేయములు గానము చేశారు.

శ్రీ కొర్లపాటి శ్రీరామమూర్తిగారు మాట్లాడిన తర్వాత గ్రంథాలయోపాధ్యక్షులు శ్రీ గ్రంధి కన్నయ్యపంతులు వందన సమర్పణచేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని ఒక నదిలో లాంచి ఒకటి మునిగి 40 మందికి పైగా మృతి చెందారు.

విజయవాడ హోటల్ వర్కర్ల సమస్యలు

విజయవాడ, ఏప్రిల్ 30

విజయవాడ హోటల్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావుగారిలా ప్రకటిస్తున్నారు:

"విజయవాడ హోటల్‌వర్కర్స్ యూనియన్"ను స్థాపించుకుని, ఆ రోజు కార్మిక సంఘటిత పటుతో ఐక్యతత్వంతో కార్మికులు యూనియన్‌నుబలపరచుకొనుచున్నారు. నిత్యము యజమానులతో వస్తున్న సమస్యలను పరిష్కరించుకొంటున్నారు.

ఎంతో కాలమునుంచి అమలులోనున్న షాప్ యాక్టు ప్రకారం నెలవులుగాని, కనీస వేతనములుగాని, యిటీవలి కాలమువరకు యజమానులు అమలుజరపలేదు. పనిగంటలను చట్టమునకు మించి చేయించుకొంటున్నారేగాని ఓవర్‌టైము జీతం యిచ్చుటలేదు. వీటిని పొందుటకుగాను కార్మికులు గట్టి పోరాటము నడిపారు. ఎట్టకేలకు 8 గంటల డ్యూటీని అమలుజరుపు నిరాకరించలేని పరిస్థితి యజమానులకు ఏర్పడి అమలుజరిపారు. నెలవులనుకూడాలంగీకరించి అమలుజరుపుచున్నారు.

కాని గతంలోవలె 10 గంటల నుంచి 12 గంటలు పనిచేయించుకొనుట లేదు గనుకను, ఓవర్‌టైముఇవ్వవలసిన అవసరం ఏర్పడింది గనుకను, నెలవులు యివ్వక తప్పుట లేదు గనుకను కార్మికులు కష్టపడి పోరాడి సాధించుకున్న సౌకర్యములను యజమానులు తగ్గింప బూనుకున్నారు.

పరితంగా కార్మికులు సక్రమముగా పనులు నిర్వహించుటలేదని, లేని పోని ఆరోపణలతో చార్జిషీటు లిచ్చుట, సస్పెండు చేయుట, వుద్యోగములనుంచి తొలగించుట జరుగుతూనే వున్నది. అంతేగాక చట్టప్రకారముగ సౌకర్యములను కోరినచో హోటళ్ళను మూసివేస్తామని బెదరించటం సర్వసాధారణం. ఇటీవల వ్యాపారము హెచ్చుగా జరుగుటలేదని "హోటల్ కాస్మో" మూసివేశారు. పరితంగా 70 మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు. దీనిని ఆసరాగా తీసుకుని, ఈరోజు బొంబేస్టాలెంటుయజమాని, తనకూ నష్టము వస్తోంది గనుక హోటల్ మూసివేస్తానని కార్మికులందరికీ నోటీసు యిచ్చాడు, అదికూడ ఒక్కరోజు ముందుగా మాత్రమే.

యూనియన్‌లో సంబంధాలను తెంచుకుంటే హోటల్స్‌లో పనిపుంటుందని. లేకపోతే ఒక దానితరువాత మరొక హోటల్ యిదేవిధముగా మూసివేయబడుతుందని బెదిరించుచున్నారు.

పారిశ్రామిక వివాద చట్టములో తమ కనుకూలముగానున్న సెక్షన్‌లను అతి తెలివి తేటలతో యజమానులు వినియోగించుకుంటున్నారు. ఇందువల్ల హోటల్ కార్మికులు అనేక యిబ్బందులకు గురియగుచున్నారు. అంతే కాకుండా యజమానులు కార్మికుల కివ్వవలసిన సక్రమసహకారము విషయములో కూడా అనేక చిక్కులను పెడుతున్నారు. యజమానులు చెప్పిన విధముగ సక్రమ రావడం లేదని యజమాని చేయుటకు యూనియన్ సిద్ధపడినా కార్మికశాఖ అధికారులు కన్సిలియేషన్ కిచ్చపడుటలేదు.

"కనుక ప్రభుత్వం వెంటనే జోక్యము కల్పించుకుని కార్మికశాఖ ద్వారా యజమానుల చర్యలను అరికట్ట గోరుచున్నాము."

రాజమండ్రి రాజారావు ఆర్టు థియేటర్

రాజమండ్రి, ఏప్రిల్ 29

రాజమండ్రి డాక్టరు రాజారావు ఆర్టు థియేటర్సు కార్యవర్గ సభ్యులు ఇటీవల సమాజ వ్యవస్థాపకులు శ్రీ వీరక నూర్యనారాయణగారి అధ్యక్షతను సమావేశమై ప్రారంభదినోత్సవం మే 31 వ తేదీన విక్రమ హాలులో జరుపుటకు పై కార్యక్రమానికి ఆంధ్ర దేశంలోని ప్రముఖ కళాకారులను ఆహ్వానించుటకు తీర్మానించారు.

మునిసిపాలిటీ వారు ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణమునకు వెంటనే పూనుకొని, దానికి కళాతపస్వి శ్రీ రాజారావుగారి పేరు పెట్టారని, థియేటరు నిర్మాణములో ముందంజ వేసిన విజయవాడ శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం వారిని ప్రశంసిస్తూ మరొక తీర్మానం చేశారు.

సర్వాపురం మున్సిపల్ వర్కర్సు యూనియన్ సభ

సర్వాపురం, ఏప్రిల్ 28

పు॥గో॥ జిల్లా సర్వాపురంలో శ్రీ ఆళపు రంగరాజుగారి అధ్యక్షతను మున్సిపల్ వర్కర్సు యూనియన్ సర్వాపుర్య సమావేశం జరిగింది. యూనియన్ రిజిస్ట్రేషన్ గురించి నిబంధనావళి గురించి సభ్యులకు వివరించబడింది. నూతన కార్యవర్గమునకు శ్రీ ఆళపు గంగరాజు అధ్యక్షుడుగా, శ్రీ ఆసుల అప్పారావు కార్యదర్శిగా 11 మందితో ఎన్నుకోబడింది.

ఇటీవల పెంచిన అదనపు కరువుభత్యం అందరికీ పొందే అవకాశం కల్గించవలసిన ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించారు.

26-1-40 స్కేలును అమలు జరపాలని మరొక తీర్మానం చేశారు.

పు॥గో॥ జిల్లాకమ్యూనిస్టుసమితి శాఖాకార్యదర్శులసమావేశం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 30

పై సమావేశం మే 12, 13, తేదీలలో తాడేపల్లిగూడెంలో జరుగబోవునని కార్యదర్శి శ్రీ ఎం. పి. యస్. కుర్చీ తెలుపుచున్నారు.

శ్రీయుతులు చంద్రరాజేశ్వరరావు, సంపత అప్పారావు, హాజరవుతారు.

ఎజెండా: (1) జాతీయ కౌన్సిల్ రిపోర్టు (2) జిల్లాలో పార్టీ నిర్మాణం (3) యితర విషయాలు.

విజయవాడ, ఏప్రిల్ 29

నోటిలో నమిలి ఆనందపెట్టుకొని ఏమీ బాయిర్యం నోటిలో పెట్టుకొని పాడుచున్నారా అనేంతగా శ్రోతలకు ఆశ్చర్యం కొల్పిన శ్రీ సత్యన్నారాయణగారిని నిన్నరాత్రి సీతారాంపురం నేకాడీపాటలో, శ్రీ చెలగా మెకటన్నయ్యగారి ఆధ్వర్యాన సభకారికి సన్మానించారు. వారికి రజత పాత్ర బహూకరించబడింది.

సినిమా

మన ఫిలిమ్సు డివిజన్ కృషి

కేంద్ర సమాచార రేడియో మంత్రిత్వశాఖకు చెందిన ఫిలిమ్సు డివిజను 1965 మార్చిలో అంతకుముందు సంవత్సరంలో 170 ఫిల్మ్‌లను తయారు చేయనున్నది. అంటే సగటున రోజు విడిచి రోజు ఒక ఫిల్ము తయారు చేస్తుండన్నమాట. డాక్యుమెంటరీ చిత్రాలు, కార్టూను చిత్రాలు, ప్రబోధాత్మక, విద్యా విషయక చిత్రాలు, నీడను ఫిల్ముల పద్ధతిలో రెండు డాక్యుమెంటరీలు, వారం వారం తీసే వార్తాచిత్రాలు, విదేశాలలో ప్రదర్శనకు తయారుచేసే నెలవారి వార్తాచిత్రాలు, విదేశాలలో ప్రదర్శనకు తయారుచేసే నెలవారి వార్తాచిత్రాలు, అందులో వున్నాయి. ఈ శాఖ పెలివిజను ఫిల్ములను కూడ తయారు చేయనున్నది. ఈ శాఖ సాంస్కృతిక చిత్రాలనూ, ప్రబోధాత్మక, శిక్షణాత్మక చిత్రాలనూ, ప్రధాన విషయాలను వివరించేఫిల్ములను తయారుచేస్తుంది. ఎగుమతులు పెంపుదలకూ, వినోదయాత్రాభివృద్ధికీ తోడ్పడే చిత్రాలనూ, కార్టూనుచిత్రాలను కూడ తీస్తున్నది.

ఈ శాఖ 1963-64 వ సంవత్సరంలో 166 ఫిల్ముల్సు తీసింది. అందులో 65 డాక్యుమెంటరీ చిత్రాలు, 7 రంగుల డాక్యుమెంటరీలు, 52 వార్తా చిత్రాలు, 12 వార్తల కూర్పు చిత్రాలు. 1964 మార్చి 31 వ తేదీవరకూ 2048 చిత్రాలను తీసింది. అందులో 379 మామూలు డాక్యుమెంటరీచిత్రాలు, 134 రంగుల డాక్యుమెంటరీలు, 807 వార్తాచిత్రాలు, 202 వార్తల కూర్పు చిత్రాలు.

ఫిల్ము డివిజను ఇంగ్లీషులోనూ, పన్నెండు భారతీయ భాషలలోను చిత్రాలను తీసుకున్నది. అవి యిన్హి: హిందీ, ఉర్దూ, గుజరాతీ, మరాఠీ, బెంగాలీ, పంజాబీ, ఒరియా, అస్సామీస్, తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం. ఆ చిత్రాలు దేశంలోని 5000 సినిమాహాలులలో ప్రదర్శిస్తున్నారు.

గ్రామ ప్రాంతాలలో ప్రదర్శనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రచార ఫిల్మ్ ప్రదర్శనయూనిట్లకు ప్రతులు సప్లయిచేస్తున్నారు. ఎంచుకున్న కొన్ని ఫిల్ముల ఏడేళలలోని 80 భారత పరుత్వ కార్యాలయాలకు పంపుతున్నారు.

ఇన్ స్పెక్టర్

రామకృష్ణా పిలింస్‌వారు మే నెల మొదటి వారంలో అంజలీ నటించిన జూపిటర్‌వారి ఇన్‌స్పెక్టరు (తెలుగు) ఆంధ్రలో విడుదల చేయబోతున్నారు.

బి. ఎ. ఎస్. వారి 'మైరావణ'లో మైరావణుడుగా శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రి

మైరావణ

క్రొత్త నటీనటులతో, కథోచితమైన గొప్ప సెట్టింగులతో, క్రొత్త అభిరుచుల కనుగుణమైన వేష, భాషలతో అనేక పౌరాణిక, జానపద గాథలు పునర్నిర్మించబడుతున్నట్లే సుధూరు పాతిక సంవత్సరాల క్రితమే నిర్మాణమైన 'మైరావణ' చిత్రం తిరిగి యిప్పుడు నిర్మాణమైంది.

శమంతకమణిని దొంగిలించాడన్న అపవాదునుండి తప్పించుకొనుటకు దానిని వెదుకుతూ శ్రీకృష్ణుడు జాంబవంతుడు నివాసమున్న గుహలో ఆమణిని కనుగొంటాడు.

క్రొత్తమనిషిని చూడగానే జాంబవతి చేసిన కేకకు జాంబవంతుడు వచ్చి, మణిని తీసుకొనడమిష్టపడ్డ శ్రీకృష్ణునితో యుద్ధానికి తలపడ్డాడు, కాని జాంబవంతుడు ఓడిపోయి, శ్రీకృష్ణుని శ్రీరాముడుగా గుర్తించి కీర్తిస్తాడు. జాంబవతికూడా తనకు త్రేతాయుగంలో యిచ్చిన వరాన్ని ప్రస్తావిస్తుంది. అందుకు ఆశ్చర్యపడిన జాంబవంతునికి ఆమెతనపూర్వ గాథను వివరిస్తుంది.

నాగకన్యక చంద్రసేన (కృష్ణకుమారి) శ్రీరాముని వివాహమాడగోరి తపస్సు చేస్తుంది.

నిర్మాణం: బి. ఎ. ఎస్;
నిర్మాత, దర్శకుడు:
శ్రీ బి. ఏ. సుబ్బారావు
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
కథ, మాటలు, పద్యాలు: సదాశివబ్రహ్మం
పాటలు: సదాశివబ్రహ్మం, ఆరుద్ర
ఛాయ: పి. దత్తు
కళ: వాలి
నృత్యం: చిన్ని, సంపత్
నేపథ్యగానం: ఘంటసాల, సుశీల, శ్రీనివాస్, జానకి, బాలమురళీకృష్ణ, మాధవపెద్ది, రమణాతపాణిగ్రాహి
విడుదల: శ్రీ పిలిమ్సు
నటీనటులు: కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల, ధూళిపాళ సీతారామశాస్త్రి, రేలంగి, గిరిజ, శారద, రమణారెడ్డి, మిక్కిలినేని, శోభన్‌బాబు, ఎ. వి. సుబ్బారావు (జా) లంక సత్యం, సబిత, అన్నపూర్ణ, వాణిశ్రీ, పుష్పవల్లి మొదలగువారు.

ఆమెను మోహించిన మైరావణుడు (ధూళిపాళ) ఉపాయంతో ఆమెను చెరపట్టి తన రాజ్యమైన పాతాళంకలోనిర్బంధిస్తాడు.

అప్పటికి భూలోకంలో శ్రీరాముని (కాంతారావు)కి రావణునికి యుద్ధం జరుగుతున్నది. శ్రీరాముని చేతి నికనష్టాలుపొ

రేడియో

సోమవారం, మే 4

ఈ 1886 వైశాఖ 14

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 చంద్రశేఖరాష్టకం; 6-55 శివపాలవరి; 7-00 తె. వా: 7-15 భక్తిపాటలు: 7-30 దీక్షితర్ కృతులు: 8-00 ఆం. వా: 8-15 బృందగానం: 8-30 వీణ: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే: 1-00 వీణ: 1-30 యుగళగీతాలు: 1-40 హాం. వా: 1-50 తె. వా: 2-00 హై. వి. కలె: 2-10 ఉ. వా: 2-20 హై. వి. వలె: 2-30 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 విజయవిలాసం: 7-00 తె. వా: 7-15 క్యాప్టివిన్: 7-30 హై. వి. వలె: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 వీణ: 9-45 మ. రిలే: 10-00 వి. రిలే: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 చంద్రశేఖరాష్టకం; 6-55 శివపాలవరి; 7-00 తె. వా: 7-15 భక్తిపాటలు: 7-30 దీక్షితర్ కృతులు: 8-00 ఆం. వా: 8-15 బృందగానం: 8-30 వీణ: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే: 1-00 వీణ: 1-30 యుగళగీతాలు: 1-40 హాం. వా: 1-50 తె. వా: 2-00 హై. వి. కలె: 2-10 ఉ. వా: 2-20 హై. వి. వలె: 2-30 సమాప్తి.

6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 విజయవిలాసం: 7-00 తె. వా: 7-15 క్యాప్టివిన్: 7-30 హై. వి. వలె: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఉ. వా: 9-30 వీణ: 9-45 మ. రిలే: 10-00 వి. రిలే: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 ఆం. వా: 6-45 మంగళగానం: 7-00 తె. వా: 7-15 వాద్యగోష్ఠి: 7-30 మ. ఎ. వలె: 8-00 ఆం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్యిలకు: 12-30 సమాప్తి.

1-00 కదంబం: 1-30 ఆం. వా: 1-40 గీతసంజరి: 1-50 తె. వా: 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం. వా: 6-05 మ. ఎ. వలె: 6-20 వాతావరణసూచన. స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు: (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 ఎమ్. బాల సరస్వతి: 7-00 తె. వా: 7-15 సంగీతమాల: 7-30 తాళవాద్యకచేరి: 7-50 సమయ తపాల్ పెట్టె: 8-00 శ్రోతలు కోరిన పాటలు: 8-30 ఎమ్. బాలసరస్వతి: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-30 వీరభారతి (నాటిక): రచన: జి. గోపాలరావు: 9-45 రసపులు: 10-00 భక్తిరంజని: 10-30 ఆం. వా: 10-35 సమాప్తి - జనగణమన.

అశానందర్జి, కిశోర్‌కుమార్. క్యాపు, రహమాన్. మంజు, మహమూద్. లలిత పవర్‌లు నటిస్తున్న ఆశా ఆర్ట్ ప్రొడక్షన్సు వారి 'వాల్మీకి' చిత్రంలో ఇటీవల బొంబాయి సమీపంలోని షోలాపూర్‌లో చిత్రీకరించారు. నిర్మాత: హుదాబాబారీ. దర్శకత్వం: రాజ్ ఖోస్లా: పాటలు: షకీల్‌బదయూని. సంగీతం: ఎస్. డి. బర్మన్.

* * *

ఆశాదేవీ, మనోజ్‌కుమార్‌ముఖ్యపాత్రలు ధరిస్తున్న జె. పి. ప్రొడక్షన్సువారి 'దోబదనోళ్' ఇటీవల మరికొన్ని దృశ్యాలను చిత్రీకరించారు. నిర్మాత: హుదాబాబారీ. దర్శకత్వం: రాజ్ ఖోస్లా: పాటలు: షకీల్‌బదయూని. సంగీతం: వి. ఎస్. రెడ్డి.

బుటా చేనేత పరిశ్రమ సాధకబాధకాలు; కొన్ని అభివృద్ధి సూచనలు

చేనేతవారు "వీరలు, దోపతులు కేటాయించమని, నూలు ధరలు తగ్గించమని ప్రభుత్వాన్ని చేనేత బట్టను కొనుగోలు (స్టేట్ (పేడ్) యిట్టి కేంద్ర నిధానాలలో విక్రయించాలని నిర్బంధించారు.

2. ఆ నిధానాలలోనే ఆంధ్ర ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలోగల ప్రత్యేక చేనేత సమస్యలపట్ల గూడా ప్రాంతీయ సంహాలు శ్రద్ధవహించాలి. నూలు, జరీ, రంగు, శిక్షణ, జరీ, బుటా, షన్నరకం, ముతకరకం, రంగు మార్కెట్, దూరపు మార్కెట్, విదేశీమార్కెట్ ఈ రకముగా వివిధ స్వభావములగల సమస్యలు వివిధ ప్రాంతములలో వుంటవి. వాటి పరిష్కారానికి ఆప్రాంతీయ సంహాలే పూనుకోవాలి.

3. ఆంధ్రలో పన్నుబుటా చీరలు నేసే మగ్గాలు ముఖ్యంగా కూచ్చుగోదావరి జిల్లా, పిఠాపురం తాలూకాలో ఉప్పాడ, కొత్తపల్లి, మూలపేట, ఆమీన్‌బాదా నాల్గు గ్రామాల్లో వున్నవి. ఈ బుటా పరిశ్రమ దాదాపు కాలములో చుట్టుప్రక్కల కొన్ని గ్రామాలకుకూడ వ్యాపించింది. ఇప్పుడు బహుశా ఈ పరిశ్రమలో 2000 మగ్గాలు వుంటవి. పాలీనా వీటి పుత్పత్తికి సమారు నాల్గవవంతు సహకార సంహాలలో జరుగుచూచి. మిగతా మూడు వంతులు మాష్టరువీవర్లక్రింద జరుగుచూచి. అన్నిమగ్గాలు సహకార సంహాలలోకి తీసుకోవడానికి తగిన వనర్లు ప్రభుత్వం వేగంగా కల్పించడం లేదు.

4. సహకార సంహాలలోని సమస్యలు చర్చించడం ఈ వ్యాసం వుద్దేశ్యం కాదు. వాటిపై మరొక వ్యాసాన్ని తా కమిటీయే ముందు ఘంటు ప్రాయవచ్చు. మాష్టరు వీవరు రంగములో నున్న పరిశ్రమయొక్క సాధక బాధకాలు చర్చించడమే దీని సంకల్పం.

మారుతున్న ఫేషనులు

5. ఈ బుటా పరిశ్రమ యిప్పుడు క్లిష్ట దశలో వున్నది. నూలుధరలు కిట్టుబాటుకానంత దారుణంగా పెరిగిపోయినవి. కాని నూళ్ళ ధరలు అఖిలభారత సమస్య. ఇటీవల అనేక పట్టణాలలో మన స్థానాన్ని నేలం. కోయంబత్తూర్ బుటా చీరలు ఆక్రమించేయి. అది మనకు గడ్డుసమస్య. అంతేగాక మనకు అన్నిటికన్న పెద్దదైన కలకత్తా మార్కెటులో బుటాచీరలపైనే మోజు తగ్గిపోయింది. పెనక ఆక్కడ పాడుకు ఎంతఅమ్మే వారమో దానిలో పదవ వంతు కూడ ప్రస్తుతం అమ్మలేక పోతున్నాము. తరువాత ఢిల్లీ, బొంబాయి, మద్రాసు మొదలైన మహా పట్టణాలలో ధనవంతులకు ఏర్పడిన ఫేషన్ మార్కెట్‌లో మనకు గౌరవ స్థానం ముగేది. ఇప్పుడు సరిపోయింది. ఒక ప్పుడు పిలోన్ పగ్గాలు లేకు ఎగుమతు లుండేవి ఇప్పుడు లేవు. మొత్తం మీద మన పరిస్థితి తగ్గుముఖం పడుతున్నది.

6. ఉత్పత్తికి మించిన గిరాకీ వుంటే పరిశ్రమలో సమస్యలు తీవ్రంగా ఉంటవు. గిరాకీ తగ్గి ఉత్పత్తుడు మూలగిపోతున్నప్పుడు అన్నీ సమస్యలే. ఉత్పత్తి కళాలలోను, ఉత్పత్తివిధానంలోను, పనిముట్లలోను, పనిధారికి వ్యాపారులకు మధ్య గల సంబంధంలోను, వర్తక వర్తనలోను, క్రొత్త పరిస్థితులకు అనుకూలంగా పాతపద్ధతులు మార్చుకోవడ మెలాగ? ఇలాంటి సమస్యలు నేసేవారు, నేయించేవారు, సొసైటీలలోను చర్చించుకోవడం అందరి ప్రజలకు దెరువుకు అవసరమే.

నేయించే షాహుకార్లు

7. ఈ ప్రాంతంలో సుమారు 35-40 లక్షల రూపాయల పరుకు పాలీనా తయారవుతున్నది. ఇదంతా సొసైటీలే భరించే పరిస్థితి యింతలో రాదు. కనుక యింకా చాలాకాలం షాహుకార్ల రంగం అనేది ఉంటుంది.

8. నేసేవారికిన్నీ, నేయించేవారికిన్నీ మధ్య మజూరీల విషయంలో దేరాలు, పోరాటాలు సాగుతూనేవుంటాయి. రెండువర్గాలుగావున్నంత కాలం తప్పవు. కాని పరిశ్రమను విలబెట్టుకోవడానికి, వికసింప చేసు కోవడానికి ఉమ్మడి సమస్యలపై ఐకమత్యముతో ఉపాయాల సంహారం కృషిచేయకోవాలి. ఒకే రూపాయికి ఒకవైపు బొమ్మ, ఒకవైపు లారెపె లాగున - ఒకవైపు పోరాటం ఒకవైపు ఐకమత్యం - ద్విముఖసంబంధం వీరిరువురి మధ్య తప్పనిసరి.

9. ఇటీవల సొసైటీలకు వలె కొంత వరకైనా మాష్టరు వీవరు సంహాలకుకూడా వీరింగు రేట్లకు నూలుకంగు సప్లయిచేసే పథకం ప్రభుత్వం పెట్టింది. ఆ నేత ప్రాంతాల్లో మాష్టరువీవరు సంహాలు ఆ పథకాన్ని అమలు జరిపించుకొంటున్నారు. కాని మన మాష్టరువీవర్లు ఈ విషయంలో చొరవ జడ్డారు. ఇప్పుడైనా వెంటనే మాష్టరు వీవర్ల సంహాన్ని నాన్ క్రెడింగు కంపెనీల పట్టు క్రింద రిజిష్టరుచేయించుకుని అవసరంయొక్క ప్రయోజనాన్ని పొందాలి.

మండే నూలుధరలు

10. మద్రాసు రాష్ట్రంలోని మాష్టరు వీవరు సంహాలకు నెలవారీ కావలసిన నూలులో పగంవరకు సీలింగు రేట్లకు ఈ పథకం ప్రకారం సప్లయి అవుతున్నవట. కాని ఆంధ్రలోని సంహాలకు అంత మేరకు సప్లయి కావటంలేదు. దీనివల్ల ఆంధ్రప్రభుత్వములోని చేనేత పరిపాలనాధికారుల యొక్క అసమర్థతను విమర్శిస్తూ కూచ్చుంటే రాదు. ఆంధ్రలో మాష్టరు వీవరు సంహాలన్నీ కలిసి ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం వద్దకు, బొంబాయిలోని టెక్స్‌టైల్ కమిషనరు వద్దకు రాయదగిన విజ్ఞాప్తి శేవాలి. పట్టుబట్టలతో పనిచేసే మద్రాసులోవలె ఇక్కడ కూడా మాష్టరు వీవరు సంహాలు సీలింగు రేట్లకు నూలు, రంగులు ధారాళంగా సంపాదించారు.

11. ఆంధ్రవడేలో యిప్పుడు క్రొత్తగా స్థాపించబడుతు 18 నూలు మిల్లులకు లైసెన్సులు ఇవ్వబడినవి. ఇందులో సగమైన 120 నంబరు పరకు సన్ననూలు తయారు చేసేవిగా ఉంటాయని అందోళన చేయాలి. దూరాపున్న కోయంబత్తూరుమిత సన్నసూలుకు ఆధారపడి లేకుండా చేయటమే నేటి సమస్య.

బడుల దగ్గరకోసే మిల్లులుంటే వ్యాపారానికి ఒక సదుపాయంగదా?

మద్రాసు ప్రభుత్వపు చొరవ

12. మద్రాసు వీవర్లకు అప్పులివ్వడానికి ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషను మద్రాసు ప్రభుత్వం రిజిష్టరు చేసింది. అంతేగాక నూలు కొని అమ్మేటికు వ్యాపార సహకార సంఘం మాష్టరు వీవర్లు తమలో తాము పెట్టుకుంటామని మద్రాసు రాష్ట్రంలో ప్రయత్నిస్తున్నారు. ఇలాంటివాటికోసం ఆంధ్రలోని మాష్టరు వీవరు సంహాలు కూడ గట్టిగా కృషిచెయ్యాలి.

13. ఇక్కడ బుటా వ్యాపారంలో నూలుకు, రంగులకు, సుజూకీలకు రెడీ నగదు పెట్టుబడి పెట్టక తప్పదు లేదు. కాని తయారైన బట్ట హత్తరం తప్పనిసరిగా అమ్మవలసి వస్తున్నది. దీనివల్ల తక్కువ వ్యాపారానికి కూడ ఎక్కువ డబ్బు కావాలి. ఈ వ్యాపారానికి ఈ గుణం ప్రకృతి ధర్మం అయిపోయింది. ఒక వైపున ఈ చిక్కు ఉండగా మరొక వైపున యింకో చిక్కు దాపిస్తున్నది. తక్కువ డబ్బు పున్నా, ఎక్కువ వ్యాపారం చెయ్యడం పుడుపలక్షణమని ధాంపంచికి నమ్మకం, అందువల్ల ఒక శిక్షణ లేకుండా - సమతూకం చూడుకోకుండా వ్యాపారాలు చేసేస్తున్నారు. ఈ రెండు కారణాలవల్ల ఎంత హెచ్చు వడ్డీకైనా అప్పు తెచ్చి మితిని మించిపోవడం - వ్యాపార ఎర్పాటై పోయింది. ఇటు రోజువారీ వడ్డీల పత్తిడి, అటు రోజు పెరుగుతున్న స్టాకు విరుదల తాపత్రయం ఈ రెంటి మధ్య అతకత్తెరలో పోకచెక్కలాగ బాధపడ వలసి వస్తున్నది. ఈ భారంవల్ల పట్టణ వ్యాపారస్థుల అన్యాయమైన వరకు లన్నింటికి లొంగిపోవలసి వస్తున్నది. వారు సడుకును అమ్మకిచ్చి పొమ్మంటారు, తమ యిష్టం వచ్చిన నప్పుడు వసూలు యిస్తారు. రూపాయ యిచ్చేప్పుడు ఏదో వంకను కొన్ని కోతలు కోసి దిగొక్కాంటు చేస్తారు. ఇంకా అమ్మని సడుకులుంటే వాపసు యిస్తారు. వారి రాజ్యంలో వారి పాదక్రింద ఈ అమ్మేవాడు బ్రతకాలి.

ఉప్పాడ ప్రాంతీయ చేనేత కమిటీ

ఎవరైనా ఒకరిద్దరు కడుకుగా వ్యాపారం చేయగలుగు తున్నారేమో గాని చాలా మంది వ్యాపారం ఈ అవస్థలో కొట్టిపోతే గాని అన్నింటికి గాని గురి అవుతున్నది. మన మాష్టరు వీవరు మోసా దెరుగకుండ పెద్ద వ్యాపారం చెయ్యడం పుడుపదర్యం అనుకుని ఈ అన్నిటికి తలవంచుతున్నారు. నిలబడ డానికి తగినంత కసీసలాభంతో నడిచే వ్యాపారమైతేనే నేయించేవారికి. నేసేవారికి ఒక ఆసరాగా వుంటుంది. ఆర్థిక ఒడుదుడుకులు అంతగా లేకుండా సమతూకంమీద నడిచే వ్యాపారస్తుడు మార్కెట్టులో ధర నిలువుకోగలడు. లాభపాట క్రొత్తపద్ధతులు కాపీగా ఆలోచించి సృష్టించుకోగలడు. వ్యాపార సమర్థతను నిబ్బుకోగలడు.

బుటా పరిశ్రమ సమస్యలు

14. వ్యాపారంలో కొన్నిరోజులు చుట్టుకునావుంటే, కొన్నిరోజులు మాంద్యముగా ఉండడం సహజమే. కాని ఇప్పుడు బుటా వ్యాపారానికి దాపరించినది అట్టి రివాజుమాంద్యముగాదు. దీని భవిష్యత్తు గురించే ఇప్పుడు సందేహం వచ్చినది, పెద్ద మార్కెట్టునుండి మనలను తరిమి నేలం. కోయంబత్తూర్ అక్రమించుకున్నాయి. వాటిని త్రోసివేసి మన స్థానాన్ని మనం మరల సంపాదించడం తేలికైన పనికాదు. బెంగాలీ స్త్రీలలో మారిన రుచులకు అనుగుణంగా, మన చీరల రూపు రేఖలు మార్చి, కలకత్తాలో పోగొట్టుకున్న మార్కెట్టు తిరిగి సంపాయించడమూ సులభమైన పనికాదు. మరల పుత్పత్తికి మించిన గిరాకీని దేశంలో సంపాదించడం సుసాధ్యమైన పనికాదు. ఒక క్రొత్త ఆకర్షణతో డిజైన్ ప్రవేశపెట్టడానికి, దానికోసం నూళ్ళు, పనిముట్లు, పద్ధతులు మార్చడానికి నేలం ప్రాంతాన నేయించేవారిలోను నేసేవారిలోను ఉన్నంత చొరవ, పాకచక్యము, వ్యవహారదక్షత యిక్కడ నేయించేవారు నేసేవారుగూడా అలవర్చుకోవాలి. ఇదీ సులభమైన పనిగాదు.

15. చేనేత పరిశ్రమలో యిప్పుడు ముతకరకాల వాడకంకన్నా సన్నరకాల వాడకం పెరుగుతూవుంది. 1957 వ సంవత్సరంకంటే 1963 లో 40 నెంబరు నూలు 37% మాత్రమే పుత్పత్తి పెరిగింది. కాని అదేకాలంలో 80 నెంబరు నూలు పుత్పత్తి 116% పెరిగింది. ఇంత పెరిగినా ఇంకా చాలక సన్నరకాలలో బ్లాక్‌మార్కెట్ ధర ఎక్కువగానున్నది. సన్న బట్టకు దేశంలో గిరాకీ పెరిగినందుకు మన సన్న బుటాచీరలవ్యాపారంఇదివరకుకన్నలాగా లాభించాలి. కానిపరిస్థితులున్నదీ! ప్రత్యేకంగా మన బుటా చీరలకే గిరాకీ ఎందుకు తగ్గాలి? ఈ కీలకాన్ని కనిపెట్టి పరిష్కరించుకోవడంనేనేవారికి నేయించేవారికి తక్షణ కర్తవ్యం.

16. బుటా చీరల మార్కెట్‌లో 5 భాగాలు వున్నాయి. (1) పత్రెలో (2) చిన్న పట్టణాల్లో (3) పెద్ద పట్టణాలలో (4) విలాసవస్త్రాలలో (5) విదేశాలలో ముతకరకాలమార్కెట్ విభజన మరొక విధముగా వుంటుంది. రకాలు సృష్టించడంలో ఒక త్రోవత్రొక్కిన తయారవ్వడం కాలం వ్యాపారం ఆత్రోవను పోకుండా చిక్కులు రాకుండానికి కారణం స్త్రీల వ్యామోహంలో తరచు మార్పులు రావడమే. 20 ఏళ్ళ క్రిందటి పరకు కొత్తంచు చీరలు నేసే ఇదుగు పొదుగు జిల్లాలలోను, వంతలలోను అమ్మేస్తే సరిపోయేది. యిప్పుడా ఉత్పత్తులు లేవు. ఆ వ్యాపారపద్ధతులు లేవు. ధాకా పట్టణం పాకిస్తానులోకి పోయిన తరువాత శేషించిన ఇండియాలోకి బుటాచీరల డిగుమతి తగ్గింది. ఇండియా అంతకి మొదట మనమే పూర్తవ తీసుకుని నూలులో బుటాచీరలు తయారు చేసి ధాకా స్థానాన్ని ఆక్రమించు తున్నాము, కాని అవి మహాపట్టణాలలోనే చిరిగిన పోతవి. ఆ పట్టణాలలో ఫేషనులు ఇటీవల మరీ వేగంగా మారుతున్నవి. ఆ వేగాన్ని మనం అందుకోవడం నేటి సమస్య.

17. మన్న పట్టణాలలోను, పల్లెల్లోనుకూడ ఇటీవల ఫేషన్స్ పెల్లుమెల్లగా మారుతున్నవి. అందువల్లనే అక్కడకూడ మనం కొద్ది కొద్దిగా బుటాచీరలు అమ్మగలుగు చున్నాం. కాని పెద్ద పట్టణాలలో పోగొట్టుకున్న స్థంత మార్కెట్టు ఇక్కడ మనకు లభించదు. చిన్నపట్టణాలలో కూడ మార్కెటు పరిశోధనచేసి అమ్మకాలు పెంచుకోవచ్చును. కాని ఆ పరిశోధన ప్రస్తుత వుద్దేశ్యం కాదు.

18. పెద్ద పట్టణాలలో మధ్యతరగతి మార్కెట్టు, విలాస మార్కెటు - రెండూ బ్రిటిష్ ప్రభుత్వం క్రింద పనచేశం వున్న పుటినుండి ఉంటూనే ఉన్నవి. కాని ఆరోజులలో అక్కడ ఉన్నతోద్యోగులు కొద్దిపాటి మాత్రమే ఉండేవారు. పరిశ్రమలు కూడ అంతంత మాత్రమే ఉండేవి. పెద్ద ఆదాయపదులు సంఖ్య యిప్పటికన్న ఈ క్కువగా ఉండేది. కనుక అప్పటి పేషను, మార్కెటు చిన్నది. కాని ఇప్పుడు ఆ మార్కెటు పెద్దదైంది. ఎన్నెన్నో క్రొత్త డిపార్టు మెంటులు, క్రొత్త పరిశ్రమలు ప్రభుత్వం పెట్టింది. ప్రయివేటు పరిశ్రమలు, వాణిజ్యము కూడా పెరిగేయి. పెద్ద ఆదాయపదుల జనసంఖ్య కొంత పెరిగింది. ఒక్కొక్కరి ఆదాయ అంతస్థులుకూడా పెరిగేయి. మహా పట్టణాలలో వీరిది విలాసమార్కెట్. అక్కడ రెండవది మధ్యతరగతి మార్కెట్. ఇదికూడా పెద్దదైంది. ఈ రెంటిలోను, 1500 మగ్గాలకు సరిపడగా పనం మార్కెటన్ను సంపాదించుకుంటే సమస్య పరిష్కారానికి తోడ్పడుతుంది.

19. విదేశీ ఎగుమతులు బుటాచీరలు యివివరకు సిలోన్‌కు, బర్మాకు, మలయాకు, దక్షిణాఫ్రికాకు, కొద్దిగా పాకిస్తాన్‌కు జరుగుతూండేవి. ఇటీవల సిలోన్ తప్ప మిగతా చోట్లకు ఈ ఎగుమతులు ఆగిపోయేయి. ఈమధ్య సిలోన్ వేరంకూడ పడిపోయింది. కాని మరల క్రిందటినెలలో బట్టల ఖరీదుకు సిలోన్ బృందం ఒకటి ఇండియాలో దిగింది. సిలోన్‌లో ప్రభుత్వసంస్థయే వస్త్రాల లోకు వ్యాపారం చేస్తూంది. వారే యిప్పుడు ఇండియాలో తిరుగుతున్నారు. అక్కడి ప్రభుత్వరూల్సు ప్రకారం పలానారకం, పలానరదలో ఉంటేనే దిగుమతి చేసుకుంటారు. వాటి కనుగుణంగా మనం వారితో వ్యాపారసంబంధాలు పెట్టుకోవాలి.

20. సెం. 80, 100, 120 డు చేనేత రాయలు విదేశీ ఎగుమతులలోపం యీమధ్య కావలసివచ్చింది. కాని సకారంలో వస్త్రాలు కావలసివచ్చింది. ఆప్రకారం పద్దేశాద్యులు. అనేకాకు ద్వీపంగు వర్జింగులు గుంటూరు జిల్లాపోతున్నవి. దుప్పట్లు, తువ్వాళ్ళు కేరళవి. ఉత్తరప్రదేశ్‌వి కొన్ని దేశాలకు పోతున్నవి. కాశీనుండి శిల్కులు పోతున్నవి. సన్నబుటా కర్ణాను గుర్తుల అద్దాల తలుపుల మీదకు గిరాకీ కొద్దిగా విదేశాలలో ఉన్నదట. ప్రయత్నించి బాగ్స్ పెంటుకోతగ్గవుకట. సుమారు 80 దేశములలో మన ప్రభుత్వం వర్తక ఒడంబడికలు చేసుకొని వాటిలో చేనేతకు అవకాశం కల్పించేరు. పాలీనా 50 కోట్ల రూ॥ పరకు ఎగుమతు లవుతాయని అంచనా వేసుకున్నారు. కాని 10 కోట్లకు మించడంలేదు. ఈ విషయంలో మన పెద్ద వ్యాపారస్తులుగాని పెద్ద సాపైటీలుగాని వట్టింపుకోకపోవడం దురదృష్టకరం. కేవలం ప్రభుత్వోద్యోగులు మాత్రమే అదికారుల పద్ధతిలో పని చేస్తే 10 కోట్ల స్థాయికి చేరి అక్కడ ఆగిపోయింది.

21. మన చేనేతబట్టకు కొన్ని దేశాలలోని సంప్రదాయ మార్కెట్లు నష్టగిల్లి పోతున్నాయి; మరికొన్ని క్రొత్త దేశాలలో నూతన మార్కెట్లు దొరుకుతున్నాయి. ఈ విషయాలు వివరంగా వీరయత్నంగాని, మాష్టరువీవరుకుగాని తెలియవు. అందుచేత "చేనేతబట్టల విదేశీ ఎగుమతుల సంస్థ" పేరా దాన్ని ప్రభుత్వం స్థాపించింది. అది తనకు తానుగా ఇండియాలో కొని పైకి ఎగుమతి చేస్తుంది. అంతేగాక ఎవరైనా స్వంతముగా ఎగుమతి వ్యాపారంలో ప్రవేశించితే వారి కనేక విధములుగా సహాయము చేస్తుంది. విదేశ ఎగుమతులకు రిబేటు వుంది.

22. ఈ ఎగుమతుల వస్త్ర పెట్టడానికి మరికొన్ని కారణా లున్నాయి. మనది పెనక బడ్డ పరిశ్రమ-ఇందులో పుత్పత్తుల నిర్మాణం, విదేశీ ఎగుమతులకు అనుకూలంగా లేవు. ఆ లోపాలు సామాన్య చేనేత వర్తకులు తీర్చలేరు. ఖరీగా నమూనాలు, సకలానికి సప్లయి చేయడం, సడుకంతా ఒకే ఉన్నత నాణ్యప్రమాణంలో వుంచడం విదేశీ రుచుల కనుగుణంగా రకాలు అవసరమైతే పనిముట్లు మార్చడం, వస్త్ర ప్రదర్శనాలు ప్రపంచంలో ఏ దేశంలో జరిగిన మన విక్షణులు హాజరు కావడం ఇట్టి బాధ్యతలు నిర్వర్తించడానికి సంస్థ యేర్పడింది. తీనితో సంబంధం పెట్టుకోడం మన వర్తకులకు, సొసైటీలకు ప్రయోజనకరం.

రకముల మార్పు

23. సన్న బుటా నేత అనే మూలమును మార్చకుండా, దానినుండే క్రొత్త ఖాళీపనులు సృష్టించడానికి గట్టి కృషి చేయాలి. కాని పెద్ద మార్పులు తేస్తే కొద్దిమందైన పనిగాడి వచ్చే రోజు అంత దగ్గరలోలేదు. ఈ రోగా ఈ 2,000 మగ్గాలు సామాన్య బుటా రంగులోనే ఉంటూ, పనులు నిల్చిపోకూడా, మజూరులు తగ్గిపోకూ ఉండకుండ మరివిధికాలు, కనుక కొన్ని సూక్ష్మమైన ఇతర రకాలకు మళ్ళారి. ఇది నేసేవారికి, నేయించేవారికి కూడా మంచిది. చేనేతలో 54 ఇంచెల వస్త్రాలు వస్త్ర ధోవతులకు లియ్యకు క్రొత్తగా గిరాకీ పెరుగుతూ వున్నది. బుటాలో కంటె మజూరీగావి. లాభంగాని తగ్గించుకోకుండా లేకుండా చెలామణి కాగలవు. అని విస్తారంగా మిల్లుల్లో తయారు కావడ్కాన్ప్రమత్వం వల్లగాని, యంత్రత్రాగాని కొన్ని ప్రతిబంధకాలు ఏర్పడినవట. వస్త్రాల మార్పుకు, నేతలు మార్పుకు గతంలో అనేకసార్లు మరం మరం చేయడం జరిగేయి. ఇప్పుడు మరల మార్పుకు అసాధ్యమేమీకాదు. పనిముట్లు మార్పుకు విషయంలో నేయించేవారు సహాయము చేయకపోతే - నేసేవారు సహకరించడం - ఇదిఉమ్మడి బాధ్యత, ఈ విధంగా కొన్ని మగ్గాలు మారితే బుటా సంఖ్యకు కొంత తగ్గుతుంది.

24. ఇప్పుడు అట్టి శిల్కు ఏనుగుమీద నూళ్ళుచేసే నేసే రకం లాభసాటిగా చలామణి అవుతున్నది. దాని గిరాకీ పెరిగింది. దీనిలాభం దక్షిణాదివారు హెచ్చుగా పొందుతున్నారు. రెట్టుగు మూడురెట్లు బ్లాక్‌మార్కెట్ ధర ఇచ్చి ఆంధ్రలో అట్టి శిల్కునూలు కొని పట్టుకు పోతున్నారు. ఆంధ్రలోని చేనేత వర్తకులు ఈ విషయంలో పెనకబడడం ఆంధ్ర చేనేత పరిజ్ఞానికానికే దురదృష్టం.

25. పూర్వం ఒకదశలో ఈ ప్రాంతం అంతా నూలు విడిచిపెట్టి శిల్కుమగ్గాలు అయిపోయేయి. కాని తరువాత నూలులోకి మరలిపోయినాము. యిప్పుడు ఆ శిల్కు దరగాని, సన్నదుగాని అంత అసహనంగా లేవు. కాని వేస్ట్ శిల్కులో భిన్నభిన్నమైన దారా లిప్పుడు వస్తున్నాయి.

అట్టు శిల్కులోను అనేక జాతులు వస్తున్నాయి. ఎప్పుడు ఏదికిట్టుబాటు, ఉంటే దానిలోకి మారిపోయేశక్తి ఏ ప్రాంతానికి ఉంటే ఆ ప్రాంతంలోని చేనేతవారు బాగుంటారు. ఇదే దక్షిణాది వారిని చూచి మనం నేర్చుకోతలసిన లక్షణం.

26. ఆంధ్ర, కమ్మిలేని తానుముక్కే నేసి, రెండువైపులా కుచ్చిళ్ళతో ముక్కు మాత్రం నేసి, నన్నని నూలుతో నాజూకైన రంగులో నేసే దానికొక చీరరూపం యిస్తే అదొక క్రొత్తఫేషనుగా పట్టణ, మధ్యతరగతి మార్కెట్టులో ప్రవేశించింది. చీర తరువాతనే దాని కనుకూలమైన జాకెట్టు గుడ్డ గూడ నేసి, రెంటిని ఒకటిగానే మడతపెట్టి మార్కెట్టుకు పంపడం ఒక క్రొత్తపోకడి వచ్చింది. దీనివల్ల చీర కొన్నప్పుడల్లా దానికి తగిన జాకెట్టు గుడ్డకోసం ఎక్కడెక్కడికో తిరిగే ప్రయాస తగ్గిపోతుంది...ఇలాంటి మార్పులు కూడ మనం ప్రవేశపెట్టాలి.

27. ఈ బుటా చీరలలోనే మెషీనుతాలీలు ఉపయోగించి నక్కారంగు నూలుతోముఖ్యంగా కలనేతలు తయారుచేస్తే అదిఒక క్రొత్తరకంగా అక్కడక్కడ మార్కెటు సంపాదించుకుంటూ విస్తరించడానికి అవకాశముంటున్నవి. ఈమార్పు పెనుపెంటనే నులువుగా నూటికి పది మగ్గాలలోనైనా చేయగలం.

28. డిజైన్ అనేది చిలాన వస్తువులకు మాత్రమే సంబంధించిన సమస్యఅనికొందరను కుంటారు. పూర్వం అలాగనే వుండేది. కాని ఆరోజులు మారాయి. పట్టణాలలో చిరిగిన దలామణీ అయ్యే మధ్యతరగతి స్త్రీలువాడే చీరలలోకూడ డిజైను సమస్యలు బయలుదేరుతున్నవి. ఇదిగమనించవలసిన మొదటిఅంశము. డిజైన్ అనేది ఉపరిభాగానికిమాత్రమే. అనగా లతాంతకారానికి మాత్రమే సంబంధించిన సమస్య అని మరికొంతమంది అపోహపడుతున్నారు. ఇది పొరపాటు. రంగులలో ఏవేవి మిశ్రమం చెయ్యాలి, రకరకాల సూళ్ళల్లో వేటిని ఎంచుకోవాలి. నేతలో తరచుతనం పిస్తాయిలో తరచుతనం, అంచు బుటా, కమ్మి, రంగు పీటలో దేనిని ఒకచీరలో కేంద్రంగాచేసి కొట్టవలసినట్టు చూపించాలి. విస్తారంగా అమ్మాలంటే చీరలలో చీర ఉండాలి: ఇవన్నీ డిజైనుకు సంబంధించిన సమస్యలే. ఇది గమనించవలసిన రెండవ హంశం ... పలానారంగు ప్రక్కన పలానా రంగు పెడితేనే పొట్టు కుదురుతుంది. దానికి సౌందర్యం అర్థం వస్తుంది. ఇంకొకటి పెడితే పొట్టు కుదరదు - అర్థరహితమై పోతుంది, ఒకే రంగులో ముదర మధ్యమ, లేత, అతిలేత డిగ్రీలు మారితే "విలువలు"మారతాయి, ఒకే రంగులో ముదర, లేత తరతమ భేదాలను ఒకేచోట ప్రదర్శించి సౌందర్యం తీసుకురావడానికి కొన్ని సూత్రాలున్నాయి. విభిన్నరంగులు ఒకేచోట ప్రదర్శించినా ఆందంగాఅనిపడానికివేరేసూత్రాలున్నాయి. అవన్నీ కొద్దిపాటి శక్తితో సూక్ష్మగ్రాహణ చేయగ బోధపరుచుకోవచ్చు. ఇది గమనించదగిన మూడవ హంశం.

సమూనా కార్ఖానాలు

29. లాభసాటిని, విరివిగా చలామణి అయ్యేని క్రొత్త నమూనాలు తెలుసుకోవడం, వాటి సాధక బాధకాలు అర్థంచేసుకోవడం, ఆ సమస్యలను సాంప్రదాయధాటిలోనేనేనేవారికి బోధ పర్చడం. ఈ పని అంతా చేయాలే వారిది. ఈ కార్యక్రమం నిరంతరం జరగాలి. అందులో పరస్పర సహకారం ఉండాలి. కానీ ఒకమాచ్చు చుచుకుగా ప్రారంభమై మనం యోసంగా విస్తరించాలి అంటే షాహుకారుకే ఒక మగ్గాల కార్ఖానా వుండాలి. అందులో కాను క్రొత్త నమూనాను స్వయం ముగా పెట్టించాలి: సాధక బాధకాల అనుభవముమీద నేసేవారికి చూపించాలి. మన చేనేతలో కార్ఖానాల నిష్ఠం కేరళ రాష్ట్రంలో కొన్నివందల సంవత్సరాలముందే స్థిరపడిపోయింది. తమిళనాడు, మైసూరు రాష్ట్రాలకు విస్తరించింది. ఇప్పుడు ఆంధ్రలోనూ వేగంగా మంగళగిరి పగ్గాలల

అబ్దుల్లాకు ప్రభుత్వాధికారులు స్వాగత మివ్వటంపై ఉభయ సభలలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

షేక్ అబ్దుల్లా న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఆయనకు స్వాగతమిచ్చేందుకుగాను ఇద్దరు ప్రభుత్వాధికారులు విమానాశ్రయానికి వెళ్ళటంపై నేడు ఉభయ సభల్లోను సభ్యులు తమ తీవ్ర ఆందోళనను వ్యక్తపరిచారు.

ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో మాట్లాడుతూ తన విజ్ఞప్తి ననుసరించే విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారులు ఇద్దరు షేక్ అబ్దుల్లాకు స్వాగతమిచ్చేందుకు నిన్న విమానాశ్రయానికి వెళ్ళారని తెలియచేశారు.

సభ్యులు కురిపించిన అనేక ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"దాదాపు 11 సంవత్సరాల తరువాత షేక్ అబ్దుల్లా ఇక్కడకు వస్తున్నారు. ఈ మధ్య కాలంలో అనేక సంఘటనలు జరిగాయి. షేక్ అబ్దుల్లా నా అతిథి. మర్యాదను పురస్కరించుకొని ఆక్కడకువెళ్ళి తగిన ఏర్పాట్లు చూడవలసిందిగా ఈ పెద్దమనుషులను (అధికారులను) కోరాను.

ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరువాత శ్రీ ప్రకాష్‌వీర్ శాస్త్రి ప్రభుత్వద్వారా తీసుకువచ్చే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ పాలం విమానాశ్రయానికి ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్, కామన్‌వెల్త్ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝా హాజరు కావటానికి తీవ్ర అభ్యంతరం తెలిపారు.

ఆ నోటీసును అనుమతించనందునఅంతకు మించి తాను సభ్యులకి అనుమతి నివ్వనని స్పీకర్ తెలియజేశారు.

తరువాత కొంతసేపటికి శ్రీ నెహ్రూ సభలోనుగానే స్పీకర్ ఈ నోటీసు విషయాన్ని ప్రస్తావించి, అవసర మనుకుంటే శ్రీ నెహ్రూ ఒక ప్రకటన చేయవచ్చునని అన్నారు.

అదే విధంగా రాజ్య సభలో కూడ శ్రీ టూపేమన్ తన, శ్రీ వాజ్‌పాయ్ ఈ ప్రశ్నను లేవనెత్తారు.

లోక్ సభలో ఆ విషయమై ప్రకాశ్‌వీర్ శాస్త్రి తీవ్ర స్వరంతో ఇలా అన్నారు: "విదేశ ప్రభుత్వానికి షేక్ అబ్దుల్లా ప్రతినిధి కాదు. గతంలో సదర్-ఇ-రియాసత్ లేదా ప్రధాని సాదిక్ పచ్చి నపుడు ఎన్న డూ ఈ విధంగా అధికారులను పంపటం జరగనపుడు ఈ అధికారులు విమానాశ్రయానికి ఎందుకు వెళ్ళినట్లు?

"శ్రీమతి ఇందిరాగాంధి లేదా శ్రీ మసాని అక్కడకు వెళ్ళితే ఎవరికీ ఏటువంటి అభ్యంతరం లేదు."

శ్రీ నెహ్రూ: విమానాశ్రయానికి వెళ్ళవలసిందిగా నేను వారిద్దరినీ కోరాను, అది సక్రమమైనదని నేను భావించాను.

శ్రీ శాస్త్రి: అలా ఎందుకు కోరినట్లు?

శ్రీ నెహ్రూ: వారా విధంగా వెళ్ళడం మంచిదని నేను భావించబట్టే నేను అలా కోరాను. ఇటువంటి ప్రశ్నలను ఇక్కడ అడుగుతారని నేను అనుకోలేదు.

స్పీకర్ జోక్యం చేసుకొని ఇలా అన్నారు: "అధికారులు హాజరవటం వివిధరకాల వ్యాఖ్యానాలకు దారి తీయవచ్చునని సభ్యులు భావిస్తున్నారు.

శ్రీ నెహ్రూ: ఇదేమీ ప్రత్యేకత కాదు. అబ్దుల్లా, ఆయన కుమారుడు నాకు అతిథులు. అక్కడకు వెళ్ళి ఏర్పాట్లను సరిజూడవలసిందిగా అధికారులను నేను కోరాను.

శ్రీ శాస్త్రి: ప్రధాని ఎంతసేపటికి "నేను భావించాను" అని చెప్తుతున్నారు.

శ్రీ నెహ్రూ: అప్పటికి నాముందు ఇటువంటి చిక్కుప్రశ్నలేలేవు. ప్రధానిగా నేను ఆ విధంగా కోరితుంటే సరియైనదేమో.

శ్రీ యశోపాల్‌సింగ్ (స్వతంత్ర): అది తప్పు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ? షేక్ అబ్దుల్లా ప్రధానిగా ఉన్నపుడు అధికారులను పంపిన ఎవరో ఒకరు అక్కడకువెళ్ళటం సరియైనదే. అయితే ఈ విధమైన మర్యాద షేక్ అబ్దుల్లా మొందిగా తయారయేందుకు ప్రోత్సాహం కారాదు.

శ్రీ కపూర్‌సింగ్ (స్వతంత్ర): మాకు ఆందోళన కలిగించిందల్లా ఈ ఇద్దరు అధికారులు ప్రత్యేకంగా ఎన్నుకోటంపైనే.

శ్రీ నెహ్రూ: అక్కడకు వెళ్ళవలసిందిగా నేను ఈ పెద్దమనుషులను కోరాను. అలా నేను కోరినపుడు ఇటువంటి ప్రశ్నలనుగురించి ఆలోచించలేదు.

స్పీకరు: భారతదేశ పౌరుడు ఇక్కడకు వచ్చినపుడు ఉపమంత్రి అలా వెళ్ళరాదని సభ్యులు అంటున్నారు.

శ్రీ నెహ్రూ: దీని విషయమై వాదు ఆందోళన పెంచవలసిన అవసరం ఉందని నేను అనుకోటంలేదు. నా కోరికపైనే కామన్‌వెల్త్ కార్యదర్శి అక్కడకు వెళ్ళారు. ఎందుచేత నంటే వారితో ఆ విషయమై నేను చర్చించవలసి ఉంది.

ఈ సమాధానంతో సంతృప్తి నొందక శ్రీ శాస్త్రి, శ్రీ కశ్యప్, శ్రీ ఓంకార్ అనేక మంది సభ్యులు మరికొన్ని ప్రశ్నలడగటానికి ఉద్యుక్తులవ్వగా పార్లమెంటరీ వ్యాంక్ బిల్లుపై, శ్రీ ఇంద్రజిత్‌గుప్తాను తన ప్రసంగాన్ని కొనసాగింప వలసిందిగా స్పీకర్ కోరటంతో ఆ సమస్య అంతటితో ముగిసింది.

రాజ్య సభలో

ఇద్దరు అధికారులు విమానాశ్రయానికి వెళ్ళటంపై శ్రీ భూపేష్‌గుప్త, శ్రీ వాజ్‌పాయీలు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు.

అబ్దుల్లాకు స్వాగతం ఇచ్చేందుకు ఒక మంత్రి వెళ్ళటం తనకు అభ్యంతరం లేకపోయినప్పటికి, అధికారులు వెళ్ళటంద్వారా కాశ్మీరు అంతరంగిక సమస్యగా తక విదేశాంగ సమస్యగా భావించటానికి తగ్గ అవకాశాన్ని కల్పించటం జరుగుతుందని శ్రీ భూపేష్ గుప్త అన్నారు.

శ్రీ వాజ్‌పాయ్: అబ్దుల్లాను పేరుఅబ్దుల్లా భారతీయుడేగాని విదేశస్థుడు కాదని అన్నారు. అందుచేత విదేశాంగ వ్యవహారాల అధికారులు వెళ్ళగల కాశ్మీరు ప్రజలపై ఈ పొరపాటు అవగాహనను దారితీస్తుందని అన్నారు.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ మాట్లాడుతూ అలా భావించరాదని అన్నారు. భారతదేశంలో కాశ్మీరు అంతర్భాగమని ప్రతి ఒక్కరికి తెలుసు. ఈ విషయాన్నే నిన్న నిర్ధిక మంత్రి స్పష్టీకరించారుకూడ అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

మే 4 న అబ్దుల్లా వార్సా పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

కాశ్మీరు మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా ఆహ్వానానికి అనుగుణంగా ఆయన మే 4 వ తేదీన వార్సా వెళ్లనున్నారని నే దిక్కడ తెలిసింది.

ఆయనతోపాటు శ్రీ జయప్రకాష్‌నారాయణ్ కూడ వార్సా వెళ్ళుతారు.

తిరిగి ఆ మరుసటి దినం అబ్దుల్లా ఢిల్లీకి వస్తారు.

మే 4 వ తేదీన ప్రధాని నెహ్రూ ఢిల్లీలో ఉండరు. కనుక ఆ కాలాన్ని ఇలా ఉపయోగించుకోవాలని అబ్దుల్లా భావించారు.

4 వ ప్రణాళికలో యంత్ర పరికరాలకు గిరాకీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

నాల్గవ ప్రణాళికలో రు. 372 కోట్లమేరకు యంత్ర పరికరాలు అవసరమవుతాయని యంత్ర పరికరాల ఉత్పత్తి పరిశీలనా ఉపసంఘం అంచనా వేసింది. 74 కోట్ల రూపాయలు వెల చేసే ఇతర లోహయంత్రాలు అవసరమవుతాయనీ పేర్కొన్నారు.

యంత్ర పరికరాల పరిశ్రమ అభివృద్ధి సమితి సమావేశంలో ఉపసంఘం ఈ విషయాన్ని తెలియజేసింది.

క్యూబాపై అమెరికా గూఢచారి చర్యలు

శాశ్వతంగా సహించి ఊరుకోమని కాస్ట్రో

హవానా, ఏప్రిల్ 30

అమెరికా విమానాల గూఢచారి కార్యకలాపాలను క్యూబా శాశ్వతంగా సహించి ఊరుకోదని క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో నేడిక్కడ అన్నారు.

సోవియట్ విమాన విధ్వంసక మిసైలీలు క్యూబా సైన్యాలకు అప్పగింపబడతాయని ఈ సందర్భంలో ఆయన తెలిపారు.

క్యూబాపై అమెరికా గూఢచారి విమానాలు ఎగరటం అనేది అత్యంత కీలక విషయం. ఇటువంటి విషయంలో ఒక్క అంగుళం అయినా వెనక్కు తగ్గేదిలేదు అన్నారాయన.

హిందీ టీచర్లకు కేంద్ర నిధి నుండి వేతనాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

రాష్ట్రాలలోని హిందీ టీచర్లకు ఇకనుండి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధుల నుండే వేతనాలు చెల్లింపబడతాయని కేంద్ర విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భక్తదర్శన్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఇందుకోసం ఒకకోటి రూపాయలను ప్రణాళిక సంఘం కేటాయించిందని ఆయన చెప్పారు.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ జాతీయ ప్రాముఖ్యతపై ప్రవేశపెట్టిన బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ "దేశంలో హిందీని వ్యాప్తిచేయాలని రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్య నిర్వహణపట్ల ప్రభుత్వం తగు శ్రద్ధవహించటం లేదనే ఆరోపణను తిరస్కరించాడు.

ప్రభుత్వోగులకు కరువుభత్యం

హెచ్చించే సమస్య త్వరలో ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

ప్రభుత్వోద్యోగుల కరువుభత్యం పెంచే విషయమై త్వరలో ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని ప్రకటిస్తుందని ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీమతి తారకేశ్వరీసిన్హా నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీ యస్. యస్. బెనర్జీ అడిగిన ప్రశ్నకు జవాబు సమాధానం చెబుతూ 1963 ఏప్రిల్ 1964 జనవరి నెలల మధ్య జీవన వ్యయం పెరిగిన సంగతి వాస్తవమేనని అన్నారు.

వేతనాల కమిటీ సిఫారసుల ప్రకారం మొత్తం పరిస్థితిని పరిశీలించి, కరువు భత్యం పెంచాలా అక్కర్లేదా? పెంచితే ఏ మేరకు పెంచాలి అనే విషయాన్ని చూడవలసి వుందన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించుతున్న దన్నారు.

చిత్తూరుజిల్లాలో చూప్పటివరకు పనిచేస్తూ వుండిన 115 చొకధాన్యపు డిపోలు గతవారం నుంచి మూతబడినవి. ప్రస్తుత చొకధాన్యపు డిపోలలో నియ్యం అమ్ముడులేదు. జిల్లాకలెక్టరు యీ జిల్లాలో అదనంగా 70 చొకడిపోలు తెరవాలని, కనీసం చెయ్యిటన్నుల నియ్యమన్న జిల్లాకు సప్లయి కావలసినప్పుడని ప్రభుత్వానికి వ్రాసినట్లు తెలుస్తున్నది. గత వారంరోజులుగా తిరుపతి చొకడిపోలలో నియ్యం లేదు. (వి. వి.)

సెంట్రో కూటమి సమావేశం

సైప్రస్ ఘటనల పట్ల ఆందోళన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 29

సెంట్రోకూటమి కౌన్సిల్ సమావేశ సైప్రస్‌లో జరిగిన ఘటనలపట్ల తన తీవ్ర ఆందోళనను ప్రకటించింది.

గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఈ కూటమి కౌన్సిల్ సమావేశం నేడు విడుదలచేసిన ఒక సంయుక్త ప్రకటనలో పై విధంగా పేర్కొన్నది.

సైప్రస్‌లో జరిగిన ఇటీవల ఘటనలు మొత్తం ప్రాంతాల శాంతి భద్రతలకు ప్రమాద పరిస్థితిని కల్పించి తీవ్రపరిణామాలకు కారణమైనాయని ఆ ప్రకటన పేర్కొన్నది.

బి. రా.స. భద్రతా సంఘం రానున్న లేఖకు అనుగుణంగా తక్షణమే అక్కడ హింసాకాండను ఆపివేయాలని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నది.

ఈ కూటమిలో సభ్యదేశాలుగా, ఇరాన్, పాకిస్తాన్, టర్కీ, బ్రిటన్, అమెరికాలు ఉన్నాయి.

సర్ టాక్సు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కంపెనీల (లాభాల) సర్‌టాక్సు బిల్లును, లోక్‌సభ ఆమోదించిన రూపంలో నేడు రాజ్య సభ కూడా ఆమోదించింది.

కంపెనీల లాభాల మీద ప్రత్యేక పన్ను విధించే యీ బిల్లుమీద జరిగిన కొద్ది చర్చలో, యీ బిల్లులోని నిబంధనలు పారిశ్రామిక పెరుగుదలకు ఆటంకంగా వుంటాయని శ్రీ దయాభాయ్ పటేల్ (స్వ.) శ్రీ వి. యం. చోర్డి (జన.) విమర్శించినారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సురేష్ దేశాయ్, ప్ర. సోషలిస్టు సభ్యుడు శ్రీ ఆర్. పి. సిన్‌హా యీ బిల్లును బలపరిచినారు.

దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా దరలు పడిపోతానికి స్టాక్ ఎక్స్ఛేంజిలో కొంతమంది పెద్ద వ్యాపారస్థులు ఉద్దేశపూర్వకంగా చేసే పన్నాగాలను శ్రీ నిన్న రాజ్యసభ దృష్టికి తెచ్చినారు. వాళ్ళదర్యాప్తును అచ్చిరంగా అరికట్టాలని ఆయన కోరినారు.

ఆర్థిక ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చర్చకు సమాధానమిస్తూ, కంపెనీలకు యిచ్చిన పన్నుల తగ్గింపువల్ల స్టాక్ ఎక్స్ఛేంజి అనుకూలంగా ప్రవర్తించడలేదనీ, వాళ్ళ ప్రవర్తనను బట్టి కొంతమంది వ్యాపారస్థులనుంచుచిత స్వార్థ దృష్టి స్పష్టంగా తెలుస్తున్నదనీ, అన్న నిన్నటి అభిప్రాయాలలో ఏకీభవించినారు.

ఈ వ్యాపారస్థులు దేశానికేగాక స్టాకు ఎక్స్ఛేంజీలకు కూడా హాని కలిగిస్తున్నారు. వాళ్ల చర్యలు స్టాకు ఎక్స్ఛేంజి వ్యవస్థనే నిర్మూలింపవచ్చు. స్టాకుఎక్స్ఛేంజి పున్నా లేకున్న ప్రభుత్వం ముందుకు పోగలుతుందని మంత్రి హెచ్చరించినారు.

రేపు పనివారికి వేతనాలబోర్డు

కేంద్రం అంగీకారం

కొచ్చిన్, ఏప్రిల్ 30

రేపు కార్మికులకు వేతనాలబోర్డును నియమించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని నేషనల్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. దారాసింగ్ ప్రకటించారు.

ఐ. యన్. టి. యు. సి. నాయకత్వానగల నేషనల్ డాక్ వర్కర్సు ఫెడరేషన్ ప్రతినిధులకు కార్మిక మంత్రిత్వశాఖ అధికారులకు మధ్య జరుగుతున్న సంభాషణల ఫలితంగా కేంద్రం ఇందుకు అంగీకరించిందని ఆయన ప్రకటించారు.

ఈ విషయమై గత రెండు సంవత్సరాలుగా రేపు కార్మికులు చేస్తున్న ఆందోళన ఫలించిందని తమ యూనియన్ అధ్యక్షులు తనకు సమాచారం పంపారని ఆయన అన్నారు.

డాంగే

(1 వ పేజీ తరువాయి)

సమితి చేయగల్గినంతా చేస్తుంది. అయితే జాతీయ సమితి తీర్మానంలో పేర్కొన్నట్టు పరిస్థితియొక్క కొన్ని ప్రాథమిక వాస్తవాలను మరువకూడదు. పార్టీలో ఇంతకుముందుకూడ విభేదాలున్నాయి. 1930 లో మీరట్ తీర్పు విభేదాలు ఎన్నడూ బహిరంగవాదోపవాదాలు, వాకౌట్లు, బహిరంగ బందనలను, పెజారిటీ, మైనారిటీ వీరికను వారికియలేదు.

జాతీయ సమితి సమావేశమయినపుడు, ఆ తరువాత ఈ 32 మంది సభ్యుల కార్యకలాపాలను వివరించాలని శ్రీ డాంగే వివరిస్తూ ఇంకా ఇలా వ్రాశారు:

"ఈ నాయకులకు వ్యతిరేకంగా ఎటువంటి కఠిన చర్యను తీసుకోకపోవటం ద్వారా జాతీయసమితి బాధ్యతను చూపింది. చివరకు వారిని బహిష్కరించవలసిందిగా కోరిన తీర్మానాన్నికూడా జాతీయసమితి నిలిపి ఉంచింది.

"ఈ32మందిలో పార్టీ ముఖ్యనాయకులుకూడా ఉన్నారు. అయితే పార్టీని దీర్ఘటానికిగాని, వాకౌట్ జరపటానికిగాని వీరికి ఎటువంటి ప్రత్యేకమైన హక్కులేదు.

జాతీయ సమితి తిరిగి సమావేశమయ్యేలోగా పరిస్థితి మెరుగవుతుందని, ఉద్రేకాలు తగ్గించుకొని ప్రశాంతంగా ఆలోచిస్తారనే ఆశతోనే వీరు ఇంతచేసినప్పటికీ, జాతీయ సమితి ప్రస్తుతానికి సస్పెండు మాత్రమే చేసింది. కాని కొన్నిచోట్ల ఈ నాయకులు ఏకపక్ష దర్శనద్వారా పార్టీ కార్యాలయాలను, పార్టీ సమితులను స్వాధీనపరచుకొనేందుకు జరుపుతున్న ప్రయత్నాలు చాలా విచారకరమయినవి. ఈ స్థితి పరిష్కారం కావటం అవసరం.

"అందుచేత, జాతీయసమితితో అంగీకరించక పోయినప్పటికీ ప్రతి ఒక పార్టీసభ్యుడు జాతీయ సమితికి కట్టుబడి ఉండాలి. అంతే కాదు, అబద్ధాలకు, పెడమార్గాలు పట్టించే ప్రకటనలకు, బెదరించి లొంగదీసుకొనే ఎత్తుగడలకు కూడ బలి కాకూడదు." అని శ్రీ డాంగే పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

"పోటీ పార్టీ స్థానకుడు జరిగే కార్యకలాపాలన్నిటిని బండించండి. జాతీయసమితి నిర్ణయాలకు కట్టుబడి ఉండండి. జాతీయసమితి తీర్మానాలను అధ్యయనం చేయండి. అవసరమయితే వివరణలను, సాక్ష్యాలను కోరండి. అందుకవసరమయిన సమాచారాన్ని అందజేయటానికి కార్యదర్శివర్గం సిద్ధంగా ఉంది" అని శ్రీ డాంగే ప్రకటించారు.

చీలదీసే విధానం ఆకస్మికంగా ఊడిపడలేదని లేదా ఈ 32 మంది ఆకస్మికంగా బాధపడినందువల్ల యిది రాలేదని శ్రీ డాంగే నొక్కి చెప్పారు. ఈ 32 మందిలో 17 మంది 1963 అక్టోబరులోనే "సిద్ధాంత రీత్యాను, రాజకీయంగాను, పార్టీచీలిపోయిందని, లాంఛన ప్రాయంగా పార్టీ చీలిపోవడం ఎంతో దూరాన లేదని" చేసిన ప్రకటనను శ్రీ డాంగే ప్రస్తావించారు.

విప్లవ అవశ్యకత పేర విచ్ఛిన్న కార్యకలాపాలను చైనా కమ్యూనిస్టు నాయకులు వ్యాపింపచేయటాన్ని శ్రీ డాంగే ఈ సందర్భంలో తీవ్రంగా ఖండించారు.

తమ రాజకీయ, సిద్ధాంత వైఖరులలో ఏకీభవించని కమ్యూనిస్టు పార్టీలను చీలదీయడానికిగాను, రివిజనిస్టు వ్యతిరేక పోరాట మనే ముసుగుక్రింద చైనా నాయకులు తమ విచ్ఛిన్న కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

చైనా నాయకులతో అనేక రాజకీయ సమస్యలపై ఏకీభవించనివారు సైతం విచ్ఛిన్న కార్యకలాపాలకు పూనుకోవడం, తమ విధానాన్ని మెజారిటీపై దుర్దేశంతో దానిని సాధనంగా వినియోగించుకో జూడటం ఆశ్చర్యకరమని శ్రీ డాంగే అన్నారు.

ఈ పరిస్థితిని ఆసరాగా తీసుకొని మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు పార్టీలోని మెజారిటీ, మైనారిటీ ఉభయులను నాశనం చేసే ప్రమాదం పిర్పడ వచ్చునని శ్రీ డాంగే హెచ్చరించారు. అందుచేత పరిస్థితిని సమగ్రంగా పరిశీలించవలసిందిగా పార్టీ సభ్యులకు శ్రీ డాంగే విజ్ఞప్తి చేశారు.

పార్టీ అంతర్గత పోరాటాన్ని కొనసాగించేటపుడు ఐక్యతను కాపాడడం, పార్టీవిధానాన్ని కొనసాగించడం, కార్మిక ప్రజల ప్రయోజనాలను రక్షించే ప్రజాపోరాటాలను నిర్వహించటం మరచిపోరాదని పార్టీ సభ్యులకు శ్రీ డాంగే విజ్ఞప్తి చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా గ్రామాలకు రెమిషన్

హైదరాబాద్, ఏప్రిల్ 30

పశ్చిమగోదావరిజిల్లాలో 1962 వ సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించిన శిస్తురెమిషన్లు సంతృప్తికరంగాలేవని విమర్శిస్తూ, శాసన సభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"పశ్చిమ గోదావరి జిల్లాలో 1962 లో ఎర్రకాలువ, తమ్మిలేరు, కొల్లేరు పరదలవల్లనూ, ఆదిక పర్జాల వల్లనూ, పంట నష్టపడిన దూములకు మొత్తం 15 లక్షల రూపాయల శిస్తురెమిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ సదుపాయం జిల్లాలో 32 గ్రామాలకు లభిస్తుంది. ఈ మొత్తంలో ఏలూరు తాలూకా దూములకు 37 వేల రూపాయల వరకు కేటాయించారు. తాలూకాలోని బాటపర్రు గ్రామంలో ఇరవై యకరాలకు, జంగారెడ్డిగూడెం లో 106 యకరాలకు, మూడేపల్లిలో పదింటికి, శ్రీ వద్రులో పదింటికి, పెదపాడులో 34 యకరాలకు మాత్రమే రెమిషన్ లభిస్తుంది. ఏలూరు తాలూకాలో పంటలు విపరీతంగా నష్టమయాయి. కాని, ప్రభుత్వంమంజూరుచేసిన రెమిషన్ నామమాత్రమే. దీనివల్ల రైతులు బాధలు తీరవు. లంక గ్రామాలకు అసలు రెమిషనే ఇవ్వలేదు.

1963 లో పరదలవల్ల నష్టపడిన భూములకు రెమిషన్ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు. రైతులు ఇప్పటినుండి అందోళన చేస్తేనేగాని న్యాయంజరుగదు."

శాసన సభ్యత్వానికి చాకో వర్గం రాజీనామా

ముఖ్యమంత్రి నిరసన

త్రివేంద్రం, ఏప్రిల్ 29

శ్రీ పి. టి. చాకో, ఆయన అనుచరులు కొందరు శాసనసభాసభ్యత్వాలకు రాజీనామా నిస్తారన్న వార్తే నిజమైతే వారు రాజకీయంగా 'హరికిరి' (ఆత్మహత్య) చేసుకొంటున్నారనే చెప్పవలసి వుంటుందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ అన్నారు.

కేరళలో పోటీపార్టీ సదస్సులు పిలుపు

ఎర్నాకులం, ఏప్రిల్ 30

మే 6, 7 తేదీలలో ఎర్నాకులంలో పోటీ పార్టీ ప్రత్యేక సదస్సు జరుగుతుందని, దీనికి కేరళలోని వివిధ ప్రాంతాలనుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతారని నేడిక్కడ ప్రకటన వెలువడింది.

ఈ పోటీపార్టీ సదస్సుకు పిలుపిచ్చిన 7 గురిలో శ్రీ నంబూద్రిపాడ్, శ్రీ గోపాలన్ తదితరులున్నారు.

రూబీ కేసు పునర్విచారణకు కోర్టు నిరాకరణ

కలకత్తా (ఇర్పాస్) ఏప్రిల్ 29

అధ్యక్షుడు కెన్నెడీని హత్య చేశాడన్న ఆరోపణపై అరెస్టు చేసిన ఆస్వాల్డును హత్య చేసినందుకు జాక్‌రూబీకి మరణశిక్ష విధించిన న్యాయమూర్తి బౌన్ ఈ కేసుపై పునర్విచారణ జరగాలన్న రూబీ న్యాయవాది కోర్కెలను నేడు తిరస్కరించారు.

తనవిచారణలో 'సాంకేతికలోపాలు ఉన్నవని తిరిగి పునర్విచారణ జరిపించాలని రూబీ న్యాయవాది రోజంతా చేసిన వాదనలను విన్న తరువాత తాను రూబీకోర్కెను తిరస్కరించానని న్యాయమూర్తి ప్రకటించారు.

దీనిపై సెక్రెస్ట్ క్రిమినల్ అప్పీలు, కోర్టులో అప్పీలు చేస్తామని ముద్దాయి తరపు న్యాయవాదులు ప్రకటించారు.

జాక్‌రూబీ మానసిక పరిస్థితిపై న్యాయనిర్ణయం చేయడానికి తేదీని నిర్ణయించవలసినదిగా ముద్దాయి తరపు న్యాయవాదుల కోర్కెనుకూడాన్యాయమూర్తి తిరస్కరించాడు.

భారత్ దక్షిణ కొరియా వ్యాపార ఒప్పందం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కొరియా రిపబ్లిక్‌తో, భారత దేశానికి మధ్య జరిగిన ప్రథమ వ్యాపార ఒప్పందంమీద యీనాడు సంతకాలు జరిగినాయి.

వ్యాపార విస్తృతిని ఉద్దేశించిన యీ ఒప్పందం ద్వారా యినుముకంపెనీ భిన్నమైన తయారుతగాగం, సీసం, మొదలైన లోహాలు, ముడి టంగ్‌స్టెన్ కొరియానుండి వస్తాయి; భారతదేశంనుండి ఇంజనీరింగు వస్తువులు, మిషన్లు, పెట్రోమాంగనీస్, రసాయనాలు, మందులూ ఎగుమతి అవుతాయి.

కొరియా రిపబ్లిక్ జనరల్ కిమాంగ్ హాన్ సంతకంచేసినారు. భారతదేశం తరపున అంతర్జాతీయ వ్యాపారమంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ డి. కె. శ్రీనివాసాచారి సంతకం చేసినారు.

సింహళంలో అతివాద ఐక్య సంఘటన పిలుపు

తటస్థ రాజ్యాల రెండో సభకు ఆమోదం

కొలంబో, ఏప్రిల్ 30

ట్రాట్స్కీయిస్టు లంకా సమ సమాజపార్టీ, మహాజన ఏకసాథ్ పెరమునా, కమ్యూనిస్టు పార్టీలతో ఏర్పడిన ఐక్య అతివాద సంఘటన మేడే ప్రదర్శన కిచ్చిన పిలుపులో రెండో తటస్థ రాజ్యాల సభను జరపాలనే నిర్ణయాన్ని హర్షించింది.

ప్రపంచ శాంతి సంరక్షణకూ, వలస విధానంతో పోరాటానికీ ఈ సమావేశం తప్పనిసరి అవసరమైనదిగా గలదు. అంది.

ఆఫ్రో-ఆసియను రాజ్యాలతో రెండో బాండుంగ్ సమావేశం గురించిన విషయాన్నీ అది ఎత్తుకోలేదు.

మరొక తీర్మానంలో అమెరికా తన ఏడవ నౌకా దళాన్ని హిందూమహాసముద్రం లోంచి తొలగించాలనీ, హిందూమహాసముద్ర పాంత్రాన్ని అణుసహిత మండలంగా ప్రకటించాలనీ సంఘటన కోరింది.

విజయవాడలో స్టాంపుల కొఱత

విజయవాడ, ఏప్రిల్ 30

విజయవాడలో గత 10 రోజులనుండి ఉన్న రెవెన్యూ స్టాంపుల కొఱత నేడు మరింత తీవ్ర రూపం దాల్చింది.

రేపు మే 1 వ తేదీ కావటంతో కొంత మంది ఉద్యోగులకు ఈ రోజే వేతనాలు యిస్తున్నందున స్టాంపులు దొరకక నానా ఇబ్బందులు పడటమేగాక అసహాయ స్థితిని ఎదుర్కొనవలసి వచ్చింది.

పోస్టాఫీసులకు పోయి కనుక్కుంటే మా వద్ద స్టాంపులు లేవని చెపుతున్నారు.

5, 6, 8, 10 పైసల స్టాంపులు 10 రోజుల నుండీ దొరకటం లేదు. 13, 20 పైసలు దాదాపు సంవత్సరం నుండి ఇక్కడ లభ్యం కావటం లేదు. 1 పైసె స్టాంపులు కూడా అంతే. (వి. వి.)

విద్యార్థి శిక్షణాశిబిరం ఉపాధ్యాయులు

విజయవాడ, ఏప్రిల్ 30

మేనెల 11 వ తేదీనుండి 15 వ తేదీవరకు ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన కృష్ణా జిల్లా మంగళాపురంలో జరిగే విద్యార్థి శిక్షణా శిబిరంలో ఈ క్రిందివారు ఉపాధ్యాయులుగా పాల్గొంటారని ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు ప్రకటిస్తున్నారు.

శ్రీయుతులు మొహిత్ సేన్ (ప్రఖ్యాత పాత్రికేయుడు) రాజ బహదూర్‌గౌడ్ (ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు) ఏటూరి బలరామమూర్తి, విశాలాంధ్ర సంపాదకులు)

వీరు గాక మరికొందరు ప్రముఖ ఆచార్యులు, రాజకీయవేత్తలు కూడా అహ్వానింపబడ్డారు.

పాత్రికేయులుకాని పత్రికా కార్యాలయ సిబ్బంది వేతనాలు

ఇంఫాల్, ఏప్రిల్ 30

పాత్రికేయులు కాకుండా వార్తాపత్రికల్లో పనిచేసే యితర ఉద్యోగులకు సంబంధించిన వేతనాలబోర్డు సమావేశం బొంబాయిలో మే 15, 16 తేదీలలో జరుగుతుంది.

ఈ సమావేశంలో ఉపసంఘం ఇంతకు ముందే ఆమోదించిన ప్రశ్నావళికి తుది రూపు యిస్తారు.

ఉపసంఘంలో ఉద్యోగుల తరపున ప్రతినిధిగా వున్న శ్రీ కొల్లాత్కర్, యజమానుల ప్రతినిధి శ్రీ సత్యేంద్రతివారి గాక్షు ఏప్రిల్ 25, 26, 28 తేదీల్లో ఈ ప్రశ్నావళిని పరిశీలించి, తమ సవరణలతోనూ, శిఫార్సులతోనూ వేతనాలబోర్డు పంపించారు. వేతనాల బోర్డుకు న్యాయమూర్తి శ్రీఖిందే అధ్యక్షులుగావున్నారు.

గండక్ ప్రాజెక్టు; భారత నేపాల్ సహకారానికి చిహ్నం

నేపాల్‌రాజు మహేంద్ర 1964 మే నెల 4 వ తేదీన గండక్ బ్యారేజికి భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సమక్షంలో శంకుస్థాపనచేస్తారు. ఈ బ్యారేజి ఇండో-నేపాల్ సరిహద్దులో కైసారోటన్ వద్ద వున్నది. మహేంద్ర రాజు 1959 లో నేపాల్‌లోని దింపూర్ వద్ద కోసి బ్యారేజికి శంకుస్థాపనచేశారు. ఆ ఉత్సవంలో కూడా శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పాల్గొన్నారు.

గండక్, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు బీహారు, ఉత్తర ప్రదేశ్, నేపాలు రాష్ట్రాలలో గండక్‌లోని ప్రాంతాలను సస్యశ్యామలం చేయనున్నది. ఆ ప్రాంతంలో జనాభాసాంద్రత ఎక్కువ.

భారతదేశం, నేపాలు దే

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్

ఆడ్వరుటైజుమెంటు

నెం. (44) 1963 - 64

గ్రూపు IV సర్వీసెస్ (యస్. యస్. యల్. సి. స్టాండర్డు) పరీక్ష 1964.

దిగువ తెలియబర్చబడిన ఉద్యోగములకు డైరెక్టు రిక్రూట్ మెంటుకు గాను 1964 యస్. యస్. యల్. సి. స్టాండర్డు కాంపిటేటివ్ పరీక్ష ప్రవేశములు 30-4-64 సాయంత్రం 3 గంటలకు అని 21-3-64, 23-3-64, 25-3-64 పత్రికలలో కమిషనరారి అడ్వర్టైజుమెంటు ప్రకటించబడినది. కాని యిప్పుడు 15-5-64 సాయంత్రం 3 గంటల వరకు పొడిగింపబడ్డదని గమనింపవలెను.

(1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు మరియు ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో లోయర్ డివిజన్ క్లర్కులు

(ఎ) సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసినవి.

(బి) సెక్యూరిటీ డిపాజిట్ అవసరం లేనివి.

(2) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు మరియు ఆంధ్రప్రదేశ్ జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనో టైపిస్టులు

యుక్తమైన మార్గము ద్వారా దరఖాస్తులు స్వీకరింపబడు తేదీ 30-5-64 సాయంత్రం 3 గంటలు.

పెండరు నోటీసు

మానికొండ గ్రామపంచాయితీ

ఈ దిగువ పనులకు సీలువేయబడిన పెండర్లు ది 9-5-1964 వ తేదీ ఉదయం 9 గంటలకు మానికొండ గ్రామపంచాయితీ కార్యనిర్వాహకోద్యోగిచేగాని, వారిచే నియమింపబడు మరియొకరిచేగాని పంచాయితీ ఆఫీసునందు సీల్డు పెండర్లు స్వీకరింపబడును. పెండరుతోపాటు యెస్టిమేటు మొత్తమునకు రూ 1000/-లు దరావతు కట్టవలెను. పెండర్లు అదే రోజు ఉదయం 9½ గంటలకు అప్పటికి హాజరైన పెండరుదార్ల సమక్షములో తెరువబడును. డిపాజిట్టు చెల్లించని పెండర్లు అంగీకరింపబడవు. పెండరు ఆప్లికేషను ఫారం 1 కి రు. 1.00 చొప్పున ఆఫీసునందు చెల్లించి పొందవచ్చును. తదితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు.	దరావతు. ఎస్టిమేటు మొత్తం
1. పక్కా పంచాయితీ ఆఫీసు బిల్డింగు కట్టుట	రు. 1000/- రు. 18000/-

(సం) K. శ్రీమన్నారాయణ
కార్యనిర్వాహకోద్యోగి
మానికొండ పంచాయితీ.
1—5—64.

మచిలీపట్నం మునిసిపాలిటీ టెండరు నోటీసు

మచిలీపట్నం మునిసిపాలిటీలో ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలు వేసిన టెండర్లు ది 14-5-1964 తేదీ సాయంత్రం 3 గంటలకు కమిషనర్‌గారిచేగాని, వారిచే అధికారము పొందిన వారిచేగాని స్వీకరింపబడును. తదుపరి హాజరుగావున్న టెండరుదార్ల సమక్షమున అదే తేదీ సాయంత్రం 3-30 గంటలకు తెరువబడును. మునిసిపల్ ఖజానాలో టెండరు పారము 1 కి రు 2-04 నయాపైసలు చెల్లించి, ది 12-5-64 తేదీ సాయంత్రం 5 గంటల లోపల మునిసిపల్ ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవలెను. సదరు టెండర్లు పురపాలక సంఘం వారి అమోదం కొరకు వారి ముందుంచబడును. ఎట్టి కారణము ఉదహరించకయే ఏ ఒక్క టెండరుగాని, లేక మొత్తం టెండర్లుగాని నిరాకరించుటకు పురపాలక సంఘము వారికి అధికారము కలదు. ఇతర విషయములు ఇంజనీరుగారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనివివరం	అంచనా మొత్తం	పనియొక్క సుమారు విలువ	దరావతు మొత్తం	పని పూర్తి చేయవలసిన కాలం
1	రాబర్ట్‌సన్‌పేటస్కూల్ నుండి శివాలయం రోడ్డు జంక్షన్ వరకు రవీంద్ర నాథ్‌టాగూర్ రోడ్డు వెడల్పు చేసిన భాగములకు తారు చేయుట	7,800	6,293	315	6 నెలలు
2	పోర్టు రోడ్డునుండి రైల్వే వీధిరోడ్డు కూడలి వరకు గల హాస్పిటల్ రోడ్డుకు తారు చేయుట	17,600	14,592	730	8 నెలలు
3	పట్టణములకు కావలసిన ప్యాచ్ వెదిరియల్ సరఫరా చేయుట	7,900	7,814	391	3 నెలలు

(సం) మోహనరావు.
కమిషనర్, అండ్ మునిసిపల్ ఇంజనీరు (సివిల్)



అనంతపురంలో నాట్యగోష్ఠి సన్మానాలు

అనంతపురం, ఏప్రిల్ 30

మూడు రోజులుగా కీ. శే. గరికిపాటి రాజారావు స్మారకార్థం నాట్యగోష్ఠి జరిగింది. పరిషత్ ఇన్‌చార్జి శ్రీ కాజా వెంకట రామయ్యగారు అధ్యక్షతవహించారు.

శ్రీ గిడుగు సీతాపతిగారు నాటకరీతులను, అభినయమును గురించి వివరించారు. శ్రీ డి. వి. నరసింహారావు మాట్లాడుతూ కొత్త నాటకాలు వ్రాయాలంటున్నారేకాని ప్రదర్శించడానికి నాటకశాలలు యెక్కడున్నాయని ప్రశ్నించారు. ప్రతి మునిసిపాలిటీలోనూ కనీసం 50 వేలు ఖర్చుపెట్టి ఒకనాటకశాల నిర్మించేటట్లు పరిషత్తు చేయాలన్నారు. ఇప్పుడు ప్రదర్శకుల సౌలభ్యం కోసరం శ్రీ పాత్రలు లేని నాటకాలు స్క్రిప్టున్నాయి, ఆ రీతిగాపోతే పైకులు, లైట్లు తెరలు కూడా లేకుండా నాటకం ఆడవలసివస్తే ప్రజలు కూడా చూచే అవసరమంత దమ్ము కుంటారు అని అన్నారు.

శ్రీ అంకరాజు శంకరరావుగారు తన నాటకమువాన్ని వ్యక్తీకరించారు. వృత్తినాటకాలకు మాత్రమే ఆర్థిక సౌష్ఠవం కలిగి అవకాశమున్నదని, ఔత్సాహిక నాటక సంస్థలు నష్టములోనే పుంటాయన్నారు.

శ్రీ వల్లమూడి సీతారామారావుగారు మాట్లాడుతూ, ఇప్పుడు వచ్చే నాటకాలన్నీ ప్రజల సమస్యలు ముఖ్యంగా గ్రామీణ ప్రజల సమస్యలు ప్రతిబింబించడం లేదన్నారు. మహామహి, అల్లూరి సీతారామరాజు నాటకాలు ప్రజలు అనక్తితో చూచారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రతిబింబించని నాటకాలు ప్రజలు చూడరని తెల్పారు.

ఆడుయిలు నాటకాలకు తాను వ్యతిరేకమన్నారు. నాటకాలు వేషం వేసే స్త్రీల ప్రతులు గారంటీ లేనందువల్ల స్త్రీలు ఎక్కువగా నాటకాలకు ఆకర్షింపబడలేదన్నారు. చిన్న థియేటర్లు కట్టించి తక్కువ మూల్యముతో టిక్కెట్లు పెట్టి చాలా రోజులు నాటకం ప్రదర్శించడం అవసరమన్నారు. ఎక్కువసార్లు నాటకం ప్రదర్శించితే అనుభవం కూడా వస్తుందన్నారు.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు మాట్లాడుతూ, సంగీతం నాటకములో వుండవలసిందే నన్నారు. అయితే పన్నివేళలను భంగపరిచేటట్లుగాను, ఔచిత్యానికి భంగకరంగా సంగీత ముండరాదన్నారు. తగు మాత్రం సంగీతం నాటకాలలో ఉపయోగించా లన్నారు.

శ్రీ జమ్ములపదక మాధవరామ శర్మగారు నటులకు శిక్షణ పారశాల వుండాలన్నారు. ఒక సామాన్య అభిమాని నిబట్టి నాటకాలు రావాలన్నారు.

శ్రీ పాటూరి శ్రీరామశాస్త్రిగారు రంగస్థల నిర్మాణమును గురించి తెల్పారు.

నాటక కళాపరిషత్ కార్యవర్గ సభ్యులు శ్రీ కొడాలి ఆదిశేషయ్యగారు మాట్లాడుతూ గరికిపెళ్ళ సత్యనారాయణ వ్రాసిన నాకొద్దీ తెల్లదొరతనమూ, అనేపాట ఎంతడబ్బు పెడితే వచ్చిందో ఆలోచించమన్నారు. ఉద్యోగంవల్లనే మంచినాటకాలు రావాలన్నారు

విజయవాడలో మే దినోత్సవ సభలు

(2వ పేజీ తరువాయి)

చేయమని ఆంధ్రోళన ప్రారంభించాం. ప్రదర్శనలు, నిరాహారదీక్షలు, పార్లమెంటుముందు సత్యాగ్రహం, చివరకు చేళ్ళపాక సమీపం సన్నాహాలు ప్రారంభం అయినాయి. ఇంకో మూడురోజుల గడిచాం. పార్లమెంటు ముందు సత్యాగ్రహానికి సన్నాహాలు సాగుచున్నాయి.

ఈ మూడు రోజుల్లో పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తెచ్చాం. కార్మికులలో పార్టీబలం ప్రత్యేకంగా పెరిగింది. ఉద్యోగులు ఇదివరకు అలాంటివారిలో ఐ. యన్. టి. యు. సి. నాయకత్వం క్రింద వున్న కార్మికులు లక్షమందికి పైగా మన దెబ్బక్రింద పడ్డారు.

మెట్రోమెట్రోగా ముందుకు సాగుతూ, కార్మిక వర్గాన్నీ, ప్రజల్నీ చైతన్యవంతులుగా చేసుకుంటూ దేశవ్యాపిత సమ్మెకోసం ముందుకు సాగుచుంటే "తిండితినకుండా కూచుండే సమస్యలు పరిష్కారం అవుతాయా" అని నిరశన దీక్షల్ని దీనినికొందరు అపహాస్యం చేశారు. అయితే వారు మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించకపోవటం గమనించ దగ్గ విషయం.

ఈ విధంగా కార్మికఉద్యమం, ప్రజాఉద్యమాలు ముందుకు సాగుచుంచగా, తమ తప్పు రాజకీయ విధానాలను అంగీకరించ లేదని, కొంతమంది పార్టీని చీలదీసి పోటీపార్టీనిపెట్టి కార్మికవర్గ ప్రయోజనాలకే గాకుండా, దేశ ప్రయోజనాలకు విఘాతం కల్గించారు" అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

శ్రీ రాజేశ్వరరావు తన ప్రసంగంలో ఇలా అన్నారు:

కమ్యూనిస్టుపార్టీలో అభిప్రాయ భేదాలు, తేడాలు ఎప్పుడూవుంటూనే వున్నాయి. అయితే ఈ విభేదాలను పార్టీ అంతరంగిక చర్చల ద్వారానే పరిష్కరించుకుంటూ వచ్చాం. మెజారిటీ తాము చెప్పినదానికి అంగీకరించలేదని చెప్పి మైనారిటీవారు, అసలు సిసలు కమ్యూనిస్టులం మేముగాని, మెజారిటీ కాదని బజారు కెక్కడం ఇంతవరకూ జరగలేదు. ఇప్పుడు జరిగింది.

1956 నుండి పార్టీలోవున్న పి థేదాలు చైనాదాడితో మరింత తీవ్రమయ్యాయి.

చైనాదాడి చేయటంవల్ల ఈ దేశంలో ఎవరు బలపడింది స్పష్టంగా తెలుస్తూనేవుంది. సరిహద్దువివాదం ప్రారంభం అయిన నాటినుంచి ఈ వివాదం భారత దేశంలో అభివృద్ధి నిరోధకులు బలపడటానికి ఉపయోగ పడుతుందని భారత కమ్యూనిస్టుపార్టీ చైనాపార్టీకి చెబుతూనేవుంది.

అయినా, భారతదేశం పట్ల వారికున్న పొరపాటు అవగాహనవల్ల దాడిచేశారు.

ఆ దాడిని భారత కమ్యూనిస్టుపార్టీ ఖండించింది. వారు చేసినపనితప్పు అన్నందుకు భారత కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ లోకఅయిందని దుష్ప్రచారం ప్రారంభించారు.

అరువైన విప్లవకర కమ్యూనిస్టులను వేర్పాటు పట్టించాడని లభాంశాలు చేశారు.

కమ్యూనిస్టుపార్టీ నెహ్రూ లోకే అయితే పార్లమెంటు ముందు ప్రదర్శనలు జరపటం ఎందుకు? దేశవ్యాపిత సమ్మెకు ఈ సన్నాహాలెందుకు? ఎందుకు?

ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే మనకు ఒక్కరకమే గాదు. ఇతర శక్తుల్ని కూడా మనతో కలుపుకు రావడానికి ప్రయత్నించడం పొరబాటుకాదే? అలాచేయటం విజయవాడ చూపనభ అమోదించిన విధానానికి విరుద్ధంకాదే?

దుందుడుకు తనంగా వ్యవహరిస్తే ఎటువంటి పరిణామాలు వస్తాయో అందరికీ తెలుసు. 1949 లో మనం ఒక్కరం రైల్వే సమ్మెకు పిలిస్తే ఏమిజరిగిందో కార్మిక ఉద్యమాన్ని గురించి ఏకొద్దిమాత్రం తెలిసినవారందరికీ తెలుసు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను కమ్యూనిస్టుపార్టీ ఖచ్చితంగా ఖండిస్తుంది. వ్యతిరేకిస్తుంది.

తదుపరి విదేశాంగ విధానం. ప్రపంచశాంతి రక్షణ వంటి మంచి విధానాలను బలపరుస్తుంది. అలా చేయటం తప్పా?

చైనా చేసింది తప్పేనని తాము అన్నాం అని పోటీ పార్టీవారు కొందరంటున్నారు. అయితే మరివారుజాతీయసమితి తప్పుచేసిందని ఎందుకనవలసి వచ్చింది.

"కాంతియత సంప్రదింపులద్వారా సరిహద్దు సమస్య పరిష్కారం కావాలని మేము చెబుతున్నామని" వారంటున్నారు. మరయితే పార్టీతో వారికున్న విభేదం ఏమిటి?

చైనాదాడి అనంతరం, సరిహద్దు సమస్యా పరిష్కారానికి కొలంబో దేశాలు చేసిన ప్రతిపాదనలను భారతదేశం పూర్తిగాఆమోదించింది. చైనాపూర్తిగా ఆమోదించకుండాసూత్రబద్ధంగా ఆమోదిందామంటున్నది. కొలంబో ప్రతిపాదనలను చైనా ఆమోదించాలని పోటీపార్టీ వారు చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

డాంగే సామ్రాజ్యవాదుల ఏజెంటనీ, ఈ పార్టీ నెహ్రూ లోకయిపోయిందనీ. అందువల్ల మేము చీలిపోయి వేరే పార్టీ పెట్టామని వారు చెబుతున్నారు.

డాంగే 40 ఏండ్ల క్రితం సామ్రాజ్యవాదులకి ఏజెంటుగా పని చేస్తానని లేఖ వ్రాశారనీ, అటుపంటి. నాయకత్వం క్రింద వున్న పార్టీలో వుండటం మా కిష్టంలేదని అంటున్నారు.

ఈ పోటీ పార్టీ పెట్టడం అనేది మన ఒక్క దేశంలోనే జరుగుతున్నదా? సింహళం, బ్రెజిల్, బ్రిటన్, ఇంకా అనేక దేశాల్లో చైనా వారి ప్రోత్సాహంతో పోటీ పార్టీలు వెలశాయి. మరి అక్కడ ఇటువంటి ఉత్తరాలు లేవే.

నిజంగా డాంగేయే ఉత్తరాలు వ్రాశారను కొంటే వాటిని పార్టీ కేంద్రకమిటీ ముందు, జాతీయ సమితి ముందు ఎందుకు పెట్టలేదు?

అలా చేయకుండా అమెరికా అనుకూల పత్రిక, పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక పత్రికలో వీరు వాటిని ప్రచురించేటట్టు చేశారు.

1924 లో డాంగే సామ్రాజ్యవాదుల ఏజెంటుగా పనిచేస్తానని ఉత్తరాలు వ్రాశారని వీరు ప్రచారం చేసి, ఆయనపై దెబ్బతీయాలనుకుంటే జరిగేదేమిటి? లో కమ్యూనిస్టులందరూ సామ్రాజ్యవాద ఏజంట్లేనని పెట్టుబడిదారీ పత్రికలు వ్రాస్తున్నాయి.

డాంగే లేఖలు నిజమయినవని వీరు నమ్మితే వాటి విషయం చర్చించేటప్పుడు ఎందుకు జాతీయ సమితి సమావేశంలో పాల్గొనలేదు. పార్టీని చీల్చడానికి వార్డు కార్యకర్తలో గందరగోళం తేవడానికి ఆలేఖల్ని సాధనంగా వారు ఉపయోగించారు. తద్వారా కార్మిక ప్రయోజనాలకు, యావత్తు దేశప్రయోజనాలకు విఘ్నంకల్గించారు.

మెజారిటీ నిర్ణయాల్ని మైనారిటీ పాటించాలనే కనీస ప్రజా స్వామిక సూత్రాన్ని ఉల్లంగించి తామే నిజమైన కమ్యూనిస్టుల మనీ, పార్టీలో మెజారిటీ పుందనీ అంటున్నారు. అలా మెజారిటీయే వుంటే ఆగస్టులో మహా సభలు జరుగుతాయిగా! అప్పటిదాకా ఎందుకు ఆగలేదు.

అంతేగాదు పార్టీని దిక్కరించి పోటీపార్టీ పెట్టిన వీరిలో రాజకీయ ఐక్యతలేదు.

చైనా చేసింది తప్పుటాడు జ్యోతిబాస్‌గారు. అయితే సోవియట్ కూడా తప్పులు చేసిందని అంటున్నారు.

సోవియట్ విధానం పూర్తిగా సరియైనదే అంటాడు సుందరయ్యగారు. మరి కొందరు చైనావిధానం పూర్తిగా సరియైన దంటారు. అటువంటప్పుడు వీరంతా కలసి పార్టీ పెట్టడం ఎలా సాధ్యమయింది?

తర్వాత రాజగోపాలరావుగారు ప్రసంగించారు.

ఈ ఉపన్యాసాల తరువాత శ్రీ కోమారి పున్నయ్యగారు 'నారదశాసనం' హరికథ చెప్పారు. (సి. పి.)

విజయవాడలో పలుచోట్ల జెండాల ఆవిష్కరణ

విజయవాడ, మే 1

విజయవాడలో నిన్న మే దినోత్సవ కార్యక్రమాలు పట్టణ కమ్యూనిస్టుపరమిగా, కార్మిక సంఘాల ఆధ్వర్యాన మహోత్సాహంగాను, శోభాయమానంగాను జరిగాయి. పట్టణంలోని ప్రధాన వీధులలోను, కార్మికసంఘ కార్యాలయాలపైనను, కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుల వద్దను అందు తోరణాలుకట్టి చూపరులకు కనువిందుగా అలంకరించి ఉదయాన్నే పలువురి కార్మికులు అరుణపతాకాలుధరించి స్థానాలు, పురా పాలన ద్వారాలతో ప్రదేశాలు ఏమిలగుండా "ప్రపంచ కార్మికులారా ఏకంకండి!" "కష్టజీవుల పరిత్రాణ "శోషితులారా పత్రికల ఫలితం త్యాగం" మొదలైన నినాదాలతో ఉరేగింపులు జరిగాయి.

కృష్ణాజిల్లా ప్రాంతంలో శ్రీయుతులు చలసాని వెంకటరత్నం, అజాత శత్రువు, సాని రెడ్డి, యార్లగడ్డ సుబ్బారావు, బొల్లారి కృష్ణారావు, గుజ్జలకొండ నాగేశ్వరరావు, చెరుకూరి వెంకటేశ్వరరావుగార్ల నాయకత్వాన జనసమీకరణ జరిగింది. ప్రదేశాలపుంలోనూ, బాస్కరరావుపేటలోను, 22వ వార్డులోను 16 ఎర్రజండాలు ఎగురవేయబడ్డాయి. టిందుడిపో వర్కర్స్ యూనియన్ జండాను శ్రీ అడపాకి సత్యంగారు ఆవిష్కరించారు.

ఎ. సి. యస్. ఆర్. టి. సి. యంప్లాయీస్ యూనియన్ జెండాను బస్సుడిపోవద్ద కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు ఆవిష్కరించారు. అక్కడ కార్మికులను ఉద్దేశించి, కడుపుభక్తుల మెప్పుదలను ఎక్కువగా కోరటానికి సిద్ధంగావుందాలని విజ్ఞప్తి చేశారు. 22 వ వార్డులో శ్రీ సి. రత్నంగారు జెండా ఎగురవేశారు. 23, 24, 25, 26 వార్డులలో శ్రీయుతులు టి. వెంకటేశ్వరరావు, బెల్లపు శ్రీరాములు బాబాల కనకారావు, లంకా గోపాలరావులు, కడియాల కాశీ, నూదిమాల సూర్యనారాయణ, గంగరాజు, వలపతిరావు, పి. సుబ్బారావు, మహబూబ్, గింగంబులగార్ల నాయకత్వాన ఇ. యం. యస్. సంజూపాడ్ చౌకానుండి ట్యాంచువాయిద్యాలతో పెద్ద ప్రదర్శన బయలుదేరి దుర్గాగ్రహారం, కాల్వకట్ట, శీతారాంపురం, సూర్యారావుపేట, నక్కలరోడ్డు, పి జయాటాకీసు సెంటరు, కార్మికపురం అరుంబేల్ పేటలలో కార్మిక సంఘాలపై ఎర్రజండాలు దాదాపు 40 వరకు ఆవిష్కరింపబడ్డాయి.

హనుమాన్ పేటలో శ్రీయుతులు తెప్పరాజు అప్పారావు, పట్టపు ఆంజనేయులుగార్ల నాయకత్వాన 7 జండాలు, పూర్ణానందంపేటలో 8, ఆవిష్కరింపబడ్డాయి. మూర్తాలింపాము, సత్యనారాయణపురంలో శ్రీ పట్టపు రాజుగారి నాయకత్వాన, బావాజీపేటలో దోట కేదారేశ్వరరావు యం. నర్సయ్య, బొమ్మసాని నారాయణ జక్కల రాజయ్యగార్లు; బస్టాండు పాలెంలో పచ్చిగోళ్ళ పిచ్చయ్య, పాదుల హనుమంతుగార్లు కేదారేశ్వరపేటలో ఆంధ్రానియంత్రణ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. సుబ్బరాజు, షేకు అబ్దుల్లా పి. వి. శేషగిరిరావు, రామభద్రరాజుగార్లు జెండాలు ఆవిష్కరించారు.

ఇంకా పలుచోట్ల కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు కాట్రగడ్డ రాజగోపాలరావు, చలసాని వాసుదేవరావు, కంభంపాటి సత్యనారాయణ, తుమ్మల వెంకట్రామయ్య, తాపీ మోహనరావు, టి. యల్. నరసింహారావు, 28వ వార్డు కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ అపరాపు అమృత, స్థానిక ప్రముఖులు శ్రీయుతులు గుడిశే రామచంద్రయ్య, బుదరాపు నరసింహారావు, కొండపల్లి మిత్తయ్య, మేకల ఎల్లయ్య, మెత్తాల నరసింహులు, పదాల జగన్నాథం, కోన అప్పలస్వామి, కొల్లి అప్పలస్వామి, పైలపోగు గురువులు, సొప్పదేవులు, నీలకంఠ కోటయ్య, గింతా రెడ్డిమ్మ మొదలైనవారు ఎర్రజెండాలు ఆవిష్కరించారు.

పోటీ పార్టీనాయకులు శ్రీయుతులు తమ్మిన పోతరాజు, పుప్పలపాటిరామచంద్రరాజు తదితర నాయకత్వాన గూడా పట్టణంలో అనేక ప్రాంతాలలో ట్యాంటు వాయిద్యంతో, ప్రదర్శనలతో ఎర్రజండాలు కార్మికసంఘ జెండాలు ఆవిష్కరించారు.

మొత్తంపట్టణమంతా "మే దినోత్సవ" కోలాహలంతో మారుమ్రోగింది.

బెర్లిన్‌లో శ్రీ కోరాడ బృందం

బెర్లిన్, ఏప్రిల్ 29

నాట్యాచార్య శ్రీ కోరాడబృందానికి యివ్వబడ్డ నైనికాధికారులు గొప్పగా స్వాగతం ఇచ్చారు.

శ్రీ కోరాడబృందం సరిహద్దురంగంలోఉన్న నైనికులకు వినోద కార్యక్రమాలు ప్రదర్శించటానికి యివ్వబడ్డారు. ఇప్పటి నుండి బొంబాసా యూబృందం బయలుదేరి వెళ్ళింది.

ఈ బృందంలో అయిదుగురు స్త్రీలు, పది మంది పురుషులున్నారు.

ఆదాయం పన్ను పనూళ్ళకు కొత్తబిల్లు

లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

కొత్తగా నోటీసులు జారీ చేసే వాటిలో (ప్రిరోల్టు తేదు దృష్ట్యా) సహా అన్ని ఆదాయం పన్ను బకాయిలను వసూలు చేసే అధికారం ఆదాయపన్ను అధికారులకు యిచ్చే బిల్లును కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.

కొత్త నోటీసులు జారీచేయటం వలన, అన్ని బకాయిలను వసూలు కార్యక్రమం తీసుకోవటంవలన బకాయిల ఎగ్గొట్టటానికో తమ నిధులను ఉపసంహరించు కోవటానికో, లేక మరోకారికి ఆస్తి బదలాయించటానికో సరిపడా వ్యవధి ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

విదారణలోఉన్న రెండు లక్షల ఇరవై అయిదువేల కేసులు సుప్రీంకోర్టు తీర్పువలన ఆగిపోతాయి. ఈ కేసులలో ఉన్నవారు మొత్తం 157 కోట్ల రూపాయలు బకాయి ఉన్నారు.

ఫిలింతార మీనా కుమారికి నోటీసు

ఆదాయం వివరాలు సమర్పించ వలసిందిగా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

ఫిలింతార శ్రీమతి మీనాకుమారికి 1963-65 సంవత్సరానికి ఆదాయం పన్నుకు సంబంధించిన వివరాలను ఇన్‌కమ్ టాక్సు చట్టం క్రింద అందజేయవలసిందిగా నోటీసు పంపామని నేడు లోక్‌సభలో ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా తెలియ జేశారు.

శ్రీ మీనాకుమారి యింటినుండి దొంగిలించబడిన డబ్బుకు సంబంధించిన జమా లెక్కలు సరిగా ఖాతా పుస్తకంలో వ్రాయబడి వున్నాయా అలా అయితే దొంగిలించబడిన డబ్బుకు, ఖాతా పుస్తకంలో జమ ఉన్న డబ్బుకు లెక్క సరిపోయిందా అని శ్రీ యమ్. తరేక్ అడిగిన ప్రశ్నకు జవాబు యిస్తూ డిప్యూటీమంత్రి శ్రీమతి తారకేశ్వరి సిన్హా పై విధంగా చెప్పారు.

ఈ సమస్యపై అడిగిన అనేక ఉపప్రశ్నలకు ఆర్థికమంత్రి సమాధాన మిచ్చారు.

ఆ డబ్బు ఆమెకు ఎలావచ్చిందో తెలుపవలసిందిగా కోరగా ఆదాయం వివరాలు ఆమె సమర్పించిన తరువాత ఆ విషయాన్ని పరిశీలించగల మన్నారు.

అంత ఎక్కువ డబ్బు ఆమెకు ఎలా వచ్చిందని శ్రీ తరేక్ అడేపనిగా ప్రశ్నించగా శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ, తాను ఇన్‌కమ్ టాక్సు ఇన్‌స్పెక్టరుగా వ్యవహరించవలసినదే. ఆమె విషయంలో తన ఆదాయానికి సంబంధించిన వివరాలను అందజేయవలసిందిగా నోటీసు యిచ్చామనీ, ఆమె వివరాలను అందజేసిన తరువాతనే తీసుకోవలసినచర్యను గురించి ఆలోచించ గలమని చెప్పారు.

ఆదాయం పన్ను అధికారులు ప్రాథమిక విచారణ జరిపినప్పుడు శ్రీమతి మీనాకుమారి యిచ్చిన సంజాయిషీ ఏమిటో తెలుప వలసిందిగా శ్రీ ఎ. డి. మణి కోరారు.

సంత్రి: ఏ స్త్రీని అయినా ప్రశ్నలు వేసి తెలుసుకోవడానికి ఆదాయంపన్ను అధికారులు భయ పడుతారు. ఏమైనా ఆమె సమర్పించే జవాబును బట్టే ఏదైనా నిర్ణయించేందుకు వీలవుతుంది.

శ్రీ బి. సుంకప్ప కమ్యూనిస్టుపార్టీనుండి తొలగింపు

అనంతపురం, మే 1

ఆవినీతి చర్యలలో పాల్గొన్నందుకు శ్రీ బి. సుంకప్పను కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వం నుండి తొలగిస్తూ ఏప్రిల్ 27వ తేదీన జరిగిన గుత్తి పట్టణ కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ప్రకటన

కాపలిలో "విశాలాంధ్ర" దినపత్రికను తన స్వంత బాధ్యతపై విక్రయించుటకు ది 1-5-64 నుండి శ్రీయం. కృష్ణమూర్తిగారిని కాపలి ఏజంటుగా నియమించడమైనది.

సర్క్యులేషన్ మేనేజరు,
"విశాలాంధ్ర"

మల్టి కాంప్లెక్స్

ఆయుర్వేద ఇంజక్షన్

నరముల బలహీనతకు, అనేకరకములైన విటమినులు లోపమువలన కలుగు బాధలకు రామబాణము. 10 మి. వి. వయలు రు. 3-50. పోనేజి రు. 1-20

ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ-2

ప్రభ
ప్లాస్టిక్ పెన్సు



తయారు చేయువారు.
ప్రసాద్ పెన్ వర్క్సు,
తెనాలి-1 (A. P.)

నారసింహలేహ్యం

బంగాడు చేరినది. మేహము, నిస్కాక నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధినికలిగించును. 20తు. డబ్బీ రు. 8-6-0

రోజాపుష్ప లేహ్యము

ఆశీర్లం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-4-0, పోస్టేజి రు. 1-1-0. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం. పి సి.ఏ. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విద్యాసంస్థల తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-4.